ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ fb.com/vaartha
Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
29-3-2024 శుక్రవారం సంపుటి: 30 సంచిక: 58 పేజీలు: 10+4 వెల: 6.50

బరేలీ, అమేథి అభ్యర్థులపైనే ఆసక్తి: యుపిలో కాంగ్రెస్ కసరత్తు 5లో

భారత సరిహద్దులు పూర్తి సురక్షితం: రాజ్‌నాథ్ సింగ్

# ధర్మ పోరాటంలో గెలుపు మనదే



గురువారం నంద్యాలలో మేమంతా సిద్ధం సభలో ప్రసంగిస్తున్న సిఎం జగన్‌మోహన్‌రెడ్డి

## విశ్వనీయత, విలువలతో కూడిన పాలన

## చంద్రబాబువి కుళ్లు, కుతంత్రాల రాజకీయాలు

## నంద్యాల మేమంతా సిద్ధం సభలో సిఎం జగన్

**నంద్యాల క్రైం, మార్చి 28, ప్రభాతవార్త:** ధర్మానికి అధర్మానికి జరిగే ఎన్నికల మహాసంగ్రామంలో ధర్మపక్షాన నిలబడాలని, విశ్వనీయత విలువలతో కూడిన పాలన అందించామని ఐదు సంవత్సరాల పాలనలో రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు పరుగులు తీయించామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం నంద్యాలలో డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన మేమంతా సిద్ధం సభలో మాట్లాడారు. ముందుగా నంద్యాల... జనసముద్రంలా ఉందన్నారు. రావణుడు, నరకాసురుడు, ప్రజల వద్దకు వస్తున్నారని చంద్రబాబు రాజకీయ అంశంలో కుళ్లు, కుతంత్రాలకు పాల్పడ్డారని ఆరోపించారు. రైతే రాజ్యం, మహిళా పక్షపాతిగా అవ్వా తాతల మనువడిగా అందరిని అదరించి మేలు చేశానని మీబిడ్డ మేలుచేస్తే మరోసారి పట్టం కట్టాలని కోరారు. కాంగ్రెస్, బిజెపి, టిడిపి, జనసేన తోడేళ్లు ఏకమై జగన్ పాలనకు అడ్డుపడుతున్నారు. మీరంతా ఎన్నికల్లో సిద్ధమా అంటూ అన్నారు. చిత్తులమారి, ఎత్తుల పార్టీలు వస్తున్నా వీరందరిని ఓడించడానికి సిద్ధం కావాలని మరోసారి ఆశీర్వదించాలని కోరారు. రానున్న ఎన్నికల్లో వై నాట్ 175, 25 ఎంపీలు సాధించి డబుల్ సెంచరీతో సర్కార్ ఎంచుకునేందుకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ప్రగతిని ఇంటి దగ్గరికి చేర్చానని తెలిపారు. వచ్చే ఎన్నికలు మన తలరాతలు మార్చుకోవాలని ఏవరి పాలన మంచిచేసిందో అలోచన చేసుకోండని చెప్పారు. నిరుపేదలకు ఇంటిపట్టాలు, ఇళ్లస్థలాలు, అవ్వా తాత పెన్షన్లు, ఏవరి పాలనో రక్షన్‌గా అందాయో తెలుసుకోండన్నారు. ఏవరిపాలన మంచి జరిగిందో సరైన నిర్ణయం తీసుకోని ఓటు వేయాలని కోరారు. మంచిచేసిన మాకు అధికారాన్ని అందిస్తారో మోసాలు చేసి అధికారం చేజిక్కుంచుకునే చంద్రబాబుకు ఓటువేసా_ తరో తెల్చుకోండని తెలిపారు. గ్రామాల్లో పౌరసేవలు అందుబాటులోకి తెచ్చేందుకు సచివాలయాలను, రైతు భరోసా, ఇంటింటికి వైద్యం, 1వ తేదినే పెన్షన్ అందించిన వైఎస్సార్సీ ప్రభుత్వం అని పేర్కొన్నారు.

ఐదు సంవత్సరాల్లో రూ.2 లక్షల 75 వేల కోట్ల రూపాయలు బటన్ నొక్కి ఎక్కడ వివక్షత లేకుండా అవినీతికి తావులేకుండా నేరుగా వారి ఖాతాల్లోకి జమచేశామని తెలిపారు. పిల్లల భవిష్యత్తు కోసం ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్లామన్నారు. గత టిడిపి ప్రభుత్వ పాలకులు పిల్లల చదువులను గాలికివదిలేశారని నాడు నేడు కార్యక్రమంలో ప్రభుత్వాసుపత్రులు, మెడికల్ కళాశాలు ఏర్పాటు చేసి వాటి రూపురేఖలు మార్చామని స్పష్టం చేశారు. పేద పిల్లలు పెద్ద పెద్ద చదువులు చదివేందుకు కోట్ల రూపాయలు వెచ్చించి ఫీజు రీయింబర్స్ తెచ్చామన్నారు. వైద్యానికి పెద్ద పీట వేస్తు ఆరోగ్యశ్రీ ద్వారా 3వేల వరకు సేవలు అందించామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో వైద్యం ఇంటివద్దకే అనే కార్యక్రమంలో విలేజ్ క్లినిక్‌లను ఏర్పాటు చేశామన్నారు. ఎక్కడైనా ప్రమాదాలు జరిగితే తక్షణమే వైద్యసదుపాయలు అందించేందుకు ఒక్కఫోన్ కాల్ కొడితే 108, 104లు మీముందు వాలిపోతాయని తెలిపారు. గత ప్రభుత్వాల పాలన పోలిస్తే ఈవాల మన ప్రభుత్వం వందరెట్లు చేసిందన్నారు. రైతులకు రైతభరోసా, ఇన్‌ఫుట్ సబ్సిడి, ఉచిత కరెంటు ఇవ్వడం జరిగిందన్నారు. సాగుచేసుకుంటున్న పేద రైతులకు 22/1 తొలగించి 34.72 లక్షల >>2



మరో నాలుగురోజులు

# కస్టడీ పొడిగింపు

నా అరెస్టుకు ఆధారాలేవీ?: కేజ్రీవాల్

నాభర్తను వేధిస్తున్నారు: సునీతా కేజ్రీవాల్

హైకోర్టులో ఢిల్లీ సిఎంకు ఊరట

**న్యూఢిల్లీ, మార్చి 28:** ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ రిమాండ్ ముగియడంతో ఇడి గురువారం ఆయనను కోర్టులో హాజరుపరిచింది. ఢిల్లీ మద్యం కుంభకోణంకు సంబంధించి మనీలాండరింగ్ కేసులో ఆయనను అరెస్ట్ చేసిన ఇడి ఈరోజు మధ్యాహ్నం 1.45 గంటలకు రౌస్ అవెన్యూ కోర్టుకు తీసుకువచ్చింది. కేజ్రివాల్‌ను కోర్టులో ప్రవేశపెట్టిన ఇడి మరో వారం రోజుల పాటు కస్టడీని కోరితే, న్యాయమూర్తి నాలుగురోజులపాటు కస్టడీకి అనుమతించారు. ఆయన స్టేట్‌మెంట్ రికార్డు చేశామని, తప్పించుకునే సమాధానాలు చెబుతున్నారని కోర్టుకు తెలిపింది. కేజ్రీవాల్ తన డిజిటల్ డేటాకు సంబంధించిన పాస్‌వర్డ్స్ ఇవ్వడం లేదని కోర్టుకు తెలిపింది. పంజాబ్ ఎక్సైజ్ అధికారులకు నోటీసులు ఇచ్చా >>2



## న్యాయవ్యవస్థపై ఒత్తిడి తెస్తున్నారు

సిజెఐకి 600 మంది లాయర్ల లేఖ

**న్యూఢిల్లీ, మార్చి 28:** దేశంలో న్యాయవ్యవస్థ సమగ్రతను దెబ్బతీసే ప్రయత్నాలు జరుగుతున్నాయని పలువురు న్యాయవాదులు ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా రాజకీయ నేతలకు సంబంధించిన కేసుల్లో కోర్టు తీర్పులను ప్రభావితం చేసేందుకు కొన్ని స్వార్థమూకలు ఒత్తిడి వ్యూహాలను అమలు చేస్తున్నాయని ఆరోపించారు. ఈ మేరకు ప్రముఖ న్యాయవాదులు హరీశ్ సాల్వే, పింకీ ఆనంద్ సహా 600 మందికిపైగా లాయర్లు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్‌కు లేఖ రాశారు.

లోక్‌సభ ఎన్నికల వేళ ఇది చర్చనీయాంశంగా మారింది. 'పొలిటికల్ అజెండాతో స్వార్థ ప్రయోజనాలను ఆశించే కొన్ని గ్రూప్‌లు న్యాయవ్యవస్థపై ఒత్తిడి తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నాయి. న్యాయపరమైన ప్రక్రియలను ప్రభావితం చేసి, కోర్టు ప్రతిష్ఠను దెబ్బతీయాలని చూస్తున్నాయి. ఇందుకోసం వారు అనేక మార్గాలను అనుసరిస్తున్నారు. కోర్టులపై ప్రజల్లో విశ్వాసాన్ని తగ్గించేందుకు న్యాయస్థానాల కీలక తీర్పులపై తప్పుడు కథనాలు సృష్టిస్తున్నారు. ఈ మధ్య కొందరు న్యాయవాదులు పగలు రాజకీయ నాయకులను సమర్థించడం, రాత్రి మీడియాతో న్యాయమూర్తులను ప్రభావితం చేయడం వంటి అంశాలు బాధాకరం' అని లాయర్లు ఆందోళన వ్యక్తం చేశారు. 'రాజకీయ నాయకులు కొందరిపై అవినీతి ఆరోపణలు చేయడం, ఆ తర్వాత వారినే కోర్టుల్లో సమర్థించడం వింతగా ఉంది. కోర్టు నిర్ణయాలు తమకు అనుకూలంగా రాకపోతే వెంటనే బహిరంగ విమర్శలకు దిగుతున్నారు. సోషల్ మీడియాలో అవాస్తవాలను ప్రచారం చేస్తూ న్యాయమూర్తులపై ఒత్తిడి తీసుకొచ్చే ప్రయత్నాలు చేస్తున్నారు. వ్యక్తిగత, రాజకీయ కారణాలతో కోర్టు ప్రతిష్ఠను దెబ్బతీసే ఇలాంటి ప్రయత్నాలను ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించకూడదు. ఇలాంటి వాటిపై మౌనంగా ఉంటే, హాని చేయాలనుకు నేవారికి మరింత బలం ఇచ్చినట్లే. న్యాయస్థానాల కోసం నిలబడాల్సినసమయం ఆసన్నమైంది. దీనిపై కఠిన చర్యలు తీసుకోవాలని సుప్రీంకోర్టును కోరుతున్నాం' అని న్యాయవాదులు తమ లేఖలో కోరారు.

# ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు

- తొలి సంతకం మెగా డిఎస్సీ మీదే
- బిసిలకు 50 ఏళ్లకే పెన్షన్, రక్షణ చట్టం
- జగన్ కట్టుకథలు నమ్మడానికి జనం సిద్ధంగా లేరు
- రాప్తాడు ప్రజాగళం సభలో చంద్రబాబు

**రాప్తాడు, మార్చి 28 ప్రభాతవార్త:** ఎన్నికల యుద్ధానికి సై అంటూ రాప్తాడు రంకేస్తోంది. తెలుగు తమ్ముళ్ల పౌరుషానికి ప్రజలు మద్దతు తోడైంది. పోట్ల గిత్తల్లా తమ్ముళ్లు దూసుకుపోతున్నారు ఇది పసుపు ఎండా పౌరుషం. ఇది తెలుగుదేశం పార్టీ మీకు ఇచ్చిన ధైర్యం. పరిటాల రవీంద్ర నేర్పించిన పోరాటం, ప్రజల కోసం తాను నమ్మిన సిద్ధాంతం కోసం తన ప్రాణాన్ని ఇచ్చిన పరిటాల రవీంద్రను స్మరించుకుందాం అని మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. గురువారం రాప్తాడు నియోజకవర్గంలో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ.. ఇంక 46 రోజులే ఉంది కాబట్టి మీరంతా రాష్ట్రాన్ని కాపాడే బాధ్యత మీ భుజస్కందాల మీద పెట్టుకోవాలన్నారు. ప్రజాగళం ఎక్కడ చూసినా సూపర్‌డూపర్ హిట్, జగన్ రెడ్డి మనసంతా సిద్ధం సభలు ప్లాఫ్ షోలు అయ్యాయన్నారు. రాప్తాడులో జగన్ ఎండలో పెడితే ఇంత మంది వస్తారా..? డబ్బులు, మద్యం, ఇచ్చినా జగన్ సభలకు వైఎస్సార్సీ కార్యకర్తలు రావడం



గురువారం రాప్తాడు నియోజకవర్గంలో నిర్వహించిన బహిరంగ సభలో మాట్లాడుతున్న చంద్రబాబు

లేదన్నారు. ఎన్నికలు రాష్ట్రానికి అత్యంత కీలకమన్నారు. అందుకే మూడు పార్టీలు కలసి బరిలోకి వచ్చామన్నారు. రాష్ట్రం కోసం 5 కో ట్ల మంది ప్రజల భవిష్యత్ కోసం కలిశామన్నారు. దెబ్బతిన్న రైతాంగం కోసం, మీ బిడ్డల ఉద్యోగాల కోసం, మహిళల రక్షణ కోసం, బడుగు బలహీన వర్గాల ఆత్మగౌరవం కోసం కలిశామన్నారు. విధ్వంసమైన రాష్ట్రాన్ని పున:నిర్మాణం కోసం మాకు మద్దతు ఇవ్వాలని కోరుతున్నామన్నారు. ప్రజా ప్రభుత్వం కోసం ప్రతి ఒక్కరు మీ ముందుకు రావాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

మొన్నటి వరకు బెదిరించారు, కేసులు పెట్టారు. ఇప్పుడు ఎన్నికల కమిషన్ వచ్చింది ఎవ్వరూ భయపడాల్సిన అవసరం లేదన్నారు. మీ ప్రాణానికి నా ప్రాణం అడ్డు, జగన్ ఇంటికి వెళ్లాలి, ఈరాష్ట్రం బాగుపడాలి. ఐదేళ్లలో ఆడ >>2



అమరావతి

## రైతులకు తోడుగా న్యాయ వ్యవస్థ

\- మాజీ సిజెఐ ఎన్‌వి రమణ

**విజయవాడ,మార్చి28,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి రైతులు రాజధాని కోసం త్యాగాలు చేసారని,వారికి న్యాయవ్యవస్థ తోడుగా ఉంటుందని విశ్వసిస్తున్నానని సుప్రీం కోర్టు పూర్వపు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ నూతలపాటి వెంకటరమణ వ్యాఖ్యానించారు.విజయవాడ విమానాశ్రయానికి చేరుకున్న జస్టిస్ ఎన్‌వి రమణకు విజయ డెయిరీ చైర్మన్ చలసాని ఆంజనేయులు,మాజీ ఎమ్మెల్యే దాసరి బాలవర్ధన రావు, అమరావతి రైతులు ఘనస్వాగతం పలికారు. అనంతరం అమరావతి రైతులు, మహిళలు ఆయన రాజధాని >>2



## ఐదేళ్ల తర్వాత చిన్నాన్న గుర్తొచ్చారా?

వివేకాను చంపిందెవరో దేవుడికి తెలుసు

నాన్నను చంపిన వారిని మీరు పక్కనే ఉంచుకున్నారు: సిఎం జగన్‌పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడిన సునీత

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి28:** సిఎం వైఎస్ జగన్ తన ప్రసంగంలో చెల్లెళ్ల ప్రస్తావన తీసుకువచ్చిన విషయం తెలిసిందే. వివేకా హత్య కేసులో తనపై బురద చల్లేవారికి చెల్లెళ్లు ఉపయోగపడుతున్నారని వ్యాఖ్యానిం చారు. దీనిపై వివేకా కుమార్తె డాక్టర్ >>2

## ఎంపి అవినాశ్ ముందస్తు బెయిల్ రద్దు పిటిషన్‌పై విచారణ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి28:** మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో.. ఎంపి అవినాష్‌రెడ్డికి ఇచ్చిన ముందస్తు బెయిల్ రద్దు చేయాలని దాఖలైన పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. కేసులో అప్రూవర్‌గా మారిన దస్తగిరికి బెయిల్ రద్దుచేయాలని కోరే అధికారం లేదని అవినాష్ తరపు న్యాయవాది వాదించారు. >>2

## ఎన్నికలకు ముగ్గురు

# కేంద్ర పరిశీలకులు

సాధారణ ఎన్నికల పరిశీలకునిగా రిటైర్ట్ ఐఎఎస్ రామ్మోహన్ మిశ్రా

పోలీసు వ్యవహారాల పరిశీలకుడిగా రిటైర్ట్ ఐపిఎస్ అధికారి దీపక్‌మిశ్రా

ఎన్నికల వ్యయపరిశీలకుడిగా రిటైర్డ్ ఐఆర్‌ఎస్ అధికారి నీనా నిగమ్

సిఇఒ ముఖేష్‌కుమార్

**విజయవాడ, మార్చి28,ప్రభాతవార్తప్రతినిధి:** సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా ఎపికి ముగ్గురు ప్రత్యేక పరిశీలకులు నియమితులయ్యారు. ఎపి ఎలక్షన్ కమీషన్ సిఇఒ ముఖేష్‌కుమార్ మీనా తెలిపారు. రాష్ట్రంలో ఎన్నికల భద్రత,ఏర్పాట్లు,ఎలక్షన్‌కోడ్ అమలు తదితరంశాలపై గురువారం ముఖేషకుమార్ మీనా వర్చువల్ రాష్ట్రంలోని అన్ని జిల్లా అధికారులతో మాట్లాడారు.రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికల నిర్వహణ ఇతరంశాలపై నిరంతర నిఘా ఉంటుందన్నారు.రాష్ట్ర,కేంద్ర ఎన్నికల సంఘాలు ఈ దిశలో కట్టుదిట్టంగా వ్యవహరిస్తాయన్నారు.ఏ రాజకీయ పార్టీకి ఈ విషయంలో మినహాయింపు లేదని, ఆ దిశలో ఎవ్వరు అనాలోచిత వ్యాఖ్యానాలు చేయవద్దని స్పష్టం చేసారు.రాష్ట్రంలో ఎన్నికల పరిశీలకులుగా కేంద్ర ఎలక్షన్ కమీషన్ ముగ్గురిని నియమించిందన్నారు. వీరిలో సాధారణ ఎన్నికల పరిశీలకునిగా 1987 బ్యాచ్‌కి చెందిన



రిటైర్ట్‌ఐఎఎస్ రామ్మోహన్ మిశ్రా, పోలీసు వ్యవహారాల పరిశీలకుడిగా 1984కి చెందిన రిటైర్ట్ ఐపీఎస్ అధికారి దీపక్‌మిశ్రా, ఎన్నికల వ్యయ పరిశీలకుడిగా 1983కి చెందిన రిటైర్డ్ ఐఆర్‌ఎస్ అధికారి నీనా నిగమ్‌ను నియమించారన్నారు.కేంద్ర ఎన్నికల సంఘం నియమించిన ముగ్గురు ప్రత్యేక పరిశీలకులు నేడు కేంద్ర ఎన్నికల సంఘం నిర్వహించే సమావేశానికి హాజరవుతారన్నారు. అక్కడి సమావేశంలో పలు మార్గదర్శకా >>2

## షిండే శివసేనలోకి బాలీవుడ్ నటుడు గోవిందా 5లో

## స్కిల్ స్కామ్‌లో అచ్చన్నకు

# హైకోర్టులో ఊరట

**విజయవాడ,మార్చి28,ప్రభాతవార్తప్రతినిధి:** టిడిపి ఎపి అధ్యక్షుడు కింజరపు అచ్చెన్ననాయుడికి హైకోర్టులో భారీ ఊరట లభించింది.గతంలో ఎపి సిఐడి నమోదు చేసిన స్కిల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ కుంభకోణం కేసులో తనపై నమోదైన కేసులో అచ్చెన్ననాయుడి ముందస్తు బెయిల్ కోసం ఎపి హైకోర్టు పిటిషన్ దాఖలు చేసారు.ఈ కేసులో ఎటువంటి దూకుడు చర్యలు తీసుకోవద్దని ఎపి సిఐడిని గురువారం విచారణ సందర్భంగా హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.స్కిల్ స్కామ్ కేసు నిరాధార ఆరోపణలతో పెట్టిన కేసు అని అచ్చెన్నాయుడి న్యాయవాదులు హైకోర్టులో వాదించారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో అచ్చెన్న పాల్గొనే అవకాశాలను దెబ్బ తీసేందుకు సిఐడి ఆయనను అరెస్ట్ చేయవచ్చునని ఆయన తరపు న్యాయవాదులు హైకోర్టులో వాదించారు. సిఐడి ఈ కేసులో అచ్చెన్నను నిందితునిగా పేర్కొనడానికి ఎటువంటి ఆధారాలు లేవని వారు హైకోర్టు దృష్టికి తీసుకుని వెళ్లారు. ప్రభుత్వ రాజకీయ ప్రయోజనాల కోసం అచ్చెన్నను ఈ కేసులో నిందితుడిగా చేర్చిందన్నారు.ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ఎటువంటి రికార్డు,సాక్ష్యం లేకుండా అచ్చెన్నపై కేసు నమోదు చేసారని న్యాయవాదులు ధర్మాసనం ఎదుట వాదించారు. ఈ కేసుకు సంబంధించి అదనపు సమాచారం అవసరమని హైకోర్టు సిఐడి న్యాయవాదులను కోరింది.ఇందుకు సిఐడి ఏప్రిల్ రెండు వరకు



గడువు కోరింది.అందుకు హైకోర్టు అనుమతినిస్తూ ఈ కేసులో తగిన నిర్ణయం తీసుకునేంత వరకు ఆయనపై తొందరపాటు చర్యలు తీసుకోవద్దని సిఐడిని ఆదేశించింది. దీంతో అచ్చెన్నకు సార్వత్రిక ఎన్నికల సమయంలో రిలీఫ్ లబించినట్లయింది. దీంతో ఎన్నికల్లో ఆయన స్వేచ్ఛగా పనిచేసుకునే అవకాశం లభించింది,స్కిల్ స్కామ్ కేసులో మాజీ సిఎం చంద్రబాబు కీలక నిందితునిగా ఉన్నారు. ఆయన 52రోజుల జ్యూడిషియల్ రిమాండ్‌లోను ఉన్నారు.అనంతర పరిణామాల్లో ఆయన బెయిల్‌పై బయటకు వచ్చారు.ఈ క్రమంలో స్కిల్ స్కామ్‌లో అచ్చెన్నను సిఐడి నిందితునిగా పేర్కొంది,దాంతో ఆయన తనకు ముందస్తు బెయిల్ కావాలంటూ హైకోర్టును ఆశ్రయించారు. ఈ కేసు విచారణ ఈ రోజు జరిగింది.



ప్రచారంలో భాగంగా గురువారం నాగపూర్‌లోని పార్కులో లాఫర్స్ క్లబ్ సభ్యులతో కేంద్రమంత్రి నితిన్ గడ్కరి

# ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు

>> బిడ్డలు ఏం కోల్పోయారో ఆలోచించుకోవాలి, ఒక అహంకారి విధ్వంసంతో రాష్ట్రాన్ని లూటీ చేసి పేదలను నిరుపేదలుగా మార్చిన దుర్మార్గుడిని అంతంచూడాలి. జగన్‌రెడ్డి ఒక సైకో అయితే ఇక్కడ కూడా ఒక పిల్ల సైకో తయారయ్యాడు. ఫ్యాన్‌కు ఓటేసిన వాళ్లు నేడు ఫ్యాన్‌కి ఉరేసుకోవాల్సిన పరిస్థితికి దిగజార్చారు. రైతు మోటార్లకు మీటర్లు బిగించి రైతు మెడలకు ఉరితాడు వేసిన దుర్మార్గుడు జగన్‌రెడ్డి రాబోయే రోజుల్లో రైతులకు మంచి రోజులు వస్తాయన్నారు. అవసరమైతే మీ పొలంలోనే కరెంటు తయారు చేసుకుని మీకు కొంత వాడుకొని మిగిలితే కొంత ప్రభుత్వానికి ఇచ్చే పరిస్థితికి తీసుకొస్తామన్నారు. రోజంతా కష్టపడిన రాత్రికి ఒక పెగ్ వేసుకొని శారీరక అలసట తీసుకొని మళ్లీ మరుసటిరోజు పనికి వెళతారు. మీ బలహీనతే జగన్‌రెడ్డి బలం. అందుకే ధరలు పెంచితే తాగుడు మానేస్తారని కొత్త నిర్వచనం చెప్పి ప్రజలను మోసం చేశారన్నారు. క్వార్టర్ రూ.60 బాటిల్ ఇప్పుడు 200 అయ్యింది. ఒక బాటిల్ మీద రూ.140 కొట్టేసే జలగ జగన్‌రెడ్డి, నాశిరకం మద్యం కిక్ ఇవ్వలేదని మరో బాటిల్ తీసుకుంటారు. అంటే రో జుకు రూ.400 మద్యం తాగుతారు. అంటే జలగల రక్తాన్ని పీల్చినట్లు జగన్‌రెడ్డి మీ డబ్బులు లాగేస్తున్నారు. ఈ డబ్బులన్ని తాడేపల్లి ప్యాలెస్‌కి పోతున్నాయి. నెలలో 15 రోజులకు గాను ఒక క్వార్టర్ బాటిల్ చొప్పున తాగితే మీ మీద ఏడాదికి 18 వేలు, రెండు బాటిల్స్ అయితే 36వేలు పడుతుదన్నారు. ఈ పని వలన ఇంట్లో మగవాళ్ల డబ్బులు ఇవ్వడం లేదు. మద్యపాన నిషేధం చేస్తేనే ఓటు అడుగుతానని జగన్‌రెడ్డి చెప్పాడా లేదా..? కానీ ఇప్పుడు ఎందుకు ఓటు అడుగుతున్నాడని ప్రశ్నిం చారు. కృష్ణ జలాలు అనంతపురానికి రావాలని కృషి చేశాం. 2014లో జీడిపల్లి, చెర్లోపల్లి, మారాలను పూర్తి చేయడంతోపాటు కియా కోసం గొల్లపల్లిని పూర్తి చేశామన్నారు. సిపిఎస్ రద్దు చేస్తానని అన్నారు చేయకపోవడమేనా జగన్ రెడ్డి విశ్వసనీయత, ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ ఇస్తానన్నారు ఇవ్వకపోవడమేనా జగన్‌రెడ్డి విశ్వసనీయత ఏ ఒక్కరికి ఒక్క ఉద్యోగం ఇవ్వకపోవడమేనా జగన్‌రెడ్డి విశ్వసనీయత. మెగా డిఎస్సీ ప్రతి ఏటా ఇస్తానన్నాడు కానీ ఇవ్వకపోవడమే జగన్‌రెడ్డి విశ్వసనీయత, ప్రతి ఏడాది జనవరి 1న జాబ్‌క్యాలెండర్ అన్నారు. ఇచ్చారా లేదా..? కరెంట్‌చార్జీలు పెంచను అన్నాడు పెంచాడా లేదా.. అన్నారు. పోలవరం పూర్తి చేస్తానని చెప్పి గోదావరిలో ముంచారన్నారు. తోపుదుర్తి బ్రదర్స్ కమీషన్లతో దోపిడి చేస్తున్నారన్నారు. రూ.15 కోట్ల కక్కుర్తితో జాకీ ఎగిరి తెలంగాణ అడుగుపెట్టింది. అది వచ్చి ఉంటే వందల మంది మహిళలకుఉద్యోగాలు వచ్చి ఉండేవన్నారు. అదే విధంగా టిడిపి మేనిఫెస్టోని వివరించారు. రాబోయేఎన్డీఏ ప్రభుత్వం కేంద్రంలో 410 ఎంపీ సీట్లు, రాష్ట్రంలో 160కిపైగా ఎమ్మెల్యే సీట్లు, 25కి 25 ఎంపీ సీట్లు గెలుస్తామన్నారు. జట్టు కట్టింది కూడా రాష్ట్ర భవిష్యత్‌ను కాపాడాలనే అన్నారు. ఎన్నికల్లో ప్రజలు గెలవాలి, రాష్ట్రం నిలబడాలి, మీ బిడ్డజీవితాలు బాగుపడాలి. జగన్‌రెడ్డి కట్టుకథలకు మోసపోవడానికి ప్రజలు సిద ్ధంగా లేరన్నారు. మాదిగలకు ఏబిసిడి తెచ్చింది టిడిపినే, జిల్లాల వారీగా క్యాటరైజేషన్‌చేస్తాం. నేను అందరి వాడిని, మాకూటమికి మద్దతు ఇవ్వండని పేర్కొన్నారు.

# కేంద్ర పరిశీలకులు

>> లపై ముగ్గురు ఎన్నికల పరిశీలకులు అధ్యయనం చేస్తారన్నారు. సమగ్ర సమాచారాన్ని తెలుసుకుంటారన్నారు. అక్కడ నుంచి వీరు ఈ వారంలోనే రాష్ట్రానికి రానున్నారని తెలిపారు. ఎన్నికల సమీపిస్తున్న దశలో వీరంతా జిల్లాల్లో విస్తృతంగా పర్యటించి, వివిధ అంశాలను పరిశీలిస్తారు. ఎప్పటికప్పుడు పరిస్థితులు సమీక్షించి, కీలక నివేదికలు ఇస్తారు. ఎన్నికల నిర్వాహణలో ఇసీ మార్గదర్శకాలను పటిష్టంగా అమలు పర్యే అంశంతో పాటు రాష్ట్ర సరిహద్దుల్లో పర్యటిస్తారన్నారు. ఎన్నికల నిర్వహణకు రాష్ట్రంలో చేస్తున్న ముందస్తు ఏర్పాట్లు పరిశీలిస్తారన్నారు. ఎన్నికల నిర్వహణలో ఇసీ మార్గదర్శకాలను పటిష్టంగా అమలు పర్యే అంశం. రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లోను, సమస్యాత్మకమైన ప్రాంతాలతో పాటు ఓటర్లును ఆకర్షించే ప్రేరేపించే తాయిలాలు నియంత్రణపై కుడా వీరు ప్రత్యేక దృష్టిని సారించనున్నట్లు తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారులు, ఎస్పీలు, లా ఎన్ఫోర్సుమెంట్ ఏజెన్సీలతో ఎన్నికల సంఘం నిర్వహించే సమావేశాల్లో వీరు పాల్గొని వారి విలువైన అనుభవాలను సూచనలను సలహాలు ఇస్తారని తెలిపారు.. ఓటర్ల జాబితా నుండి పేర్లను తొలిగింపుకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న ఫార్మ్-7లను, వివరాలను సరిదిద్దేందు సంబంధించి పెండింగ్‌లో ఉన్న ఫార్మ్-8లను చట్టబద్ధమైన విధానంలో ఈ నెల 26లోపుగా పరిష్కరించాలని ఆదేశించారు. నూతన ఓటర్లు నమోదు విషయంలో ఎంతో అప్రమత్తంగా ఉండాలని చివరి నిమిషంలో హడావిడిగా ఓటర్లు నమోదు కార్యక్రమాన్ని చేపట్టవద్దని క్రమ పద్ధతిలో వ్యక్తిగతంగా దాఖలు చేసిన ఫార్మ్-7లను క్షణంగా పరిశీలించిన తదుపరి మాత్రమే నూతన ఓటర్లుగా నమోదు చేయాలని ఆదేశించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చినప్పటి నుండి ప్రతి రోజు తొమ్మిది నివేదికలను భారత ఎన్నికల సంఘానికి పంపాల్సి ఉందని ఈ నివేదికలు పంపే విషయంలో ఏ మాత్రం అలక్ష్యం వహించకుండా సకాలంలో నివేదికలను అందజేయాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికల నిర్వాహణకు ఎవ్వరు ఆటంకం కలిగించినా సహించమన్నారు. ఆయా రాజకీయపార్టీలు ఇచ్చే ప్రతి ఫిర్యాదు విచారిస్తామన్నారు. వాటిలో నిజానిజాలను విచారించిన తరువాత చర్యలుంటాయన్నారు. వాటిలో పిర్యాదులోని అంశంలో ఉన్న ఆరోపణల తీవ్రతను బట్టి కేంద్ర ఎన్నికల సంఘానికి సమాచారం పంపిస్తామన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు ఏదైనా రాజకీయ పార్టీకి లేదా అభ్యర్థికి అనుకూల రీతిలో ఎన్నికల ప్రచారం చేసినా, రాజకీయ కార్యకలాపాల్లో పాల్గొన్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. రాజకీయ పార్టీల నుంచి ప్రయోజనం, బహుమతి పొందటం ఎన్నికల ప్రవర్తనా నియామవళిని ఉల్లంఘించటమేనన్నారు. అటువంటి ఉద్యోగులపై ఐపిసి సెక్షన్ 171,123,129 ప్రజాప్రాతినిధ్య చట్టంలోని 134,134ఏ సెక్షన్ల కింద చట్టపరమైన చర్యలతో పాటు సర్వీసు నియామావళిని అనుసరించి క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామన్నారు. ప్రస్తుతం ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున కొత్త పథకాలు ప్రకటించడానికి వీల్లేదన్నారు. బడ్జెట్ ప్రొవిజన్ ఉన్నప్పటికి కొత్త ప్రాజెక్టులు, పథకాలు, రాయితీలు, గ్రాంట్లు మంజూరు, వాగ్దానాలు, శంకుస్థాపనలు పూర్తిగా నిషేదమన్నారు, పూర్తయిన పనులకు సంబంధించి నిధుల విడుదలకు ఎటువంటి అడ్డంకి లేదు. వివిధ రకాల ఫించన్లు పంపిణీకి అభ్యంతరం లేదు, వర్క్ ఆర్డరు ఉన్నప్పటికి క్షేత్రస్థాయిలో ప్రారంభం కాని పనులేవీ ఇప్పుడు చేపట్టకూడదన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి రాకముందు ఏమైనా పనులకు టెండర్లు పిలిచి ఉంటే ఆ ప్రక్రియ కొనసాగించవచ్చు. వాటిని ఖరారు చేయటానికి వీల్లేదన్నారు. ప్రభుత్వ ఆస్తులు, బహిరంగ ప్రదేశాలపై ఉన్న గోడరాతలు, పోస్టర్లు, కటౌట్లు, హోర్డింగ్‌లు, బ్యానర్లు, జెండాలు తొలిగించాలన్నారు. ప్రభుత్వ వెబ్‌సైట్‌లో ఇంకా ప్రజాప్రతినిధుల ఫోటోలు, ఆడియో, వీడియోలు వంటివి ఉన్నట్లయితే వాటిని వెంటనే తీసేయాలన్నారు. ప్రైవేటు భవనాల గోడలపై ఉన్న రాతలను సైతం చెరిపేయాలని ఇచ్చిన ఆదేశాలు అమలు చేసింది లేనిది పూర్తి స్థాయిలో నివేదికను ఇవ్వాలన్నారు. ప్రభుత్వ, వాణిజ్య స్థలాల్లో రాజకీయ ప్రకటనలు, హోర్డింగ్‌లు, పోస్టర్లు, బ్యానర్లును అనుమతించ వద్దన్నారు. సీ-విజిల్ ఫిర్యాదులు త్వరితగతిన పరిష్కరించాలన్నారు. ఎలక్ట్రానిక్ సీజర్ మేనేజ్‌మెంట్ వ్యవస్థను ఓటర్లు పెద్ద ఎత్తున వినియోగించుకునేలా ఎన్‌ఫోర్సుమెంట్ ఏజెన్సీలపై ఒత్తిడి పెంచాలన్నారు, ఎన్నికల నిబంధనావళి అతిక్రమించిన వారెవ్వరై ఉపేక్ష ఉండదని పునరుద్ఘాటించారు. రాష్ట్రంలో ఆయా పార్టీలు నిర్వహిస్తున్న ఎన్నికల ప్రచారంపై ఎన్నికల సంఘం స్పష్టమైన నిఘాను కొనసాగిస్తుందన్నారు.

# న్యాయ వ్యవస్థ

>> అంశంపై వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా జస్టిస్ ఎన్‌వి రమణ మాట్లాడుతూ రాజధాని కోసం రైతుల త్యాగం చేసారనని తెలిపారు. తాను కుడా రాజధాని అమరావతి శంకుస్థాపనకు వచ్చిన విషయం వారికి గుర్తు చేసానన్నారు. రైతుకు భూమికి ఉన్న సంబంధం తల్లి, బిడ్డకు ఉన్న సంబంధం వంటిదన్నారు. రైతు భూమి కోల్పోవడం సామాన్య విషయం కాదన్నారు. ఐదేళ్లుగా రైతులు భూములు ఇచ్చి నేరస్తుల్లా న్యాయస్థానంలో నిలబడి అష్టకష్టాలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు వాస్తవాల గుర్తించి రైతులకు న్యాయం చేస్తాయనే ఆశాభావాన్ని వ్యక్తం చేసారు. వాళ్లకు న్యాయవ్యవస్థ కుడా తోడుగా ఉంటుందని విశ్వసిస్తున్నానన్నారు. ఆలస్యం అయినప్పటికి తప్పక న్యాయం జరుగుతుందని ,వారి ఉద్యమం విజయవంతం కావాలని కోరుకుంటున్నట్లు జస్టిస్ నూతలపాటి వెంకటరమణ ఆకాంక్షించారు. 1563 రోజుల నుంచి ఉద్యమం చేస్తున్నా తమకు న్యాయం జరుగడం లేదని అమరావతి రైతులు జస్టిస్ వెంకటరమణకు అందజేసిన విజ్ఞాపన పత్రంలో పేర్కొన్నారు.



తిరువనంతపురంలో ఛార్టెడ్ అకౌంటెంట్లు, వృత్తి నిపుణులతో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్

# చిన్నాన్న గుర్తొచ్చారా?

>> నర్రెడ్డి సునీతారెడ్డి ఘాటుగా స్పందించారు. చిన్నాన్న చావు వెనుక ఉన్న కుట్రను ఇంత వరకు నిర్ధారించలేదని అన్నారు. చిన్నాన్న కుమార్తె పైనే నిందలు వేయడం న్యాయమా? అని ప్రశ్నించారు. చెల్లి కోర్టుల చుట్టూ తిరుగుతూ ఉంటే అన్నగా మీ బాధ్యత ఏంటీ? అని సునీత సిఎం జగన్‌ను ప్రశ్నించారు. తిరిగి నా పైనే కేసులు పెట్టడం న్యాయమా? అని నిలదీశారు. 'ఇప్పుడు ఎన్నికలు రావడంతో చిన్నాన్న గుర్తుకు వచ్చారా? చిన్నాన్న చనిపోయి ఐదేళ్లవుతోంది. ఐదేళ్లుగా మీ ప్రభుత్వమే ఉన్నా ఏం చేశారు? మీరు ప్రతిపక్షంలో ఉన్నట్లు మాట్లాడటం సరికాదు. మీరు చేయాల్సిన పని సరిగా చేయనందునే నేను బయటికి రావాల్సిన వచ్చింది, నేను చెప్పేదంతా నిజం... మీరు కూడా ఇలాగే చెప్పగలరా? అని ప్రశ్నించారు. గతంలోనే మీరే సిబిఐ విచారణ కోరారు. ఆ తర్వాత మీరే వద్దన్నారు. మీ పేరు బయటికి వస్తుందనే సిబిఐ విచారణ కోరట్లేదా? నిందితుడిని పక్కనబెట్టుకుని, అతడికి ఓటు వేయాలని కోరుతున్నారు. అతడు నిందితుడు అని సిబిఐ చెబుతున్నా, మీరు అతడికి ఓటు వేయాలని కోరతున్నారు. మీ చిన్నాన్నను చంపిన వ్యక్తికి ఓటు వేయాలని అడగడం మీకు తప్పుగా అనిపించడం లేదా? అని ప్రశ్నించారు. ఐదేళ్ల అధికారంలో ఉన్నా కూడా చిన్నాన్న గుర్తుకు రాలేదు. ఇప్పుడు ఎన్నికలు రావడంతో సానుభూతి కోసమే చిన్నాన్నను తెరపైకి తీసుకువస్తున్నారు. నేను పోరాడేది న్యాయం కోసం.. మీరు పోరాడేది పదవులు కోసం. ఈ సందర్భంగా, హంతకులకు ఓటు వేయొద్దని ప్రజలను కోరుతున్నానని పేర్కొన్నారు. పదవులు ఆశించి రాకీయాలు చేస్తున్నట్లు నాపై ఆరోపణలు చేస్తున్నారు. ఐదేళ్ల పాటు చెల్లెలు గుర్తుకు రాలేదా? నాకు న్యాయం కావాలిఅని నేను ఎలుగెత్తుతుంటే, మీరు రాజకీయాలకు వాడుకుంటున్నారు. అన్నీ మరిచిపోయి ఓటు అడిగేందుకు మీకు మనసెలా అంగీకరిస్తుంది? హత్య చేసిన, చేయించిన వారితో తిరుగుతున్నట్లు ఆధారాలు ఉన్నాయి అని సునీత తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

# ధర్మపోరాటంలో గెలుపు మనదే

సాగుభూములను లబ్దిదారులకు సర్వహక్కులు కల్పించామన్నారు. నా మైనార్టీ, నా ఎసీ ్సి, నా ఎస్టి, నా బిసి పేదల ఎదుగుదల కోసం ఎంతో చేశామన్నారు. రాష్ట్రంలో లక్షలాది ఉద్యోగాలను ఇవ్వడం జరిగిందని తెలిపారు. ప్రతి పేదవాడు బాగుండాలి అన్నివర్గాలు బాగుండాలని సూచించారు. పేదరికానికి కులం అడ్డుకాకూడదని మంచిజరిగిందంటే మీ బిడ్డ జగన్‌ను రాష్ట్ర అందలం ఎక్కించాలని కోరారు. ఆనాడుపాదయాత్రలో జిల్లాలు ఏర్పాటు చేస్తాం మెడికల్ కళాశాలలు ఇస్తామని చెప్పిన మాటకు కట్టుబడి 13 కొత్త జిల్లాలు ఏర్పాటు చేసి 11 మెడికల్ కళాశాలలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. చివరిగా నంద్యాల ఎంపీగా పోచా బ్రహ్మానందరెడ్డిని నంద్యాల అసెంబ్లీ అభ్యర్థి శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డిని, ఆళ్లగడ్డ గంగుల నానినీ, పాణ్యం కాటసాని రాంభూపాల్‌రెడ్డి, బనగానపల్లె కాటసాని రామిరెడ్డిని, డోన్ బుగ్గన రాజేంద్రనాధ్‌ను, శ్రీశైలం శిల్పాచక్రపాణిరెడ్డిని, నందికోట్కూరు దారా సుధాకర్‌ను ఎమ్మెల్యే అభ్యర్థులుగా నిలిచారని వీరందరిని గెలిపించాలని కోరారు. మేమంతా ఈసిద్ధం సభకు ఐదు లక్షల మంది హాజరయ్యారు.

## పిటిషన్‌పై విచారణ

>> నెల రోజు క్రితమే ఎన్ఐఏ కేసులో అప్రూవర్ వేసిన పిటీషన్‌ను డివిజన్ బెంచ్ అనుమతించిందని హైకోర్టు పేర్కొంది. అప్రూవర్‌కు అడిగే హక్కు ఉందని డివిజన్ బెంచ్ తీర్పులో స్పష్టంగా ఉందని తెలిసింది. ఈ మేరకు దస్తగిరి పిటీషన్‌ను తిరస్కరించలేమని ధర్మాసనం స్పష్టం చేసింది. తదుపరి విచారణను ఏప్రిల్ 4కు వాయిదా వేసింది. మరోవైపు భాస్కర్‌రెడ్డి, ఉదయ్ కుమార్‌రెడ్డి బెయిల్ పిటీషన్లపై సిబిఐ కౌంటర్ దాఖలు చేయగా.... విచారణను హైకోర్టు ఏప్రిల్ 3కు వాయిదా వేసింది.

## వారం - వర్జ్యం

తేది: 29-03-2024, శుక్రవారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
ఫాల్గుణ మాసం, ఉత్తరాయనం,
శిశిర ఋతువు, బహుళ పక్షం,
చవితి రా 8:22 , విశాఖ రా 8:35,
వ,రా 12:50 -2:32,
దు:ఉ 08:40 - 09:29,2) మ 12:45-1:34,
శుభసమయం ఉ.9:30-10:15,
రాహుకాలం - ఉ . 10:30-12:00 వరకు.

## వార్తాఫలం

**మేషం**:పోటీపరీక్షల్లో చురుకుగా పాల్గొంటారు. వస్త్రాలు,వస్తువులు కొనుగోలు చేస్తారు .

**వృషభ**:కొత్త పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు.ధన, వస్తూ లాభాలు పొందుతారు.

**మిథునం**:నూతనవిద్యాఅవకాశాలు లభిస్తాయి.సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు.

**కర్కాటకం**:మంచి నీళ్లు దానం చేయండి. సంఘ సేవ కార్యక్రమాలలో పాల్గొంటారు.

**సింహం**: జీవిత భాగస్వామి సలహాతో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**కన్య**: భాగస్వామ్య వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి. కాంట్రాక్టులు లభిస్తాయి.

**తుల** :చిన్ననాటి మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు.కొత్త పరిచయాలు ఏర్పడతాయి.

**వృశ్చికం**:మానసిక ప్రశాంతత లభిస్తుంది. కాంట్రాక్టులు లభిస్తాయి. పోటీ పరీక్షల్లో విజయం సాధిస్తారు.

**ధనుస్సు**: దీర్ఘకాలిక ఋణాలు తీరి ఊరట పొందుతారు.ఆభరణాలు కొనుగోలు చేస్తారు.

**మకరం** :భూ వివాదాలు తీరి లబ్ధి పొందుతారు.నూతన విద్య అవకాశాలు పొందుతారు.

**కుంభం**:నూతన కార్యక్రమాలలో తొందరపాటు నిర్ణయాలు వద్దు. పోటీ పరీక్షల్లో విజయం సాధిస్తారు.

**మీనం** : పనులు విజయవంతంగా పూర్తిచేస్తారు.వివాహ ప్రయత్నాలు కలిసివస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోం, హైదరాబాద్

SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:28/03/24

DAY - SINGAM SERIES Dr No:232
1st Prize Rs.100000/- 814439
2nd Prize Rs.7000/- 84122
3rd Prize Rs.3500/-
27927 30669 45447 46278 51636
69590 80597 88663 89594 98524
4th Prize Rs.200/-
2501 2885 3616 3954 5499 5822 7259
7464 8580 9882
5th Prize Rs.100/-
0215 0755 0819 1569 2139 6001 6157
6402 6999 9565
6th Prize Rs.50/-
0022 1249 3063 4405 5580 7228 9030
0336 1252 3076 4510 5805 7407 9035
0340 1292 3086 4608 6199 7522 9054
0444 1378 3132 4612 6373 7577 9418
0524 1556 3451 4756 6406 7824 9459
0598 1776 3718 4772 6584 7914 9551
0764 1793 3869 4863 6834 8029 9604
0768 1821 4010 4869 6835 8058 9885
0902 2097 4107 4877 6878 8221 9903
0957 2101 4199 4946 6890 8278 9961
0970 2487 4200 5103 6891 8319
1099 2557 4254 5242 7067 8416
1178 2626 4326 5344 7140 8737
1183 2669 4332 5367 7150 8828
1209 2858 4342 5388 7186 8970

DAY - KUIL SERIES Dr No:232
1st Prize Rs.100000/- 955125
2nd Prize Rs.7000/- 82592
3rd Prize Rs.3500/-
11699 17792 38612 38617 73549
76523 80865 81363 85633 96508
4th Prize Rs.200/-
1374 2301 2374 3683 4358 4850 4864
7815 8642 9421
5th Prize Rs.100/-
0295 0431 1751 2349 2380 4166 7969
8100 8824 9467
6th Prize Rs.50/-
0159 1504 2872 4555 6361 7466 8888
0161 1632 2885 4623 6396 7879 8938
0168 1661 3158 4685 6633 7922 9148
0198 1794 3236 4706 6646 8054 9182
0258 1966 3438 4899 6698 8131 9233
0318 2088 3482 5007 6774 8303 9290
0702 2328 3497 5388 6826 8323 9572
0968 2461 3587 5395 6849 8359 9656
1071 2517 3596 5407 6926 8403 9714
1119 2621 3600 5644 7135 8509 9964
1162 2721 3757 5698 7159 8521
1393 2727 3947 5966 7197 8664
1394 2738 4110 5982 7321 8709
1455 2785 4305 6101 7416 8720
1496 2869 4417 6128 7444 8794

ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:28/03/24

DAY - ROSA SERIES Dr No:232
1st Prize Rs.100000/- 782644
2nd Prize Rs.7000/- 66660
3rd Prize Rs.3500/-
03076 03785 06495 07018 17601
28831 50141 65758 66058 88308
4th Prize Rs.200/-
1211 2396 2753 3613 3996 5574 7237
7389 7846 9167
5th Prize Rs.100/-
0025 1410 2382 3664 3731 4650 5871
7078 7493 7852
6th Prize Rs.50/-
0135 1166 1986 3854 6273 7927 9241
0162 1247 2124 3959 6442 8096 9251
0170 1315 2132 4015 6499 8326 9389
0248 1341 2345 4030 6593 8327 9399
0261 1359 2355 4033 6670 8337 9450
0405 1408 2372 4037 6678 8356 9512
0519 1438 2468 4104 6751 8586 9619
0719 1520 2488 4261 6871 8680 9695
0831 1553 2497 4432 6873 8687 9751
0861 1758 2851 4547 7045 8826 9899
0896 1828 2933 4915 7093 8855
0993 1847 3098 4985 7123 9072
1007 1856 3128 6115 7225 9133
1048 1889 3546 6175 7513 9197
1074 1913 3832 6189 7546 9238

DAY - DEAR SERIES Dr No:232
1st Prize Rs.100000/- 241837
2nd Prize Rs.7000/- 02041
3rd Prize Rs.3500/-
00182 00909 17850 26094 29079
49714 52795 54956 60475 79318
4th Prize Rs.200/-
4169 5163 5230 5452 5486 5714 6721
7564 7800 8658
5th Prize Rs.100/-
0077 0177 0247 1362 2096 2533 2745
4390 5130 8080
6th Prize Rs.50/-
0022 1346 3246 4881 6741 7674 8644
0027 1581 3370 5058 6753 7701 8683
0195 1678 3453 5315 6772 7729 8866
0601 1705 3557 5454 6888 7755 8886
0712 1919 3595 5466 6915 7789 9211
0752 2018 3607 5539 6927 7951 9281
0778 2366 3636 5545 6964 7969 9468
0840 2383 3721 5674 7132 8026 9604
0848 2592 4476 5721 7297 8123 9719
0933 2722 4662 5998 7309 8294 9729
0969 2768 4693 6025 7325 8382
1100 2832 4696 6076 7372 8411
1131 3088 4743 6123 7507 8587
1293 3214 4754 6159 7511 8598
1295 3215 4794 6597 7546 8627

THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:28/03/24

DAY - THANGAM SERIES Dr No:232
1st Prize Rs.100000/- 472188
2nd Prize Rs.7000/- 21467
3rd Prize Rs.3500/-
01321 11593 19490 33025 42054
47456 53005 66433 68797 85041
4th Prize Rs.200/-
1176 4000 5430 5589 6283 6413 6943
7351 9484 9627
5th Prize Rs.100/-
2643 3108 3381 3598 4131 4591 4650
6578 9412 9676
6th Prize Rs.50/-
0024 1652 2546 3801 5133 7401 9038
0097 1809 2560 3814 5278 7519 9162
0100 1812 2951 4039 5405 7729 9398
0190 1887 3084 4070 5486 7813 9501
0365 1922 3109 4090 5822 7911 9551
0481 1949 3147 4092 5997 7990 9647
0559 2091 3243 4130 5998 8095 9660
0798 2108 3265 4293 6005 8124 9686
0852 2117 3268 4380 6290 8130 9793
1142 2118 3427 4409 6511 8394 9951
1278 2172 3481 4456 6609 8407
1484 2270 3556 4558 6924 8503
1489 2295 3577 4654 7157 8752
1545 2496 3692 4681 7279 8840
1620 2515 3759 4711 7373 8978

DAY - VAIRAM SERIES Dr No:91
1st Prize Rs.50000/- 681490
2nd Prize Rs.7000/- 67664
3rd Prize Rs.3500/-
01742 08726 11841 45199 61436
61712 62762 81200 86957 87982
4th Prize Rs.200/-
0128 2190 3172 4038 4408 4540 4849
5466 5722 6888
5th Prize Rs.100/-
0066 3382 5860 5950 6501 6997 7086
7722 7779 9143
6th Prize Rs.50/-
0264 1179 2861 4314 5366 7676 9025
0337 1192 2939 4392 5399 7707 9256
0348 1295 3058 4649 5420 7729 9262
0409 1344 3168 4716 5617 7750 9427
0440 1472 3441 4754 5932 7932 9459
0617 1648 3473 4783 6081 7989 9494
0638 1960 3484 4862 6178 8240 9676
0649 2081 3572 4875 6265 8398 9699
0774 2260 3703 4919 6432 8478 9881
0810 2271 3777 4996 6468 8546 9886
0820 2290 3830 5093 6649 8577
0956 2627 3934 5189 6698 8693
1028 2659 3944 5205 6840 8695
1057 2719 3956 5338 7466 8746
1059 2760 4189 5365 7484 8756

NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:28/03/24

DAY - NALLANERAM SERIES Dr No:232
1st Prize Rs.50000/- 225226
2nd Prize Rs.7000/- 60380
3rd Prize Rs.3500/-
05679 07837 16226 26218 48705
61361 66845 66960 67378 98257
4th Prize Rs.200/-
0073 0569 2313 3283 3525 3963 4789
6129 7199 8852
5th Prize Rs.100/-
0597 1913 3658 4359 4698 4752 6830
7880 8584 9705
6th Prize Rs.50/-
0052 2293 3716 5308 6718 7941 8937
0388 2526 3752 5414 6735 7951 8973
0403 2533 3790 5439 6822 8029 8998
0423 2801 3920 5449 6826 8110 8999
0491 2929 4068 5926 7044 8155 9006
0563 2945 4080 5957 7077 8168 9089
0588 3063 4086 6236 7307 8176 9138
0646 3117 4267 6262 7374 8378 9413
0660 3363 4594 6377 7375 8483 9566
0978 3408 4736 6424 7450 8513 9805
0997 3538 4996 6553 7528 8532
1228 3553 4998 6618 7688 8550
1352 3612 5127 6633 7704 8576
1596 3668 5156 6660 7917 8644
2197 3699 5294 6697 7925 8823

DAY - MANI SERIES Dr No:91
1st Prize Rs.50000/- 187781
2nd Prize Rs.7000/- 18412
3rd Prize Rs.3500/-
05075 12141 12313 19029 24293
29553 54621 76423 79096 90209
4th Prize Rs.200/-
1216 2557 4549 5320 5649 6640 6664
7020 7377 7672
5th Prize Rs.100/-
0044 0321 0831 4373 5837 7469 8135
8146 8373 8441
6th Prize Rs.50/-
0106 1288 3530 4555 5830 7440 9045
0168 1554 3537 4586 5867 7564 9161
0228 1628 3604 4656 5959 7707 9183
0536 1725 3607 4861 5977 7767 9282
0598 1855 3618 4912 6052 7797 9361
0639 2059 3648 5006 6053 7890 9676
0790 2083 3760 5105 6215 8111 9718
0935 2356 3825 5161 6246 8127 9778
1000 2673 3849 5201 6420 8418 9803
1045 2702 4011 5203 6448 8458 9942
1066 2836 4036 5228 6461 8567
1070 2876 4109 5560 6794 8779
1107 2952 4192 5616 7089 8789
1172 3015 4217 5638 7098 8880
1193 3460 4394 5710 7217 9044

KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:28/03/24

DAY - KUMARAN SERIES Dr No:232
1st Prize Rs.50000/- 559913
2nd Prize Rs.7000/- 48741
3rd Prize Rs.3500/-
01605 03656 24333 29516 36545
46491 61465 71721 84895 99923
4th Prize Rs.200/-
0406 1592 3753 5179 6646 8385 8574
8822 8889 9706
5th Prize Rs.100/-
0976 1415 3028 3270 3727 5099 5182
5987 8464 9963
6th Prize Rs.50/-
0081 1954 3006 4536 6215 7496 8719
0112 1959 3069 4710 6574 7629 8798
0250 1960 3073 4716 6668 7648 8831
0300 1964 3124 4927 6695 7910 9049
0824 1978 3184 5007 6744 7992 9082
0835 2007 3258 5104 6752 8000 9259
0851 2194 3608 5370 6770 8015 9329
1048 2313 3726 5522 6928 8032 9436
1108 2567 3882 5742 7072 8071 9766
1190 2608 3960 5802 7087 8185 9863
1225 2610 4130 5873 7165 8203
1251 2634 4279 5877 7235 8394
1397 2755 4287 6000 7340 8578
1897 2860 4477 6099 7358 8615
1904 2946 4531 6198 7369 8695

DAY - VISHNU SERIES Dr No:232
1st Prize Rs.50000/- 638944
2nd Prize Rs.7000/- 73741
3rd Prize Rs.3500/-
12934 15371 17401 24442 24541
25813 30329 59210 62729 92800
4th Prize Rs.200/-
2028 2363 2463 3055 3426 5530 5539
7232 8668 9494
5th Prize Rs.100/-
0077 0322 2109 2511 4045 4625 5800
5933 6395 7688
6th Prize Rs.50/-
0044 1443 2872 4276 5609 7376 8637
0062 1463 2884 4354 5618 7537 8757
0139 1568 3053 4590 5697 7612 9024
0280 1602 3187 4734 5715 7619 9056
0327 1770 3210 4765 5737 7623 9507
0489 1796 3514 4830 5799 7626 9582
0505 1866 3585 4888 5861 7819 9587
0570 1936 3594 5045 6242 7945 9648
0604 1943 3715 5077 6300 7997 9700
1130 2014 3764 5091 6374 8187 9921
1200 2063 3865 5291 6513 8322
1246 2218 3898 5311 6776 8371
1299 2263 3960 5432 6960 8379
1384 2275 3995 5452 7040 8407
1398 2443 4228 5497 7287 8612

SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:28/03/24

SWARNALAXMI SERIES Dr No:232
1st Prize Rs.50000/- 347148
2nd Prize Rs.7000/- 58964
3rd Prize Rs.3500/-
14279 25544 36464 47914 58141
69245 69734 71390 82372 93361
4th Prize Rs.200/-
1434 2153 2703 2726 3207 6185 6877
8201 9202 9265
5th Prize Rs.100/-
0049 0928 1627 1911 4055 5223 5652
6580 6787 8434
6th Prize Rs.50/-
0013 2164 3462 4973 5913 8385 9454
0246 2184 3587 4993 5931 8575 9509
0296 2307 3728 5009 6184 8596 9608
0597 2316 3837 5216 6339 8621 9651
0787 2683 3959 5244 6381 8634 9675
0836 2842 4087 5352 6440 8675 9804
1020 2931 4101 5486 6461 8730 9817
1036 3069 4190 5524 6655 8769 9848
1136 3073 4365 5665 6716 8837 9883
1350 3114 4420 5689 6770 8924 9910
1498 3142 4691 5693 6960 8937
1581 3195 4805 5768 7156 9066
1593 3292 4808 5785 7357 9142
1807 3398 4939 5815 8236 9278
2078 3456 4948 5854 8344 9281

DAY - LION SERIES Dr No:91
1st Prize Rs.50000/- 946218
2nd Prize Rs.7000/- 92314
3rd Prize Rs.3500/-
13589 24268 35376 46525 57501
68437 68575 79973 81222 92874
4th Prize Rs.200/-
1778 1857 2707 3599 6953 7137 8048
8465 8740 9010
5th Prize Rs.100/-
0862 3508 4290 4540 4861 5305 5389
5879 7033 9493
6th Prize Rs.50/-
0003 1263 2703 3977 5316 6764 9077
0017 1309 2773 3994 5483 7005 9357
0116 1498 2878 4149 5543 7287 9358
0131 1627 2980 4165 5624 7405 9441
0244 1665 2985 4234 5666 7513 9658
0309 1748 3019 4333 5774 7681 9659
0334 1839 3097 4346 5914 7717 9850
0361 1926 3131 4398 5923 7785 9893
0484 1949 3248 4592 5932 7935 9941
0605 1995 3336 4700 6000 8171 9954
0735 2078 3760 5124 6086 8484
0747 2179 3791 5243 6195 8490
0812 2211 3800 5249 6450 8571
0969 2266 3826 5283 6511 8697
1243 2348 3927 5284 6578 8778

# కస్టడీ పొడిగింపు

>> మని తెలిపింది. అలాగే మనీలాండరింగ్ ఆరోపణలపై అరెస్టై ఇడి కస్టడీలో ఉన్న ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్‌కు హైకోర్టులో ఊరట లభించింది. కేజ్రీవాల్‌ను సిఎం పదవి నుంచి తొలగించాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను హైకోర్టు తిరస్కరించింది. ఇందులో న్యాయపరమైన జోక్యానికి ఆస్కారం లేదని కోర్టు స్పష్టం చేసింది. ఈ మేరకు ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని జస్టిస్ మన్మోహన్, జస్టిస్ మన్మీత్ ప్రీత్‌ల ధర్మాసనం గురువారం కొట్టివేసింది. ఢిల్లీ మద్యం పాలసీలో అక్రమాలకు పాల్పడ్డారనే ఆరోపణలపై కేజ్రీవాల్‌ను ఇడి గతవారం అరెస్ట్ చేసిన విషయం విదితమే. ఆయన తన పదవికి రాజీనామా చేయకుండా జైలు నుంచే ఉత్తర్వులు జారీచేస్తున్నారు. దీనిపై బిజెపి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. మరోవైపు ఢిల్లీ ప్రభుత్వ పాలన జైలు నుంచి సాగబోదని లెఫ్టినెంట్ గవర్నర్ చేసిన వ్యాఖ్యలపై ఆప్ ఆగ్రహం వ్యక్తం చేసింది. అటు ఇడి కస్టడీకి పంపుతూ ట్రయల్ కోర్టు ఇచ్చిన ఆదేశాలను సవాల్ చేస్తూ కేజ్రీవాల్ ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ వేశారు. ఆ పిటిషన్‌పై బుధవారం జస్టిస్ స్వర్ణకాంత శర్మ విచారణ జరిపారు. ఇడి తరపున అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజు వాదనలు వినిపిస్తూ, తమకు మంగళవారమే కేజ్రీవాల్ పిటిషన్ కాపీ అందిందని, దాన్ని పరిశీలించి సమాధానం ఇచ్చేందుకు మూడు వారాల సమయం కావాలని కోరారు. దీనిపై కేజ్రీవాల్ తరపున లాయర్ అభిషేక్ మను సింఘ్వీ అభ్యంతరం వ్యక్తం చేశారు. విచారణ జాప్యం చేయడానికి పిటిషన్‌పై సమాధానానికి ఈడీ మరింత సమయం కోరుతోందని ఆయన ఆరోపించారు. కేజ్రీవాల్‌ను అరెస్టు చేయడానికి ఈడీకి సరైన ప్రాతిపదికే లేదని, మూడు వారాల గడువు ఇస్తే ఈ లోపు మళ్లీ ఏదో ఒక స్రిప్టు సిద్ధం చేస్తారని తెలిపారు. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన తర్వాత ఒక సిఎం ఎలా అరెస్టు చేస్తారని ప్రశ్నించారు. వాదనల అనంతరం కేజ్రీవాల్‌కు మధ్యంతర బెయిల్ ఇవ్వడానికి నిరాకరిస్తూ తీర్పును వెల్లడించారు.

**అరెస్టుకు ఆధారాలేవి?: కేజ్రివాల్**

కేజ్రివాల్ న్యాయస్థాంలో మాట్లాడుతూ ఈ కేసు గత రెండేళ్లుగా కొనసాగుతోందని, తను అరెస్ట్ చేశారు కానీ తనపై ఇప్పటి వరకు ఆధారాలు చూపించలేదన్నారు. ఇప్పటివరకు 31,000 పేజీల రిపోర్ట్‌ను కోర్టుకు సమర్పించారని, స్టేట్‌మెంట్ రికార్డ్ చేశారని తెలిపారు. తాను ముఖ్యమంత్రిని కాబట్టి తన వద్దకు ఎంతో మంది వస్తుంటారని తెలిపారు. మాగుంట శ్రీనివాసులు రెడ్డి తన ఫ్యామిలీ ట్రస్ట్ స్థాపన కోసం తనను కలవడానికి వచ్చారని తెలిపారు. కేసు విచారణ ముందుకు సాగుతున్న కొద్దీ ఎక్కడి వరకు వచ్చింది? అసలు ఇందులోని రూ.100 కోట్లు ఏమయ్యాయి. అని ఇప్పటి వరకు తెలియరాలేదన్నారు. అయితే ఇడి విచారణను ఎదుర్కోవడానికి తాను సిద్ధమేనని కేజ్రీవాల్ కోర్టుకు తెలిపారు. దేశ ప్రజల ముందు ఆమ్ ఆద్మీ పార్టీ అవినీతిమయమైందని చెప్పాలని చూస్తున్నారని ఆయన మండిపడ్డారు. తన అరెస్ట్ రాజకీయ కేట్రలో భాగమేనని, దీనికి ప్రజలే సమాధానం చెబుతారన్నారు. కేజ్రీవాల్ స్టేట్‌మెంట్‌ను ఇడి తప్పుబట్టింది. ఈ కేసులో రూ.100 కోట్ల కిక్ బ్యాక్‌కు సంబంధించి తమ వద్ద ఆధారాలు ఉన్నాయని ఇడి కోర్టుకు తెలిపింది. ముఖ్యమంత్రి చట్టానికి అతీతుడు కాదంది. ఇరువైపుల వాదనలు విన్న న్యాయస్థానం ఏడు రోజులకస్టడీపై తీర్పును మధాహ్నానికి రిజర్వ్ చేసింది. ఢిల్లీ సిఎం కేజ్రివాల్ కస్టడీని రౌస్ అవెన్యూ కోర్టు పొడిగించింది. ఆయన ఇడి కస్టడీని 4 రోజుల పాటు పొడిగించింది. నాలుగు రోజుల పాటు ఆయనను ఇడి విచారించి కోర్టులో ప్రవేశపెట్టనుంది. ఢిల్లీలో పదిరోజుల విరామం అనంతరం శాసనసభ తిరిగి ప్రారంభమైంది. ముఖ్యమంత్రి కేజ్రీవాల్ అరెస్ట్‌పై ఆమ్ ఆద్మీ పార్టీ ఎమ్మెల్యేలు నిరసన తెలిపారు. మరోవైపు కేజ్రీవాల్ రాజీనామా చేయాలని బిజెపి ఎమ్మెల్యేలు డిమాండ్ చేశారు. బిజెపి ఎమ్మెల్యేలు వెల్‌లోకి దూసుకెళ్లారు.

**నా భర్తను వేధిస్తున్నారు: సిఎం కేజ్రీవాల్ సతీమణి**

అరవింద్ కేజ్రివాల్‌ను ఇడి అధికారులు వేధిస్తున్నారని ఆయన సతీమణి సునీత ఆరోపించారు. మద్యం విధానం కేసులో మనీలాండరింగ్ ఆరోపణలపై అరెస్టయిన ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రివాల్ ఆరోగ్యంపై ఆయన సతీమణి ఆందోళన వ్యక్తం చేశారు. ఆయనను అధికారులు తీవ్రంగా వేధిస్తున్నారని ఆరోపించారు. కేజ్రివాల్‌ను కోర్టులో హాజరు పరిచేందకు ఇడి అధికారులు తీసుకురాగా.. అక్కడికి వచ్చిన సునీత విలేకరులతో మాట్లాడారు. తన భర్త ఆరోగ్యం బాగా లేదని.. చక్కెరస్థాయిలు హెచ్చుతగ్గులకు లోనవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇడి అధికారులు తీవ్ర వేధింపులకు గురి చేస్తున్నారని ఈ దౌర్జన్యం ఎంతో కాలం సాగదని, ప్రజలే తగిన సమాధానం చెబుతారని వ్యాఖ్యానించారు. మరోవైపు కేజ్రివాల్ ఇడి కస్టడీ ముగియగా..ఆయన్ను ఇడి అధికారులు రౌస్ అవెన్యూ కోర్టులో హాజరు పరిచారు. ఇడి అధికారులు మరో ఏడు రోజులు కస్టడీ ఇవ్వాలని కోరగా జడ్జి నాలుగు రోజుల కస్టడీకి అనుమతించారు. తిరిగి ఏప్రిల్ 1 హాజరు పరచాలని ఆదేశించారు. దీంతో కేజ్రీవాల్ ఏప్రిల్ 1వరకు కస్టడీలోనే ఉండనున్నారు.



# అనపర్తినియోజకవర్గం నుండి బిజెపి పోటీ

## - అభ్యర్థిగా శివరామకృష్ణంరాజు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అనపర్తి, మార్చి 28, ప్రభాతవార్త :** బీజేపీ సెంట్రల్ ఎలక్షన్ కమిటీ విడుదల చేసిన ఆంధ్రప్రదేశ్‌కి చెందిన అభ్యర్థుల జాబితాలో అనపర్తి నియోజకవర్గం నుండి బిక్కవోలు మండలం రంగాపురం గ్రామంకు చెందిన మాజీ సైనికుడు ములగపాటి శివరామకృష్ణం రాజును ప్రకటించారు. దీంతో బీజేపీ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఒక సామాన్య పేద కుటుంబంలో పుట్టి దేశం కోసం సైన్యంలో 17 సంవత్సరాలు సేవలందించి, గత రెండు సంవత్సరాలుగా నియోజకవర్గ కన్వీనర్‌గా శివరామకృష్ణం రాజు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. మూడు దశాబ్దాలుగా ఆయన తండ్రి రామవరాజు బీజేపీలో అనేక స్థాయిలలో పనిచేశారు. రాజకీయ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా అనపర్తి టికెట్ బీజేపీకి కేటాయించడం అనపర్తి నియోజకవర్గ పేద, సామాన్య ప్రజల విజయమని ఎన్డీయ కూటమి అభ్యర్థి శివరామకృష్ణం రాజు (మిలటరీ రాజు ) అన్నారు. త్వరలోనే కూటమి భాగస్వామ్య పక్షాలైన టీడీపీ, జనసేన నియోజకవర్గ నేతలను కలిసి అందరి సహకారంతో అనపర్తిలో బీజేపీ జండా ఎగురవేసి కేంద్రం, రాష్ట్రం, నియోజకవర్గంలో ట్రిపుల్ ఇంజిన్ అభివృద్ధిని అనపర్తి నియోజకవర్గ ప్రజలకు రుచి చూపిస్తామని అన్నారు. అనపర్తిలో బీజేపీ జెండా ఎగరడం ఖాయమని ప్రజలు తనపై చూపిస్తున్న ప్రేమ అభిమానాలు అందుకు నిదర్శనమని ఆయన అన్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు, అభిమానులు ఆయన్ని కలిసి అభినందించారు.

# అంతరాలయదర్శనం టిక్కెట్టు రూ.500

## ఆన్‌లైన్లో రాహుకేతుదోష నివారణ పూజలు ఏప్రిల్ 1 నుంచి ప్రారంభానికి చర్యలు

**శ్రీకాళహస్తి,మార్చి 28 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వ రాలయం రోజు కొక వివాదాస్పద నిర్ణయం తీసు కుంటున్నారు. ఈ నేపధ్యంలో రాబోవు రోజుల్లో అంతరాలయ దర్శనానికి ప్రతి ఒక్కరికి రూ.500ల టిక్కెట్లు ఖరారుచేసారు. ఏప్రిల్ 1నుంచి అమలుకు సన్నాహాలు చేస్తున్నారు. ఇక ఇప్పటికే భక్తుల్ని మోసం చేస్తూ ఆన్‌లైన్లో పూజలు జరుపుతున్నారు.కొత్తగా ఇక మీదట రాహుకాల సమయంలో రాహుకేతుదోష నివారణ పూజలు జరుపుకొనుటకు అవకాశం కల్పిస్తున్నారు.



రాహుకేతుదోష నివారణ పూజల్లో భక్తులు

**ఇప్పటికే దళారుల అడ్డా:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఇప్పటికే దళారుల అడ్డాగా మారింది. ఎన్నడూ లేని విధంగా ఆలయంలో అవినీతి అడ్డదారుల దర్శనాలకు అవకాశం కల్గింది. దొరికి నోళ్ళకు దొరికింత అన్నట్లు మారింది. బస్సుల్లో వచ్చిన వారికి రాజగోపురం వద్ద, కార్లలో వచ్చిన వారిని కార్‌పార్కింగ్ వద్ద దళారులు ప్యాకేజిలు ఖరారు చేసి వసూలు చేసుకుంటున్నారు. అయితే ఇక్కడ నిబంధనలు దళారులకు వరంగా మారింది. అంతరాలయ దర్శనానికి టిక్కెట్టు ఖరారు చేసారు. స్వామి అమ్మవార్ల ఆలయ అంత రాలయ దర్శ నాలకు రూ. 500లు ఖరా రు చేసి ఇందుకు సం బంధించిన ఏర్పా ట్లను చేపట్టాలని ఇంజ నీరింగ్ విభాగానికి ఆదే శిస్తూ ఇఓ ఆదేశాలు జారి చేసారు. ఈ అంశానికి సంబం ధించి దేవాదాయ శాఖకు ఓ లేఖ పంపుతూ భక్తుల సౌకర్యార్థం, అందరికి స్వామి అమ్మవార్ల అంతరాలయ దర్శనాలు కల్పించుటకు ఏర్పాట్లు చేయాలని ఆదేశించింది. శ్రీకాళహస్తీశ్వ రాలయంలో ఇప్పటికే దళారుల అడ్డదారుల దర్శనాలు,ఎన్ని నిబంధనలు విధించినా అమలు చేయలేని వైనం. అంతేకాక రాహుకేతుదోష నివారణ మండపాల్లో దళారుల సామ్రాజ్యంగా మారింది. ప్రత్యేక దర్శనటిక్కెట్లు ఏర్పాటు చేసారు.ఇందులో గోల్‌మాల్. ఇక్కడి ఆలయంలో దళారులకు రాజమార్గం.టిక్కెట్లు కొనుగోలు చేసిన వారికి సవాలక్ష నిబంధనలు. పరిశీలనలు. అయితే ఆలయ పర్యవేక్షకులు, ప్రోటోకాల్ ఎఇఓలు ప్రేక్షకులుగా మారారు. ఎవరిని ఆపితే ఏం వివాదాలు, దౌర్జన్యాలు ఎదుర్కోవాల్సి వస్తుందో అని చూసి చూడనట్లు వ్యవహారి స్తున్నారు. దాంతో సామాన్య భక్తుల్లో తీవ్ర అసంతృప్తి చోటు చేసుకుంది. టిక్కెట్లు కొనుగోలు చేసిన వారు శివయ్య దర్శనం కోసం గంటల తరబడి నిరీక్షిస్తుంటే అడ్డదారి దళారులు దర్జాగా తీసుకెళుతుంటే తమ మూగరోదన శివయ్యకే అప్పగిస్తున్నారు.ప్రస్తుతం స్వామి అమ్మవార్ల అంతరాలయ దర్శనానికి రూ.500లు టిక్కెట్టు ఖరారు చేసారు. ఇప్పటికే శివయ్యకు చెందాల్సిన సొమ్ములనుదళారులు అంతరాలయ దర్శనం పేరుతో జేబులు నింపుకుంటున్నారు. అలాంటి వారికిఇది చెక్ అవుతుంది.కానీ ప్రతి ఒక్కరు అంతరాలయ దర్శనంకు వస్తే ఏర్పాటు చేయటం సాధ్యమా? అనేది అధికారులు గమ నించాలి. ఇక వివిపిలు టిక్కెట్లు కొనుగోలు చేస్తారా?ఇలాంటి అంశాలకు సంబంధించి అధికారులు పాలక మండలి సలహాలు తీసుకుంటే బాగుంటుంది. కానీ ఇఓ ఏకంగా ఏర్పాట్లుకు సంబంధించి ఇంజనీరింగ్ అధికారులకు ఉత్తర్వులు జారి చేసారు.



పశ్చిమగోదావరిజిల్లా పాడిరైతులకు రూ.3.04కోట్ల నమూనా బోనస్ చెక్కును అందిస్తున్న రమణ

# చట్టసభల్లో రైతులకు ప్రాతినిధ్యం ఉండాలి : మాజీ సిజెఐ ఎన్‌వి రమణ

**విజయవాడ, మార్చి 28, ప్రభాతవార్త :** చట్టసభల్లో రైతులకు ప్రాతినిధ్యం ఉన్నప్పుడే రైతాంగ సమస్యలు పరిష్కారం అవుతాయని సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి.రమణ అభిప్రాయం వ్యక్తం చేసారు. కృష్ణాజిల్లా, బాపులపాడు మండలం వీరవల్లి గ్రామంలోని కృష్ణామిల్క్‌యూనియన్ కామధేను పాల ఉత్పత్తుల కర్మాగారాన్ని గురువారం ఉదయం ఆయన సందర్శించారు. అధునాతన పరిజ్ఞానంతో నిర్మించిన ఈఆటోమేటిక్ కర్మాగారంలో పాల ఉత్పత్తుల తయారీని ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా పాలరైతులకు రమణ చేతుల మీదుగా బోనస్ చెక్కులను అందచేసారు. కృష్ణామిల్క్ యూనియన్ ఛైర్మన్ చలసాని ఆంజనేయులు అధ్యక్షతన జరిగిన సభలో పాడిరైతులనుద్దేశించి రమణ మాట్లాడుతూ ప్రభుత్వాలు మారుతున్నాయే తప్ప దేశంలో రైతాంగ సమస్యలు పరిష్కారానికి నోచుకోవటంలేదని ఆవేదన వ్యక్తం చేసారు. రైతుల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పనిచేసే నాయకులు కరువయ్యారన్నారు. చట్టసభల్లో రైతుల ప్రాతినిధ్యం ఉన్నప్పుడు సమస్యలు పరిష్కారం అవుతాయన్న ఆశాబావం వ్యక్తం చేసారు. పార్లమెంట్‌లో పారిశ్రామికవేత్తలకు, రిటైర్డ్ అధికారులకు చోటు దక్కుతుందే తప్ప రైతులకు దక్కటంలేదని పేర్కొన్నారు. ఆరుగాలం కష్టించి పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు దక్కటంలేదన్నారు. అమరావతి పరిరక్షణ ఉద్యమకారులపై ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును ఆయన తప్పుపట్టారు. కార్మిక, ఉద్యోగసంఘాల కోర్కెలు తీరుస్తున్న ప్రభుత్వాలు రైతుల కోరికలు ఎందుకు నెరవేర్చటంలేదో ప్రతిఒక్కరూ ఆలోచించాలన్నారు. రైతులు సంఘటితంగా పోరాటం చేస్తేనే సమస్యలు కొంతవరకన్నా పరిష్కారం అవుతాయని తెలిపారు. జాతీయన్యాయసేవాధికారసంస్థ ద్వారా రైతులు న్యాయం పొందే వీలుందన్నారు. కార్మికులకు, అధికారులకు ఉన్నట్లే రైతులకు ఆర్థిక, ఆరోగ్య, భవిష్యత్ భరోసా ఉండాలని సూచించారు. పాల ఉత ్పత్తి, పౌల్ట్రీ ద్వారా ఆర్థిక ఇబ్బందులు తొలగించుకోవచ్చని తెలిపారు. 1.5లక్షల పాడిరైతుల కుటుంబాలకు ఆర్థికభరోసా కల్పిస్తున్న కృష్ణామిల్క్‌యూనియన్‌ను అభినందించారు.
ఈసంస్థ మరింత అభివృద్ధి సాధించి పాడిరైతుల కుటంబాలకు ఆసరాగా ఉండాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దాసరి బాలవర్ధనరావు, కృష్ణామిల్క్‌యూనియన్ డైరెక్టర్‌లు, పాలసంఘాల అధ్యక్షులు, పాల్గొన్నారు. అంతకు ముందు బాపులపాడు మండలం బొమ్ములూరు గ్రామంలో రామాలయంలో రమణ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# ద్రవిడ వర్సిటీ ఉపకులపతి ఆచార్య మధుజ్యోతికి ఉత్తమ రచయిత్రి పురస్కారం

**కుప్పం, మార్చి 28 ప్రభాతవార్త** ద్రవిడ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కొలకలూరి మధుజ్యోతి హైదరాబాద్‌లోని శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంచే ఉత్తమ రచయిత్రి పురస్కారాన్ని అందుకున్నారు. ఈసందర్భంగా ఆమెకు పురస్కారంతో పాటు రూ20,116ల నగదు బహుమతిని అందించారు. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఏటా వివిధ రంగాల్లో విశేష కృషి చేసిన 12మంది ప్రముఖులను ప్రతిభా పురస్కారాలతో సత్కరి స్తోంది. 2022వ సంవత్సరానికి గాను ఆచార్య మధుజ్యోతికి ఉత్తమ రచయిత్రి పురస్కారం లభించింది. ఆచార్య మధుజ్యోతి తిరుపతి ఎస్వీ యూనివర్సిటీలో ఎం.ఎ.(తెలుగు) పూర్తిచేసి గోల్డ్ మెడల్ సాధించారు. తెలుగు సాహితీ వస్తు పరిణామం అనే అంశంపై పరిశోధన చేసి శ్రీకృష్ణ దేవరాయ విశ్వవిద్యా లయం నుంచి పిహెచ్‌డి పట్టా పొందారు. విక్రమ సింహపురి, వేమన, వేద విశ్వవిద్యాలయాల్లో తెలుగు పాఠ్య ప్రణాళికా సంఘ సభ్యులుగా ఉన్నారు. కేంద్ర సాహిత్య అకాడమీ తెలుగు సలహా సంఘ సభ్యులుగా ఇదివరకు పనిచేశారు. అంతర్జాతీయ, జాతీయ సదస్సుల్లో 300కుపైగా పరిశోధన పత్రాలు సమర్పించారు. వివిధ పత్రికల్లో ఈమె రాసిన 101 పరిశోధన వ్యాసాలు ప్రచురించబడ్డాయి. 2011లో రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుతో సన్మానించింది. 2016లో గుర్రం జాషువా అవార్డు పొందారు. ద్రవిడ ఉపకులపతి ఆచార్య మధుజ్యోతికి ఉత్తమ రచయిత్రి పురస్కారం లభించడం పట్ల వర్సిటీ రెక్టార్ ఆచార్య అనురాధ, రిజిస్ట్రార్ డా॥ వేణు గోపాల్‌రెడ్డి, పరిశోధక విద్యార్థులు, బోధన, బోధ నేతర సిబ్బంది, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.





ఉత్తమ రచయిత్రి పురస్కారం అందుకుంటున్న ద్రవిడ వర్సిటీ ఉపకులపతి ఆచార్య మధుజ్యోతి

# వేదోక్తంగా గణపతికి అభిషేకం



జస్టిస్ బి కృష్ణమోహన్‌కు దుర్గమ్మ చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

**ఇంద్రకీలాద్రి, మార్చి 28, ప్రభాత'వార్త' :**
దుర్గమ్మ ఆలయంలో వేంచేసియున్న గణపతి స్వామివార్లకు శాస్త్రోక్తంగా అభిషేకం నిర్వహించారు. వేదపండితులు వేధోచ్చారణలు చేస్తుండగా అర్చకస్వాములు పంచామృతాలు, పాలు, పెరుగు, పండ్లరసాలు, తేనె, పంచదార, పవిత్రజలాలు, తో పాటు సుగంధద్రవ్యాలతో అభిషేకించారు. సంకటహార చతుర్ధి సందర్భంగా గురువారం నాడు జరిగిన ఈ కార్యక్రమంలో శ్రీ స్వామివారికి ధూప, దీప నైవేద్యాలు సమర్పించారు. భక్తులు పెద్దఎత్తున పాల్గొని తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు.

**- సౌభాగ్యమస్తులో నూతన వధూవరులకు ఆశీర్వచనం:** దుర్గమ్మ ఆశీస్సులను నూతన వధూవరులు 20మంది జంటలు గురువారం అందుకున్నారు. వారికి దుర్గమ్మ దర్శనం కలిగించిన అధికారులు తదుపరి శ్రీ అమ్మవారి కుంకుమ, లడ్డూ ప్రసాదం అందించి వేదాశీర్వచనాలు అందించారు.

**- దుర్గమ్మ సేవలో హైకోర్టు న్యాయమూర్తి:** దుర్గమ్మను గురువారం రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి కృష్ణమోహన్ దర్శించుకున్నారు. ఆలయ అధికారులు ఆయనకు, ఆయన కుటుంబసభ్యులకు దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేసిన అనంతరం శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

**-దుర్గమ్మకు బంగారు హారం కానుక:** దుర్గమ్మకు 124గ్రాముల బరువైన హారం, 2 సూత్రాలను మార్టూరుకు చెందిన శ్రీ మహాలక్ష్మి సాయి గ్రానైట్స్‌కు చెందిన టి మల్లిఖార్జునరావు, ఆయన కుటుంబసభ్యులు గురువారం అందజేశారు. వారికి దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేసిన అనంతరం శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

# నాణ్యతా ప్రమాణాలపై బిఐఎస్

## అవగాహనా కార్యక్రమం





బిఐఎస్ అవగాహన బ్యానర్ ప్రదర్శిస్తున్న దృశ్యం

**విజయవాడ, మార్చి 28, ప్రభాత'వార్త' :** నాణ్యతా ప్రమాణాల పై బిఐఎస్ అవగాహనా కార్యక్రమం నిర్వహించింది. గురువారం విజయవాడ పిబి సిద్దార్థ విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. బిఐఎస్ జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ప్రమాణాల సూత్రీ కరణ, అనుగుణ్యత అంచనాతో పథకాలు (ఉత్పత్తి సర్టిఫికేషన్, సిస్టంస్ సర్టిఫికేషన్, రిజిస్ట్రేషన్ మరియు హాల్‌మార్కింగ్) పరీక్ష మరియు శిక్షణ కార్యకలాపాలన్నీ వారి ప్రధాన కార్యాలయం నుండి, ప్రాతీయ శాఖ కార్యాలయం మరియు దేశవ్యాప్తంగా వున్న ల్యాబ్‌ల నెట్వర్క్‌ల ద్వారా నిర్వహిస్తున్నట్లు బిఐఎస్ అధికారులు భవన్‌నారాయణ, కృష్ణ వీర్ భగవాన్, ప్రీతోరాయి వివరించారు.

# గురువుకు విశేషాభిషేకాలు: పరవశించిన భక్త జనం దక్షిణామూర్తి దర్శనంతో పునీతం

**శ్రీకాళహస్తి,మార్చి 28 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన గురుదక్షిణామూర్తికి గురువారం విశేష పూజలు,హోమాలు, అభిషేకాలు ఆలయ ప్రదానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో భక్తి శ్రద్దలతో నిర్వహించారు. ఈ సేవల్లో పాల్గొన్న భక్తులు భక్తి పారవశ్యంతో పునీతులయ్యామని భావించారు. గురువారం దక్షిణామూర్తి అభిషేకానికి ఆదరణ పెరుగుతుంది. స్థానిక భక్తులే కాకుండా తమిళనాడు నుంచి వచ్చే భక్తులు కూడా విశేషంగా వస్తున్నారు. దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రంలో కాలుమోపిన వారికి తెలియని అనుభూతి కల్గిస్తుంది. ఆలయంలో ప్రవేశించిన వెంటనే బాహ్య ప్రపంచాన్ని మరచి పోతారు. శివయ్య సేవలో తరిస్తారు. అంతటి మహిమాన్విత దివ్యక్షేత్రంలో వెలసిన గురువు దక్షిణామూర్తికి గురువారం పండగలా పూజలు నిర్వహించటం ఈ దివ్యక్షేత్రంలో ఆచారంగా వస్తుంది.



**గురుదక్షిణామూర్తికి విశేష పూజలు:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో కంచుగడప నుంచి ప్రవేశిస్తూనే మొట్టమొదట దర్శనమిచ్చేది. గురుదక్షిణామూర్తి. ఇక్కడ దక్షిణామూర్తి క్షేత్రపాలకుడుగా విరాలజిల్లుతున్నారు. ఈ ఆలయం వద్ద ప్రతి గురువారం విశేష పూజలు అభిషేకాలు నిర్వహించటం ఆనవాయితి. ఇక్కడి ఆలయాన్ని భక్తుల భాగస్వామ్యంతో బంగారుతాపటం జరిపించారు. అంతేకాక గురువారం షోడషాభిషేకాలు నిర్వహించారు. ఉదయం నుంచి గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద భక్తులు వరుస కట్టారు. ఉదయం ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో గురుదక్షిణామూర్తి ఆలయం ఎదుట కలశస్థాపన గావించారు. తరువాత స్వామికి హోమాలు నిర్వహించారు. అనంతరం పాలు, పెరుగు, పంచామృతం, చందనం, పసుపు, తేనె, నారికేళ్ళ జలంతో అభిషేకాలు జరిపారు. తరువాత సుగంధ పరిమళ పుష్పాలతో, స్వర్ణాభారణాలతో శోభాయమానంగా అలంకరించారు. వేదపండితుల వేద మంత్రాల మధ్య స్వామి వారికి 108 దీపాల పర్వత హారతి, చక్రహారతి, కుంభ హారతి మహామంగళ హారతులిచ్చారు. ఈ కార్యక్రమాల్లో డెపూనయటీ ఇఓ ఏకాంబరం ఎఇఓ ధనపాల్, సతీష్‌మాలిక్, టెంపుల్ ఇన్స్పెక్టర్ హరియాదవ్, సుదర్శనం నాయుడు, సూపరింటెండెంట్ నాగభూషణం యాదవ్ స్థానిక భక్తులు విశేష సంఖ్య హాజరైనారు. పూజలు, అభిషేకాలను ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ సారధ్యంలో అభిషేకాలు, పూజలు నిర్వహించారు.

# రాష్ట్రానికి పట్టిన శని జగన్‌మోహన్‌రెడ్డి

## - నారా చంద్రబాబునాయుడు



**బుక్కరాయసముద్రం, మార్చి 28 ప్రభాతవార్త** రాష్ట్రానికి పట్టిన శని జగన్‌మోహన్‌రెడ్డి అని 2024లో జరిగే సర్వాత్రిక ఎన్నికలు రాష్ట్ర భవిష్యత్తును మార్చుతాయని.. యుద్దానికి మేము సిద ్ధంగా ఉన్నామని, శింగనమల నియోజకవర్గంలో టిడిపి జెండా ఎగురవేస్తాం అని మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు అన్నారు. గురువారం బుక్కరాయ సముద్రం మండల కేంద్రంలో ప్రజాగళం సభ నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ఆయనతోపాటు అనంతపురం పార్లమెంట్ సభ్యులు కాలవ శ్రీ నివాసులు, టిడిపి, బిజెపి, జనసేన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బండారు శ్రావణిశ్రీ, ద్విసభ్య కమిటీ సభ్యులు ముంటిమడుగుకేశవరెడ్డి, ఆలం నరసనాయుడు, రాష్ట్రకార్య నిర్వహక కార్యదర్శి రామలింగారెడ్డితోపాటు టిడిపి నాయకులు పాల్గొన్నారు. ఈసంరద్భంగా ఆయన మాట్లాడుతూ.. తమప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్రంలో అన్నా క్యాంటీన్లను తెరుస్తామని, విద్యుత్‌చార్జీలు నియంత్రణ చేస్తామని ప్రకటించారు. సీఎం జగన్ ఐదేళ్లలో ఒక్క ప్రాజెక్టు కూడా పూర్తి చేయలేదన్నారు. సీఎం జగన్‌ను ప్రజలు ఇంటికి పంపడానికి సిద్దంగా ఉన్నారన్నారు. రాయలసీమలో ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తామన్నారు. రాయలసీమను రతనాల సీమగా మారుస్తామన్నారు. తెలుగు గంగ, హంద్రీనీవా ప్రాజెక్టులను ఎన్టీఆర్ ప్రారంభించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో అవినీతి పాలనకు పెద్ద పీట వేశారు. నీవు బటన్‌లు నొక్కింది ఎంత నీవు బొక్కింది ఎంత సమాధానం చెప్పాలి. పద్మావతి ఎమ్మెల్యేను అడ్డుపెట్టుకుని నియోజకవర్గంలో ఆలూరు సాంబశివారెడ్డి భూదందాలు, ఇసుక మాఫియా, చివరకు దళిత స్మశానాన్ని కూడా ఆక్రమించుకున్న వ్యక్తి ఆలూరి సాంబశివారెడ్డి అన్నారు. మహిళలకు 10 రూపాయలు ఇచ్చి 100 రూపాయలు దోచుకున్న వ్యక్తి జగన్ అన్నారు. రాష్ట్రంలో కరెంటు బిల్లులతోపాటు పెట్రోల్, డీజిల్ అధికంగా పెంచారు. కల్తీ మద్యంతో బడుగు బలహీన వర్గాల పేద ప్రజల రక్తాన్ని తాగుతున్న వ్యక్తి జగన్. చివరకు చెత్త మీద కూడా పన్ను వేసిన చెత్త ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని దుయ్యబట్టారు.

# తుని రైల్వే ట్రాక్ పక్కన జగ్గయ్యపేట కాంట్రాక్టర్ వాసు మృతదేహం

**జగ్గయ్యపేట, మార్చి 28, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేటకు చెందిన ప్రముఖ కాంట్రాక్టర్ సంభంగి వాసు మృత దేహం తుని రైల్వే ట్రాక్ పక్కన పడివుండటం సంచలనం కలిగించింది. గురువారం సాయంత్రం తుని రైల్వే పోలీసులు బి రవికుమార్ అనే వ్యక్తి నెంబర్‌కు ఫోన్ చేయటంతో వాసు మరణ సమాచారం కుటుంబ సభ్యులకు, జగ్గయ్యపేట ప్రాంతవాసులకు తెలిసింది. జగ్గయ్యపేట మున్సిపాల్టీలో నెంబర్ వన్ కాంట్రాక్టర్‌గా పేరు పొందిన వాసు కోట్లాది రూపాయల నిధులతో చేపట్టిన చాలా పనులను కొనసాగిస్తున్నారు. అయితే ఇటీవల ఒక మహిళా కౌన్సిలర్ భర్తపై వాసు, అతడి అనుయాయులు దాడిచేసిన సంఘటనపై జగ్గయ్యపేట పట్టణ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. ఈక్రమంలో ఈసంఘటన జరిగినప్పటి నుండి వాసు అజ్ఞాతంలో ఉన్నారు. గురువారం విశాఖపట్నం నుండి వస్తున్న రైలులో ప్రయాణిస్తూ తుని వద్ద రైలు పట్టాల పక్కన తలపగిలిన తీవ్రగాయంతో అక్కడికక్కడే మృతి చెందటాన్ని రైల్వే పోలీసులు గుర్తించారు.

# ప్రజలకు ఏం చేస్తామో చెప్పలేని దుస్థితి చంద్రబాబుది

## -'మేము సిద్ధం' బస్సుయాత్రకు మంచి స్పందన, మళ్లీ అధికారం మాదే!

### ప్రభుత్వ సలహాదారు సజ్జల



**విజయవాడ,మార్చి28,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజలకు ఎం చేస్తామో చెప్పలేని దుస్థితిలో తెలుగుదేశం అధినేత చంద్రబాబు ఉన్నారని వైకాంగ్రెస్‌పార్టీ ప్రధాన కార్యదర్శి, ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి ఆరోపించారు. ఎన్నికల ప్రచారానికి వెళ్ళిన చంద్రబాబు తమ పార్టీ విధి, విధానాలు, సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించుకునే పరిస్థితిలో లేరన్నారు. ఎంత సేపు సీఎం జగన్ చేసిన సంక్షేమాభివృద్ధిపై అసూయతో విమర్శలు చేయడం, సచివాలయ వ్యవస్థ, గ్రామ వాలంటీర్లపై నోటికి వచ్చింది మాట్లాడటం పనిగా పెట్టుకున్నారు. గురువారం సజ్జల మీడియాతో మాట్లోడుతూ టీడీపీది దివాల కోరుతనం అన్నారు. ప్రజలకు వాళ్ళు ఏమీ చేస్తారో చెప్పాలన్నారు. అందుకు భిన్నంగా తప్పుడు ప్రచారం చేయడమే పనిగా పెట్టుకుందన్నారు. భారతీయ జనతా పార్టీ అభ్యర్థుల్లో ఆ పార్టీలోని పెద్దలేవ్వరి టిక్కెట్లు లభించినట్లు లేదన్నారు. బీజెపీ పక్షాన టీడీపీ వాళ్ళను బరిలో దింపారన్నారు. చంద్రబాబు ఇంకా కొత్త హామీలు ఇస్తారు, వాటికి విలువ లేదన్నారు. చంద్రబాబు అంటేనే నకిలీ అన్నారు. ఏదీ చెప్పింది చెప్పినట్లు చేయడన్నారు. చంద్రబాబు తప్పుడు దారిలో అధికారంలోకి వస్తే ఇప్పుడు వస్తున్న పెన్షన్లు కుడా ఆగిపోతాయి. చంద్రబాబు హామీలన్ని ఫేక్ కరెన్సీతో సమానం అన్నారు. రాష్ట్రంలో " మేమంతా సిద్ధం" బస్సు యాత్రకు ప్రజల దగ్గర నుంచి మంచి స్పందన వస్తోందన్నారు. టీడీపీ నేత చంద్రబాబు నాయుడిని ప్రజలు తిరస్కరించారు. ఉమ్మడి రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన రాష్ట్రాన్ని చంద్రబాబు దోచుకున్నారు. చంద్రబాబు సభలు విఫలమవుతున్నాయన్నారు. జగన్ బస్సు యాత్రలో ఉపయోగించే వ్యంత్రికి ఈసీ అనుమతి తీసుకున్నామన్నారు. క్యాంపు కార్యాలయానికి ఎదో కంటేయినర్‌పై టీడీపీ అసత్య ప్రచారం చేసిందన్నారు. శ్రీకాకుళంలో చట్టబద్దంగా తీసుకున్న గోడౌన్‌పై కుడా తెలుగుదేశం పార్టీ తప్పుడు ప్రచారం చేస్తోందన్నారు. జగన్‌పై ఎన్ని కట్టు కథలు ప్రచారం చేసినా, వారు ఆయననే విశ్వసిస్తూ వెన్నంటి ఉండటాన్ని టీడీపీ తట్టుకోకలేక పోతుందని సజ్జల వ్యాఖ్యానించారు. సీఎం జగన్‌కు ఒక విజన్ ఉంది. అందుకు అనుగుణంగా సంక్షేమాభివృద్ధిని అమలు చేస్తున్నారు. గత ఎన్నికల్లో చేసిన వాగ్దానాలన్ని అమలు చేసారు కాబట్టే ధైర్యంగా జనంలోకి వెళ్తున్నారన్నారు. ప్రజలతో సీఎం జగన్ ఇంటార్ట్ అవుతూ వారి మనోభావాలను అడిగి తెలుసుకుంటున్నారన్నారు. ప్రజల అభిప్రా యాలను సీఎం జగన్ గౌరవిస్తారన్నారు. చంద్రబాబు నోటికి వచ్చిన వాగ్దానం అప్పటికప్పుడు చేస్తారు. ఎన్నికల కమీషన్ నిబంధనావళిని అతిక్రమించి వ్యవహరిస్తారన్నారు. సీఎం జగన్ పర్యటన విజయవంతంగా ముందుకు సాగుతుందన్నారు. జనం స్వచ్ఛందంగా భారీగా తరలివస్తున్నారు.
మేమంతా సిద్ధం కార్యక్రమంపై టీడీపీ ఆ పార్టీ అనుకూల ప్రసార, ప్రచురణ మాధ్యమాలు ప్రజలను పక్కదోవ పట్టించే సమాచారాన్ని అందించాలని ప్రయత్నించి భంగపడుతున్నాయన్నారు.
తమ పార్టీకి ఉన్న ప్రజాదరణపై ఎంత తప్పుడు ప్రచారం చేసినా జనం నమ్మే స్థితిలో లేరన్నారు.
సీఎం జగన్ చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలకు న్యాయస్థానాల పరంగా చంద్రబాబు అండ్‌కో అవరోధాలను, అడ్డంకులు సృష్టించినా నిబ్బరంగా తట్టుకున్నారన్నారు.

సంపదకి అహంకారం తోడైతే, అన్ని దుర్గుణాలు వరుసగా ఉత్పన్నమవుతాయి. వాటి ఫలితమే మనిషి నాశనమే.

-గోల్డ్‌స్మిత్

# ప్రజారోగ్యాన్ని పీలుస్తున్నదెవరు?

జనారోగ్యమే జాతిమహాభాగ్యమనే లక్ష్యంతో దేశప్రజలను పరిపూర్ణ ఆరోగ్యవంతులుగా చేసేందుకు స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి లక్షలాది కోట్ల రూపాయలు ఖర్చు చేశాం, చేస్తూనే ఉన్నాం. అటు కేంద్ర ప్రభుత్వం కానీ, ఇటు రాష్ట్ర ప్రభుత్వాలు కానీ లెక్కలేనన్ని పథకాలు ప్రవేశపెట్టాయి. మన రాజ్యాంగ నిర్మాతలు ప్రజారోగ్య విషయంలో పాలకులు తీసుకోవాల్సిన చర్యల గూర్చి రాజ్యాంగంలో పొందుపరిచారు. స్వాతంత్ర్యం వచ్చి డెబ్భైఐదేళ్లు దాటి పోయినా నేటికీ అందరికీ కనీస ఆరోగ్యవసతులు కల్పించడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమవుతున్నాయనే చెప్పొచ్చు. ప్రజారోగ్యంపై రోగాలదాడులు కొనసాగుతూనే ఉన్నాయి. కొన్ని వ్యాధులను కొందరు వ్యక్తులు తమకు తాముగా తెచ్చుకొని సమాజంపై వదులుతుంటే మరికొన్ని ప్రకృతి విసురుతున్నట్లు చెప్పొచ్చు. ఇవన్నీ కలిసి ప్రజారోగ్యంపై తీవ్రప్రభావం చూపుతున్నాయి. ఇందులో కొన్ని వ్యాధులను నియంత్రించడం డాక్టర్లకు కూడా సాధ్యం కావడం లేదు. ఎంతోఆధునిక విజ్ఞానం సముపార్జించుకున్నామని విర్రవీగే మానవజాతిపై ప్రకృతి విసురుతున్న సవాళ్లకు వారూ వీరూ అనేతేడా లేకుండా బలైపోతున్నారు. ఆ శక్తిముందు మానవుడు ఎప్పుడూ తలదించుకోవాలనే వాస్తవాన్ని చాటుతూ వ్యాధులు ప్రబలిపోతున్నాయి. కొత్త కొత్త మందులు చికిత్సలు ఆధునిక, సాంకేతిక పరిజ్ఞానాన్ని సంపాదించుకుంటున్నా అంతకు రెట్టింపు స్థాయిలో రకరకాల వ్యాధులు విస్తరిస్తున్నాయి. దేశవ్యాప్తంగా కోట్లాది మంది రోగపీడితులు అవుతున్నారు. లక్షలాది మంది ప్రాణాలు వదులుతున్నారు. నిన్న, మొన్నటి వరకు ప్రపంచాన్నే చిగురుటాకులా గడగడలాడించిన కరోనా రక్కసి బారినపడినవారు ఆ వ్యాధినుంచి కోలుకోవడానికి వాడిన మందులప్రభావం నుండి ఇప్పటికీ కోలుకోలేకపోతున్నారు. మంచానికే పరిమితమైన వారెందరో ఉన్నారు. ఇవిగాక దోమల ద్వారా వస్తున్న వ్యాధులు అన్నీఇన్నీకావు. గతంలో వచ్చిన స్వైన్‌ఫ్లూ, డెంగ్యూ, చికెన్‌గున్యా, ఒకటేమిటి రకరకాల విషజ్వరాలు విస్తరిస్తూనే ఉన్నాయి. డెంగ్యూ యేటా వేలాది మందిని బలి తీసుకుంటున్నది. రోగనిర్ధారణలో జరుగుతున్న జాప్యంతో అది పెరిగి ప్రాణాంతకంగా తయారవుతున్నది. అయితే ఈ వ్యాధుల నుండి రోగనిరోధకశక్తి ఉన్నవారు బయటపడే అవకాశాలున్నట్లు డాక్టర్లు చెప్తున్నారు. ఒక్క అల్లోపతి డాక్టర్లే కాదు ఆయుర్వేదం, హోమియో తదితర అన్ని విభాగాల డాక్టర్లు వైద్యరంగ నిపుణులు శరీరంలో ఇమ్యూనిటీ పెంచుకోవాలని సూచనలు ఇస్తున్నారు. ఇప్పుడు కొత్తగా ఈ విషయాలు చెప్పడం లేదు. ఏనాటి నుంచో చెప్తున్నారు. అయితే ప్రజలకు ఈ వాస్తవాలు తెలిసి కూడా రోగనిరోధకశక్తి ఎందుకు పెంచుకోలేకపోతున్నారు? కారణాలు ఏమిటి? కారకులు ఎవరు? తదితర అంశాలు పరిశీలించాల్సిన తరుణమిది. రోగనిరోధక శక్తి ఒక్కరోజులోనో, వారంలోనో, నెలలోనో పెరిగేదీ కాదు. బాల్యం నుంచి సమతుల్యమైన మంచి పోషకవిలువలు కలిగిన పౌష్టికాహారం అందించాలి. ఏమేరకు అందిస్తున్నారో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. పౌష్టికాహార లోపంతో ప్రధానంగా నిరుపేదలు అల్లాడిపోతున్నారు. పౌష్టికాహారం సంగతి దేవుడెరుగు. అర్థాకలితో అలమటిస్తున్నవారు కోట్ల సంఖ్యలో ఉన్నారు. వారిలో రోగనిరోధక శక్తి ఎలా వస్తుంది? ఎక్కడి నుండి వస్తుంది? మరొకపక్క కాలుష్యం ప్రజారోగ్యాన్ని కాటు వేస్తున్నది. అటు కాలుష్య నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు దాదాపు కాగితాలకే పరిమితమవుతున్నాయి. వాయు, నీటికాలుష్యం, అంతకంతకు పెరిగిపోతున్నది. దేశరాజధాని ఢిల్లీలో వాయుకాలుష్యం అదుపు తప్పడం, పాఠశాలలకు సెలవులు ప్రకటించే పరిస్థితులు ఏర్పడ్డాయంటే పరిస్థితి అర్థంచేసుకోవచ్చు. ఇదిప్రతియేడు చలికాలంలో జరుగుతూనే ఉంది. ఒక్క ఢిల్లీయే కాదు. భారతావనిలో వందకుపైగా నగరాలు వాయుకాలుష్యంతో అతలాకుతలం అవుతున్నట్లు అధికార రికార్డులే వెల్లడిస్తున్నాయి. కాలుష్యాన్ని తగ్గించేందుకు పాలకులు చేస్తున్న ప్రయత్నాలు సఫలీకృతం కావడం లేదు. మరొకపక్క వాహనాలు వదులుతున్న పొగ దీనికి తోడవుతున్నది. ఇంకొకపక్క పొగాకు ఉత్పత్తులుచేస్తున్న కాలుష్యం అంతా ఇంతా కాదు. ప్రపంచవ్యాప్తంగా నూటముప్పైకోట్ల మంది ధూమపానంలో మునిగితేలుతున్నారు. భారత్‌లో ఇరవైకోట్ల మందికిపైగా పొగాకు అలవాటుపడ్డారు. ఇందులో బీడీలు తాగేవారే ఎక్కువ. బీడీలు, సిగరెట్లు సరదాగా తాగడం ఆరంభమై ఆ తర్వాత అలవాటుగా మారిపోతున్నది. పదిహేనేళ్ల మైనర్లు కూడా బీడీలకు అలవాటుపడడం ఆందోళన కలిగించే అంశం. దేశంలో రోజూ సరాసరి ఐదువేల మందికిపైగా కొత్తగా ధూమపానానికి అలవాటుపడుతున్నారు. బీడీ, చుట్టా, సిగరెట్, హుక్కా, రూపురేఖలు, విలాసాల్లో తేడాలే కానీ వాటన్నింటికి మూలం పొగాకే. ప్రపంచవ్యాప్తంగా అనారోగ్యకారణాల్లో ధూమపానం రెండోస్థానానికి చేరుకున్నది. ధూమపానం చేసేవారికే కాదు వారి చుట్టుపక్కల ఉన్నవారికి కూడా రకరకాల వ్యాధులు వ్యాపింపచేసే శక్తి దానికి ఉంది. ఇవేకాదు కల్తీ కూడా ప్రజారోగ్యాన్ని కాటువేస్తున్నది. ఇలాంటివి ప్రజల అనారోగ్యానికి కారణాలవుతున్నాయి. రోగాల విస్తరణకు మూలం అవుతున్నాయి. పాలకులు ఈ కోణంలో ఆలోచించకుండా వీటిని నియంత్రించే ప్రయత్నాలు త్రికరణశుద్ధిగా అమలు చేయకుండా ప్రజారోగ్యాన్ని కాపాడడం సాధ్యంకాదనే విషయాన్ని గుర్తించాలి.

# ఉచిత పథకాలు సంక్షేమం కోసమేనా?

*నేడు దేశంలో రాష్ట్ర ప్రభుత్వాలకు వచ్చే ఆదాయం మొత్తం జీతాలు, పెన్షన్లు, వడ్డీలు చెల్లించడానికి సరిపోవడం లేదు. కేంద్రం నుంచి ఆదాయం, కొత్త అప్పుల ద్వారా ఉచితాల సంతర్పణ చేసుకుంటూ పోతూ భావితరాల వారి ప్రయోజనాలను తాకట్టు పెట్టే అధికారం మనకు ఎక్కడిది? ఈ సమస్య పరిష్కారానికి ప్రభుత్వాలు రాజ్యాంగ చట్టబద్ధ సంస్థలు ఒక్కటే కాదు ప్రజలలో కూడా చైతన్యం రావాలి. ఆనాడే సంస్కరణలు విజయవంతం అవుతాయి.పని చేయని వాడికీ, పనిచేసేవాడికీ కూడా ప్రభుత్వమే అన్నీ సమకూరిస్తే చివరికి పనిచేసేవాడు కూడా పని చేయడం మానేస్తాడు. వ్యవస్థ ఛిన్నాభిన్నం అవుతుంది.*



రుద్రరాజు

ఉచిత పథకాలు రాజ్యాంగ బద్ధమా? అనే అంశం మరలా తెరపైకి వచ్చింది. గతంలో దీనిపై అనేక చర్చలు జరిగాయి. అత్యున్నతన్యాయస్థానం వరకూ వెళ్లింది. ఎన్నికల సంఘం దీనిని పరిశీలన చేయాలనే సూచనలు వచ్చాయి. సాక్షాత్తుప్రధాన మంత్రి మోడీ అధికారమే పరమావధిగా సంక్షేమాన్ని ఏమాత్రం పెంచని ఉచితాలు ఆర్థికాభివృద్ధికి ఆటంకం అంటూ ప్రకటన కూడా చేశారు. తాజాగా మరలా సుప్రీం కోర్టు కూడా ఈ పిల్ స్వీకరించి దీనిని అత్యంత ప్రాముఖ్యత గల అంశంగా ప్రకటించడం జరిగింది.దేశంలో ఆర్థిక సమతుల్యత చాలా ముఖ్యం. అందరి దగ్గరా సమానంగా డబ్బు ఉండకపోవచ్చు. కనీస అవసరాలైనా అందరికీ తీరేలా ఉండాలన్నది రాజ్యాంగ మౌలిక సూత్రం. ఈ ఉద్దేశంతోనే కొన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అమలౌతున్నాయి. అయితే కాలం గడుస్తున్నకొద్దీ సంక్షేమం అనేది శృతి మించి ఉచితాలు తెరపైకి వచ్చాయనే అభిప్రాయాలున్నాయి. అన్నం పెడితే ఒక పూట ఆకలితీరుతుంది. కానీ అన్నం సంపాదించుకునే మార్గం చూపితే జీవితాంతం ఆకలి తీరుతుంది. జీవితాంతం ఆకలి తీర్చే మార్గం చూపడమే నిజమైన అభివృద్ధి. కానీ ప్రభుత్వాలు మాత్రం దేశం మొత్తం మీద అన్నిప్రభుత్వాలు పోటాపోటీగా ఈ రకమైన ఉచిత పథకాల ప్రవాహాన్ని కొనసాగిస్తున్నాయి. అధికారాన్ని దక్కించుకోవడమే పరమావధిగా ఎన్నికల ముందు అమలు సాధ్యం కాని ఉచిత హామీలను ఇచ్చే రాజకీయ పార్టీలు పనిచేస్తున్నాయి. దీనికి ఏ రాజకీయ పక్షం కూడా మినహాయింపు కాదు. ఎందుకంటే వీరు అందరూ కూడా ఒక తానులో ముక్కలే. పదవులే పరమావిధిగా అధికారమే అంతిమ లక్ష్యంగా ప్రజలకు ఉచిత వరాల జల్లులు కురిపిస్తున్నారు. అంతేకాదు. ఉచిత వరాల ప్రక్రియ అనేది ఒక వేలం పాటలా తయారైంది. ఒక రాజకీయ పక్షం ఒక ఉచితం ప్రకటిస్తే దానిని మించి మరో రాజకీయ పక్షం పోటీగా ప్రకటన చేస్తుంది.శ్రేయో రాజ్యస్థాపనే లక్ష్యంగా గల ప్రభుత్వాలు సంక్షేమం కోసం పెద్దఎత్తున నిధులు ఖర్చు చేయడంలో తప్పులేదు. అది ప్రజాస్వామ్య ప్రభుత్వాల బాధ్యత కూడా. దేశంలో దారిద్ర్యంతో ఇబ్బంది పడుతున్న ఆకలి కోరల్లో చిక్కుకున్న ప్రజానీకాన్ని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే. అయితే ఈ బాధ్యత నిర్వహించే సందర్భంలో సంక్షేమం,అభివృద్ధి ఈ రెండూ కూడా జోడెద్దుల బండిలాగా కలిసి ప్రయాణం చేసేరీతిలో ప్రభుత్వాలు నడుచుకోవాలి.దీనిలో ఏఒక్కటి విస్మరించినా ఆర్థికవ్యవస్థ చిన్నాభిన్నం కావడం ఖాయం.అయినా ప్రస్తుత ప్రభుత్వాలు ఈ లక్ష్యాలను పక్కన పెట్టి అధికారమే పరమావధిగా ఓటుబ్యాంక్ రాజకీయాలలో జనాకర్షక ఉచిత పథకాలను ప్రకటిస్తూ ముందుకు పోతున్నాయి. దీనివలన ప్రభుత్వ ఆదాయంలో సగభాగం ఉచిత తాయిలాలకు మిగిలిన సగభాగం ఉద్యోగుల జీతాలకు పోతుంది. అటువంటప్పుడు అభివృద్ధి జరిగే అవకాశం ఎక్కడ ఉంటుంది. అభివృద్ధి సంక్షేమానికి తారతమ్యం లేకుండా పోతూఉంది. ప్రజలు గతంలో సమిష్టి ప్రయోజనాల కోసం నాయకులను డిమాండ్ చేసేవారు. అది కాలక్రమేణ వ్యక్తిగత ప్రయోజనాలవైపు మరలిపోయింది. దీనిని గ్రహించిన నాయకులు అదే దిశగా ప్రయాణం చేసి ప్రజలను వ్యక్తిగతంగా సంతృప్తిపరచడంలో తలమునకలవుతున్నారు. అయితే ఇవన్నీ ఉపశమనాలు తప్ప శాశ్వత పరిష్కారం కాదని నాయకులకు తెలుసు.శాశ్వత పరిష్కారానికి దీర్ఘకాలిక లక్ష్యాలు ఉండాలి. అవి లేకపోతే ఎప్పటికి పేదరికం అంతం కాదు. అయితే ఆర్థిక అసమానతలు అసాధారణంగా పెరుగుతున్న మన ఎగుడు దిగుడు సమాజంలో అట్టడుగు నుంచే బడుగు, బలహీనవర్గాలను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే. పైగా, మనది సంక్షేమ రాజ్యమని రాజ్యాంగంలో రాసుకున్నాం. అభివృద్ధిలో వారినీ భాగస్వాముల్ని చేసేలా సమ్మిళిత ప్రగతి అవసరం. అందుకై చేపట్టే



సంక్షేమ కార్యక్రమాల పట్ల ఎవరికీ అభ్యంతరం ఉండదు. కానీ, ఆ ముసుగులో యోగ్యతలు. అర్హతలలో నిమిత్తం లేకుండా అమలు చేసేపథకాలు అమలు ఎప్పటికీ సమర్థనీయం కాదు. సమిష్టి ప్రయోజనాలకోసం చేపట్టే ఉచిత పథకాలు అన్నీ ఉత్పాదకమైనవిగానే భావించాలి. ఎందుకంటే ఉచితవైద్యం,ఉచిత విద్యా ఇలాంటివి ఉత్పాదకతనుమెరుగు పరుస్తాయి. ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా నిత్యావసర వస్తువులు అందించడం, మధ్యాహ్నం భోజన పథకం,అంగన్ వాడీల ద్వారా పిల్లలకు మహిళలకు పోషకాహారాన్ని అందించడం. ఏ ఆధారం లేని వృద్ధులకు వితంతువులకు వికలాంగులకు ఇచ్చే పెన్షన్ రైతుబంధు, రైతుభరోసా వంటి పథకాలు వలన ఎన్నో సత్ఫలితాలు వస్తున్నాయి. ఇటువంటి వాటిని లక్ష్యం నెరవేరే వరకూ ఎప్పటికీ కొనసాగించాలి. దీనికి ఎవరూ అభ్యంతరం చెప్పరు. ఆంధ్రప్రదేశ్‌లో నాడు నేడు పథకం ఉంది. అది సామాజిక ప్రయోజనం మెరుగు పరిచే విధంగా ప్రభుత్వ స్కూళ్లలో మెరుగైన సౌకర్యాలు కల్పించారు.ఇటువంటి వ్యయాన్ని సమర్థించాలి. అదే మీరు ఒక కులానికి చెందినవారు మీ వయసు ఇంత దాటితే నగదు బదిలీ చేస్తాం అనే పథకాలు వ్యక్తిగత ప్రయోజనాలు తప్ప సామాజిక సంక్షేమాన్ని పెంచవు. అయితే దీనికి భిన్నంగా మా ప్రభుత్వం, అధికారంలోనికి వస్తే కలర్ టీవీ ఇస్తాం, మిక్సీ ఇస్తాం,మొబైల్ ఫోన్ ఇస్తాం, గ్రైండర్ ఇస్తాం స్కూటీ ఇస్తాం, బంగారం ఇస్తాం అంటూ కొన్నిప్రభుత్వాలు ప్రకటిస్తున్నాయి. వినోదం, విలాసాలను ఉచితంగా ఇవ్వడం సంక్షేమం అవుతుందా? మతపరమైన యాత్రలకు ఉచిత రవాణా సౌకర్యం కల్పించడం, వివాహాలకు బహుమతి అందించడం వంటి వాటిని సంక్షేమ కార్యక్రమాలు అనవచ్చా? దీనికి పోటీగా రాజకీయ పక్షాలు ఈతరహా మరిన్ని తాయిలాలు ప్రకటించుకుంటూపోతే నిధులు ఎక్కడ నుంచి వస్తాయి అనే ఆలోచనే ప్రభుత్వాలకు స్ఫురించడం లేదు. దీనితోపాటు ఎవరికోసం సంక్షేమ కార్యక్రమాలు రూపకల్పన చేసి నిధులు ఖర్చుచేస్తే ఆ వర్గప్రయోజనాలు మెరుగవ్వాలి. దీనితో పాటు సంక్షేమం పొందేవారిలో దాదాపు 30 శాతం శ్రీమంతులు ఉన్నారు. ఇది కూడా ప్రభుత్వాలకు తెలియంది కాదు.పేదప్రజలకు చెందాల్సిన సంక్షేమ నిధులు శ్రీమంతులకు కట్టబెట్టి సమాజంలో మరింత ఆదాయ అసమానతల పెంపుకు ప్రభుత్వాలు సహకరిస్తున్నాయి. ఏది సంక్షేమ కార్యక్రమం ఏదికాదు అనే తేడా కూడా గుర్తించలేనంత స్థితిలో నేడు ప్రభుత్వాలు నడుస్తున్నాయి. పేదలకు అందించే ఉచిత పథకాలను విమర్శించేవారు పేదలకు అందించే ప్రయోజనాల గురించి మాట్లాడటం లేదు.ఒకవ్యవస్థ ద్వారా పేదలకు ఇచ్చే కొద్దిపాటి మొత్తాలను ఉచితాలుఅంటున్నారు. కానీ తక్కువ పన్నురేట్లు మినహాయిపు పేరుతో నిత్యం ధనవంతులు పొందుతున్న ఉచితాలను మాత్రం ప్రోత్సాహకాలు అంటున్నారు. ఇదెక్కడి న్యాయం అంటూ సామాజిక వేత్తలు ప్రశ్నిస్తున్నారు.ప్రజల జీవన ప్రమాణాలు పెంపుదల సామాజిక అభివృద్ధి సాధన కోసం ప్రభుత్వాలు దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని పథకాలు ఎప్పటికి కొసాగించాలి. అయితే ప్రజాకర్షణ కోసం సర్కారు ఖజానాని దివాలా తీయించే ఉచిత తాయిలాల ప్రకటన ఏమాత్రం సమర్థనీయం కాదు. అధికారమే పరమావధి ఓటు బ్యాంకు రాజకీయాలలో ఉచిత పథకాలు నగదు బదిలీ వంటివి చేస్తూ ఇది కూడా సంక్షేమమే అంటూ ఆర్థిక క్రమశిక్షణ గతి తప్పించటాన్ని ఎవరూ క్షమించకూడదు. సంక్షేమ పథకాల ముసుగులో రాయితీలు, ఉచితాలు, ఇతర తాయిలాలతో ప్రలోభపెట్టి రాజకీయ పబ్బంగడుపుకునే రాజకీయ పక్షాలకు ఓటర్లు చెక్‌పెట్టాల్సిన అవసరం ఉంది. చాలా సందర్భాలలో ప్రభుత్వాలు ప్రకటించిన ఉచిత పథకాలు పొందే లబ్ధిదారులు సైతం ముక్కున వేలేసుకుని ఆశ్చర్యపోతున్నారు. ఈ డబ్బుఎక్కడ నుంచి తీసుకువస్తారని ప్రభుత్వాలకు ఆ మాత్రం స్పృహ లేదు. ఏది ఏమైతేనే అధికారం కావాలి. నిధులు కొరత అయితే కొత్త పన్నులు వేస్తారు.అదీ సాధ్యం కాకపోతే రుణాలు చేస్తారు.ఏది ఏమైనా చిట్టచివరకు ప్రజల తాట వలిచి పరోక్ష పన్నులు రూపంలో వసూలు చేస్తారు. అనే సత్యాన్ని సాధారణ పౌరుడు గుర్తించలేకపోతున్నాడు. దురదృష్టం ఏమిటంటే నేడు దేశంలో రాష్ట్ర ప్రభుత్వాలకు వచ్చే ఆదాయం మొత్తం జీతాలు, పెన్షన్లు, వడ్డీలు చెల్లించడానికి సరిపోవడం లేదు. కేంద్రం నుంచి ఆదాయం, కొత్త అప్పుల ద్వారా ఉచితాల సంతర్పణ చేసుకుంటూ పోతూ భావితరాల వారి ప్రయోజనాలను తాకట్టు పెట్టే అధికారం మనకు ఎక్కడిది? ఈ సమస్య పరిష్కారానికి ప్రభుత్వాలు రాజ్యాంగ చట్టబద్ధ సంస్థలు ఒక్కటే కాదు ప్రజలలో కూడా చైతన్యం రావాలి.ఆనాడే సంస్కరణలు విజయవంతం అవుతాయి.పని చేయని వాడికీ, పనిచేసేవాడికీ కూడా ప్రభుత్వమే అన్నీ సమకూరిస్తే చివరికి పనిచేసేవాడు కూడా పని చేయడం మానేస్తాడు. వ్యవస్థ ఛిన్నాభిన్నం అవుతుంది. ●

ఒకసారి కూడా నువ్వు కార్యాచరణకు పూనుకోకుండా లక్షలసార్లు ఆలోచించడం వల్ల ప్రయోజనం ఉండదు.



గురునానక్

పనిని ఎందుకు తప్పుగా చేశారో తెలియచేయడానికి పట్టేకాలం కంటే ఆ పనిని సరిగ్గా చేయడానికి తక్కువ సమయం పడుతుంది.



లాంగ్‌ఫెలో

# ప్రపంచానికి మరో హెచ్చరిక మాస్కో ఉగ్రదాడి

**జి.కృష్ణమూర్తి**

కొద్ది రోజులుగా అడపాదడపా దాడులకు తెగబడ్డ ఉగ్రవాదులు తాజాగా రష్యా రాజధాని మాస్కో దాడితో తాము మునుపటిలా బలంగానే ఉన్నామని నిరూపించుకున్నారు. ఈ దాడి ప్రపంచ దేశాలకు మరో హెచ్చరికగా మారింది. సిరియా, పాకిస్థాన్ వంటి దేశాల్లో విచ్చలవిడిగా పురుడుపోసుకుని లోకంపై పడ్డ ముష్కరులు, అనేక దేశాల ముందస్తు చర్యలు, దాడుల ఫలితంగా ఒకింత మిన్నకుండిపోయారని చెప్పొచ్చు. తాజా కాల్పులతో మళ్లీ పుంజుకున్నట్లు లెక్కవేసుకోవాలి. మాస్కోలోని క్రాకస్ సిటీ కన్సర్ట్‌హాల్‌లో మొన్న జరిగిన ప్రముఖ రష్యన్ రాక్‌బ్యాండ్ పిక్‌నిక్ సంగీత విభావరి కార్యక్రమంలో చాలా మంది సంగీత ప్రియులు భారీగానే వచ్చారు. ముందస్తు ప్రణాళికతో ఏకంగా ఆ హాల్లోకి ప్రవేశించిన ముష్కరులు విచ్చలవిడిగా కాల్పులకు పాల్పడ్డారు. దొరికిన వారిని దొరికినట్టుగా కాల్చి పారేశారు. బాంబులు విసిరి మరింత బీభత్సం సృష్టించారు. ఏం జరుగుతుందో తెలుసుకునే లోపే ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. హాల్ అంతా రక్తసిక్తమైంది. ఇప్పటివరకు 133 మంది అసువులు బాశారు. ఈ సంఖ్య పెరిగే అవకాశం ఉంది. ఎంతో మంది క్షతగాత్రులయ్యారు. ఈ ఘటనకుతామే కారకులమని ఇస్లామిక్ స్టేట్ ఆఫ్ ఇరాక్ అండ్‌సిరియా ఉగ్రవాద సంస్థ ప్రకటించుకుంది. మాస్కోలో ఉగ్రదాడిపై అమెరికా స్పందిస్తూ ఉగ్రదాడులు జరిగే అవకాశం ఉందని నెల రోజుల క్రితమే రష్యాను హెచ్చరించినట్లు తెలిపింది. కాన్సర్ట్‌లు, ప్రజలు ఎక్కువగా గుమిగూడే ప్రదేశాలను



లక్ష్యంగా చేసుకొని ఈ దాడులు జరగొచ్చని నిఘా వర్గాలు హెచ్చరించినట్లు పేర్కొంది. ఈ సమాచారాన్ని వాషింగ్టన్ వెంటనే రష్యా అధికారులకు అందించినట్లు తెలిపారు. అమెరికా, రష్యా ఇరు దేశాల నడుమ ఉన్న స్పర్థలు కారణంగా ఆ హెచ్చరికలను రష్యా పెడచెవిన పెట్టిందని, రష్యా దృష్టంతా ఉక్రెయిన్‌పై ఉండడమూ ఒక కారణంగా నిపుణులు వాదిస్తున్నారు. ఇదిలా ఉండగా, ఉగ్రదాడిలో ఉక్రెయిన్ల పాత్ర ఉందని, ఇప్పటికే 11 మందిని అరెస్ట్ చేశామని పేర్కొంది. వీరిలో నలుగురు ఉగ్రవాదులు ఉన్నారని తెలిపింది. కాగా ఐసిస్ 199లో జమాత్ అల్ -తాహిద్ వల్-జిహాద్ పేరుతో ఆవిర్భవించింది. 2003లో అమెరికా నేతృత్వంలోని పాశ్చాత్య దేశాల సేనలు ఇరాక్‌పై దురాక్రమణకు పాల్పడడంతో మరో తీవ్రవాద సంస్థ అల్ ఖైదాతో చేతులు కలిపింది.అప్పటినుంచి ఇరాక్ అంతటా తమ కార్యకలాపాలను విస్తరించి బీభత్సం సృష్టించింది. తమ కార్యకలాపాలను ఇతర దేశాలకు విస్తరింపచేసి, ప్రపంచాన్ని వణికించింది. భారతదేశంలో పఠాన్ కోట, ఉరితోపాటు పారిస్, ఇస్తాంబుల్, ఢాకా, బాగ్దాద్, సౌదీ అరేబియా ఇలా అనేక దేశాలపై ఉగ్రపంజా విసిరింది. భారత దేశంలో 2014 డిసెంబరు 16 ఈ సంస్థను నిషేధించారు. వివిధ దేశాలకు చెందిన సైన్యాల దాడుల వల్ల 2017 జులై నాటికి ఐఎస్ ఇరాన్‌లోని అతిపెద్ద నగరమైన మోసుల్‌పై పట్టును కోల్పోయింది. ఈ ఓటమి తర్వాత సంస్థ మిగిలిన దేశాల్లో కూడా క్రమేపీ ఉనికిని కోల్పోయింది. 2017 నవంబర్ నాటికి దాదాపుగా కనుమరుగైందనే చెప్పాలి. తాజా సంఘటనతో మళ్లీ కోరలు సాచింది. ●

# ప్రజావాక్కు



## ప్రజల సమస్యలే ముఖ్యం

ఏపార్టీ వచ్చినా ప్రజలఅభివృద్ధే ధ్యేయంగా పనిచేయాలి. పార్టీలు వ్యక్తిగతం వేరు, ప్రజల సంక్షేమం వేరు. చదివే శక్తిఉన్నా డబ్బు లేక కొందరుచదవలేరు. వ్యాధి ముదురుతున్నా, డబ్బులు లేకచికిత్స లేక మరణిస్తున్నవారెందరో. అలాగే నిరుద్యోగం, పేదరికం, వ్యాధులు, నిరక్షరాస్యత ఇలా సవాలక్ష సమస్యలపై పోరు సాగించాలి. ప్రజలను కులాల వారీగా విభజించి, పాలించడం అన్యాయం. ప్రజలకు ఉన్నవాడు,లేనివాడు పేరున విభజించి, ఉన్నవాడికి సహాయ నిరాకరణ, లేనివాడికి సహాయం ఇలా చేస్తే భారతావని ఇప్పటికే అభివృద్ధి చెందేది. పాలకులు పాత విధానాలు వీడి కొత్త విధానాలతో పాలన చేయాలి.

-ఎన్.మధుపాళి, విశాఖజిల్లా

## ఓటు మార్పుకు కొలమానం

దేశవ్యాప్తంగాఎన్నికలు జరుగుతున్నప్రాంతాల్లోఓటు హక్కు కలిగి ఉన్న వాళ్లలో ఎక్కడో తప్ప 70శాతానికి మించి ఓట్లు పోలవడం లేదు. చాలా చోట్ల 50 నుండి 60శాతానికి ఆగిపోతోంది.ఇది ప్రజాస్వామ్యదేశంలో ఓడి గెలుస్తున్నవాళ్లకు గెలిచి ఓడుతున్నవాళ్లకు తేడా లేకుండాపోవడమే.ఇక ఓటు వేసిన70శాతం మందిలోనే రాజకీయ నాయకులే మాట్లాడుకుంటున్నట్లుగా దొంగఓట్ల పోలింగ్ కూడా జరిగితే మరి అసలు ఓట్ల శాతం ఎంత? 60 శాతానికి మించి ఓటింగ్ లేకపోతే ఎన్నుకున్న నాయకుడు అధికారంలోకి రావాలని ఎంతమంది కోరుకున్నట్లు? అతి కొద్ది మెజార్టీతో ఓడిపోతున్న నాయకునిపై విశ్వాసం లేనట్లేనా?

-జి. వేణుగోపాల్, హైదరాబాద్

## ఆన్‌లైన్ గేమ్స్‌తో జాగ్రత్త

ఈమధ్యకాలంలో మీడియాలో వచ్చిన ఓ వార్త తీవ్ర ఆందోళన కలిగించేలాఉంది.అదేమిటంటే ఒక వ్యక్తి కింగ్ 567అనే ఆన్‌లైన్ గేమ్‌ను డౌన్‌లోడ్ చేసుకొని మరీ ఆడి తమ తల్లి దండ్రులు తన ఖాతాలోకి బదలీ చేసిన 95 లక్షల రూపాయల నుపోగొట్టుకున్న తీరునుచూస్తుంటే ఈ సమాజంలోని యువత ఎలాచెడు,వక్రమార్గంలో పయనిస్తున్నారో ఇట్టే ఊహించుకోవచ్చు.ఈ సంఘటనకు కేవలం ఆ ఒక్కడినే బాధ్యున్ని చేయలేం.దీనికితమ పిల్లల అలవాటును పసిగట్టలేక బాధ్యతరాహిత్యంతో వ్యవహరించిన వారి తల్లి దండ్రుల తప్పిదం .

-ఎన్.నాగరాజు, కరీంనగర్‌జిల్లా

## ఉచిత విద్య,వైద్యమే మేలు

నేటిరాజకీయ నేతలు ఉచితమంత్రం జపిస్తున్నాయి. ప్రజలను బద్ధకస్తులుగా తయారుచేస్తున్నారు.అందరూ ఒకేలాగ ఉండరు. వారికి తెలిసిన విద్యతో బతకాలి.ఉచిత ప్రయాణం, ఉచిత భోజనం ఇలాంటి ఉచితంఇస్తే ఎవ్వరూ కష్టపడి పనిచేయరు. అలా పనిచేయని దేశాల అభివృద్ధి కుంటుపడుతుంది. బాగా చదువుకున్న యువతీయువకులకు పోటీ పరీక్షలు నిర్వహించి ఉద్యోగాలుఇవ్వాలి.అలాగే మిగతావాళ్లకి స్వయంఉపాధి కల్పించాలి.వారికి ఐదులక్షల వరకూ వడ్డీలేని రుణంఇవ్వాలి. సబ్సిడీ 50శాతం ఇవ్వాలి. అలాగే వ్యవసాయదారులకు పది లక్షల వరకు వడ్డీలేని రుణాలు, 30శాతం సబ్సిడీ ఇవ్వాలి. పేద విద్యార్థులకు ఉచితవిద్య, పేదరోగులకు ఉచిత వైద్యం ఇవ్వాలి. ఆదాయం ఉన్నవాళ్ల ప్రభుత్వ పథకాలు వదులుకోవాలి.

-ఇ.సుందర్‌రావు, యాదాద్రిజిల్లా

## ప్రశ్నించేహక్కు ఉండాలి

ఓటుహక్కు వినియోగించుకుని కోరుకున్నప్రభుత్వాన్ని ఏర్పరుచుకున్న ప్రజల కోర్కెలుతీర్చని ప్రభుత్వాలే ప్రశ్నార్థకంగా మారుతున్నాయి. ఏవర్గమైనా తమ హక్కులకు, తమ ఉనికికి భంగం కలుగుతున్నప్పుడు దానికోసంపోరాడడం, ఉద్య మాలు చేయడం సహజమే. సహేతుకమే.అలాచేయకపోయి ఉంటే నేటికివిదేశీ పాలనలోవారి దాస్యశృంఖలాలలోనే మగ్గుతుండే వాళ్లం. స్వాతంత్ర్య సమరయోధులెందరో అహింసాయుత పోరాటాలతో అనుకున్నది సాధించబట్టే నేడుస్వాతంత్ర వాయువులు పీల్చగలుగుతు న్నారు.ప్రశ్నలకుసమా ధానం దొరకని రోజున అదే పోరాటంగా మారుతుంది.

-బి. సుబ్బిరాయుడు, నల్గొండజిల్లా

## ప్రజల్లో మార్పు రావాలి


కాలం వేగంగా విస్తరిస్తోంది. కాలంతోపాటు సమాజమూ మారుతోంది. అలాగే అన్ని రంగాల్లో మార్పులు, చేర్పులు వస్తాయి.ఇంగ్లీషు మీడియం చదువులు, కులాంతర, మతాంతర వివాహాలు,దేశీయ,విదేశీ వివాహాలు, ఇతర దేశాలకు వలసవెళ్లడం,మనుషులు మిగతావారి గురించిపట్టించుకోకపోవడం ఇలాంటివి సహజం. అయితే జీవితం యాంత్రికం అవ్వకుండా చూసుకోవాలి. ప్రజల్లో మార్పు రావాలి.అందరు కలిసి చేసుకునే పండుగల్లో పాల్గొనడం ద్వారా ప్రజల్లో ప్రేమాభిమానాలు పెరుగుతాయి. కుటుంబాల్లో మార్పు వచ్చినప్పుడు పిల్లల్లో విలువలపట్ల ప్రాధాన్యత పెరుగుతుంది.

-వి.కనకమ్మ, విశాఖపట్నం

# 'ఇసి' స్వతంత్ర ప్రతిపత్తితో వ్యవహరించగలదా?

**డాక్టర్. కోలాహలం రామ్ కిషోర్**

ఎన్నికల తేదీ ప్రకటించేకంటే ముందే ఎన్నికల కమిషన్ అధికారి అరుణ్ గోయిల్ హఠాత్తుగా వ్యక్తిగత కారణాలతో రాజీనామా చేయడం అందర్నీ ఆశ్చర్యానికి గురి చేసింది. అంతకు మునుపే ఒక కమిషనర్ పదవీ కాలం పూర్తి అయినందున పోస్ట్ వేకెంటుగా ఉంది. ప్రస్తుతం ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ మాత్రమే పదవిలో మిగిలారు. ఆయన ఒక్కరే రాబోయే లోకసభ ఎన్నికలను నిర్వహిస్తారా అన్న మీమాంస తలెత్తిన సమయంలో ప్రధాన మంత్రి ఇద్దరు ఎన్నికల కమిషనర్ల నియామకం ప్రక్రియను సజావుగా పూర్తి చేశారు. సుఖ్బీర్ సింగ్ సంధు, (ఉత్తర ప్రదేశ్),జ్ఞానేశ్వర్ కుమార్ (కేరళ) ఎన్నికల కమిషనర్‌గా వ్యవహరిస్తారు. కేవలం ప్రధాన మంత్రి మోడీ మాట మాత్రమే చెల్లుబాటు అయ్యేరీతిలో ఈ నియామకాలు జరిగిపోయాయి. ఇంతకు ముందు ఎన్నికల కమిషనర్‌ను నియమించే కమిటీలో ప్రధానమంత్రితో పాటు లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సభ్యులుగా ఉండేవారు. కానీ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి ఈ కమిటీలో స్థానం ఉండటం కేంద్రానికి ఇష్టం లేదు.అందుకే, గత మార్చిలో సుప్రీంకోర్టు నిర్దేశించిన సుప్రీంకోర్టు మాట చెల్లకుండా చేయడానికి కేంద్రప్రభుత్వం హడావుడిగా ఎన్నికల కమిషనర్ల నియామక విధివిధానాల చట్టాన్ని మార్చివేసింది. అంతేకాకుండా ఆ కమిటీలో సుప్రీం కోర్టుప్రధాన న్యాయమూర్తికి స్థానం లేకుండా చేసింది. కొత్త కమిటీలో ప్రధానమంత్రి, ఆయన మంత్రివర్గ సభ్యుడు ఒక ప్రతిపక్ష నాయకుడు మాత్రమే సభ్యులుగా ఉంటారు. అయితేసుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తిగా స్థానం లేకుండా చట్టం తీసుకురావడానికి సవాల్ చేస్తూ ప్రజాస్వామ్యం సంస్కరణ సంఘం (ఏడీఆర్), కాంగ్రెస్ నాయకురాలు జయ ఠాగూర్ కూడా సుప్రీం కోర్టులో గతంలోనే పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ జరగవలసిన సమయంలో అర్జెంట్‌గా కేంద్రం ఇద్దరు ఎన్నికల కమషనర్ల నియమాకాన్ని హడావుడిగా పూర్తి చేసింది. ఈ కమిటీలో సభ్యుడైన లోక్‌సభ కాంగ్రెస్ పక్ష నాయకుడు అధీర్ రంజన్ కొత్త చట్టం తీసుకురావడం వ్యతిరేకించారు. అంతేకాకుండా ఈ నియామక పద్ధతిమీద కూడా అభ్యంతరాలు లేవనెత్తుతూ ఒకఅసమ్మతి పత్రాన్ని సమర్పించారు. అయితే ఈ అసమ్మతి పత్రాన్ని ఖాతరు చేసేవారెవరు? అసమతి తెలియజేశాను. అన్న ఆత్మసంతృప్తి మాత్రమే ఆ ప్రతిపక్ష నాయకుడికి దక్కింది. ఈ ముగ్గురు సభ్యులలో ఇద్దరు ప్రభుత్వానికి చెందినవారే కనుక ఎన్నికల కమిషనర్ల నియామక కమిటీలో ఇక అసమ్మతికి, భిన్నాప్రాభిప్రాయానికి తావుండే అవకాశం లేదు.



కనుక మోడీ మాటే అంతటా అన్నివేళలా చెల్లుబాటు అవుతుంది. ఈ ఎన్నికల కమిషనర్ల నియామక కమిటీ సమావేశం అయింది. దీనికి అనుసరించిన తీరు అందులో ప్రస్తావనకు వచ్చిన పేర్లు కూడా అంతా ఒక పథకం ప్రకారమే గుట్టుగా జరిగిపోయినట్లు స్పష్టంగా కనపడుతుంది. అధీర్ రంజన్ ఛౌదరి ఢిల్లీకి చేరుకున్నారు. ఆయనకు మధ్యాహ్న సమావేశం ఉంటుందని సమాచారం అందించారు. ఆయనకు 212 మంది పేర్లతో కూడిన ఒక జాబితాను పంపించారు. అంత తక్కువ సమయంలో పొడవైన జాబితా పరిశీలించిన ఒక అభిప్రాయం చెప్పడం కష్టం, లేదా అభ్యంతరాలుచెప్పే అవకాశం ఉండదు కనుక, ఈ జాబితాను షార్ట్ లిస్ట్ చేసిన జాబితా పంపాలని కోరితే సరిగ్గా సమావేశం జరగటానికి కొద్దిగా ముందు ఆరుగురుపేర్లతో ఒక లిస్ట్ పంపించారు. ఈ కమిటీ సభ్యుడైన ప్రతిపక్ష నాయకుడి మాటలకు ఎట్టి పరిస్థితిలో విలువ ఇవ్వకూడదన్న ఉద్దేశంలోనే ప్రభుత్వం ఇలా లాంఛనచర్యతో ఉదాసీనంగా వ్యవహరించింది. ప్రభుత్వం అనుకున్నట్టే నియామకాలు కూడా జరిగిపోయాయి. రాజ్యాంగ ప్రకారం ఎన్నికల కమిషన్ సర్వ స్వతంత్రప్రతిపత్తి కలిగిన సంస్థ, ఎన్నికల కమిషనర్ ప్రధాని అధికారిని మరో ఇద్దరు కమీషనర్లను ప్రభుత్వం సలహామేరకు రాష్ట్రపతి నియమిస్తారు.నియమాకాలు ప్రభుత్వం ద్వారానే జరుగుతాయి. అందులో ఎవరికీ, ఏలాంటి అభ్యంతరాలు లేవు. కానీ, ఎవరిని నియమిస్తున్నారు. ఈ నియామక ప్రక్రియ సజావుగా చట్టానికి లోబడే ఉందా? లేదా అనేది సమస్య అయితే ఎటుతిరిగి చివరకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మాటే చెల్లుబాటు అవుతుంది. ఎన్నికల సంఘంలో సభ్యులుగా ఎవరైతేనేమి అన్న అహంకార ధోరణి ప్రస్ఫుటంగా కనిపిస్తుంది. అలాగే తన మాటలకు తిరుగుండదని కాబోలు సిబిఐ విజిలెన్స్ కమిషన్ కన్నా ఎక్కువ స్వతంత్ర పత్తితో మెలగవలసిన వ్యవస్థ ఎన్నికల కమిషన్. కేంద్ర దర్యాప్తు సంస్థలు ఏలాగు మోడీ గుప్పెటలోనే ఉన్నాయి.అనే విషయం ప్రతిరోజూ సర్వత్రా వినపడేవిషయమే.భారతరాజ్యాంగం ఎన్నికల కమిషర్‌కు ఒక విశేషమైన ప్రత్యేక ప్రతిపత్తి స్థానాన్ని కల్పించి, ఆ కమిషన్ వ్యవహారంలో ప్రభుత్వం జోక్యం చేసుకోవడానికి వీలుండదు.ఇలాంటి వెసులుబాటు ఉంటేనే, కానీ మన ప్రజాస్వామ్యానికి గుండెకాయవంటి ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగదు.కానీ ఎన్నికల ప్రక్రియ అంతా తన ఇష్టానుసారమే జరగాలన్నది మోడీ పంతమైనప్పుడు రాజ్యాంగాన్ని మాత్రం ఆయన ఎలా ఖాతర్ చేస్తారు? 2019 ఎన్నికల్లో మోడీ,అమిత్‌షా ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించారన్న ఫిర్యాదువస్తే అప్పటి ఎన్నికల కమిషనర్ అధిపతి 'లవాస' ఏదో చర్య తీసుకోవాలన్న ఆలోచన చేస్తే ఆయన కుటుంబంపై సీబీఐ లాంటి సంస్థలను ఉపయోగించారు. ఆయన ఒత్తిడులను తట్టుకోలేక విధిలేని పరిస్థితుల్లో తన పదవులకీ రాజీనామా చేసి పోయేదాకా కేంద్ర ప్రభుత్వం ఒత్తిడిలు తెచ్చింది. ●

## ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# బరేలీ, అమేథీ అభ్యర్థులపైనే ఆసక్తి



## యుపిలో కాంగ్రెస్ కసరత్తులు

**లక్నో, మార్చి 28:** లోక్‌సభ ఎన్నికలకు షెడ్యూల్ విడుదలైంది. ఏడు దశల్లో ఎన్నికలు జరుగనుండగా.. తొలిదశ నామినేషన్ ప్రక్రియ పూర్తయ్యింది. రెండో విడత ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదలైంది. కాంగ్రెస్ కంచుకోటగా భావిస్తున్న రాయ్‌బరేలి, అమేథీ లోక్‌సభ స్థానాలకు అభ్యర్థులను ఇంకా ప్రకటించలేదు.లోక్‌సభ ఎన్నికలకు షెడ్యూల్ విడులైంది. ఏడు దశల్లో ఎన్నికలు జరుగనుండగా..తొలిదశ నామినేషన్ ప్రక్రియ పూర్తయ్యింది. రెండో విడత ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదలైంది. కాంగ్రెస్ కంచుకోటగా భావిస్తున్న రాయ్‌బరేలి, అమేథీ లోక్‌సభ స్థానాలకు అభ్యర్థులను ఇంకా కాంగ్రెస్ ప్రకటించలేదు. యూపీ నుంచి నలుగురు అభ్యర్థులను ప్రకటించినా.. ఈ జాబితాలోనూ రాయ్‌బరేలీ, ఆమేథీ నుంచి అభ్యర్థులను ప్రకటించకపోవడంతో కార్యాకర్తలు నిరాశను వ్యక్తం చేస్తున్నారు. పార్టీ నేతలు వేచి చూసి ధోరణిని కొనసాగిస్తున్నారు. ఆమేథీ, రాయ్‌బరేలీ ప్రాంతాలకు చెందిన నేతలు ప్రియాంక గాంధీతోపాటు ఇతర సీనియర్ నేతలతో సమావేశమై గాంధీ కుటుంబానికి చెందిన వ్యక్తి అభ్యర్థిత్వంపై చర్చించారు. అదే సమయంలో భారత్ కూటమి అభ్యర్థిగా వరుణ్ గాంధీని అమేథీ నుంచి పోటీ చేయించనున్నట్లు ఉహాగానాలున్నాయి ఫిలిభిత్ నామినేషన్ ప్రక్రియ పూర్తయిన తర్వాత వరుణ్ అభ్యర్థిగా బరిలోకి దిగే అవకాశాలు కనిపిస్తున్నాయి.

లోక్‌సభ ఎన్నికలకు సంబంధించి ఎన్నికలకు సంబంధించి 8వ జాబితాకు ముందు కాంగ్రెస్ అగ్రనాయకత్వం చాలా మేధోమథనం చేసింది. కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటీ సమా వేశంలో ఉత్తరప్రదేశ్, గోవా,బీహార్, జార్ఖండ్, తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాలలో లోక్‌సభ స్థానాలకు అభ్యర్థుల పేర్లపై కూలంకషంగా చర్చించారు. సమావేశంలో 40 మంది పేర్లు చర్చకు వచ్చాయి. ఈభేటీలో కూడా అమేథీ, రాయబరేలీ స్థానాలపై చర్చ జరగలేదని చెబుతున్నాయి. పార్టీ కేంద్ర ఎన్నికల కమిటీ తదుపరి, సమావేశం 31న జరగనుంది. ఇదిలా ఉండగా.. కాంగ్రెస్ తన స్టార్ కంపెయినర్ల పేర్లను ప్రకటించింది. ఇందులో పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే,మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ, మధ్యప్రదేశ్ స్టార్ క్యాంపెయిర్ల జాబితాలోన మాజీ ముఖ్యమంత్రులు. కమల్‌నాథ్, దిగ్విజయ్‌సింగ్ పేర్లు ఉన్నాయి. బిజెపి నుంచి స్మృతి ఇరానీ పేరు ఖరారు చేసింది. కీన రాయబరేలీ నుంచి కార్డులను తెరవలేదు.

కుమార్ విశ్వాస్‌తో సహా మరి కొందరు నేతలపేర్లపై ఉహానాగాలు కొనసాగుతు న్నాయి. ఉత్తర ప్రదేశ్‌లో 17 సీట్లు వచ్చాయి. గతవారం తొమ్మిది స్థానాలకు అభ్యర్థులను ప్రకటించారు. అయితే రాయబరేలీతోపాటు మధురలో ఎవరిని దింపుతారనే ఉత్కంఠ నెలకొంది. సీనియర్ ఎస్పీనేత ఎంపీ రేవతి రమణ్‌సింగ్ కుమారుడు రమణ్‌సింగ్‌ను బరిలోకి దింపేందుకుసన్నాహాలు జరుగుతున్నాయని విశ్వసనీయ సమాచారం. ఆయన కాంగ్రెస్ సభ్యత్వం తీసుకోనున్నట్లు ప్రచారం జరుగుతోంది.



## ఆరుసార్లు గెలిచి బిజెపిలో చేరిన బిజెడి ఎంపి

**కటక్, మార్చి 28:** ఆరుపర్యాయాలు ఎంపిగా గెలిచిన భర్తృహరి మహతాబ్ ఈసారి బిజెపిలో చేరారు. బిజుజనతాదళ్‌లో ఎదురులేని నేతగా ఎదిగిన మహతాబ్ తాజాగా బిజెపిలో చేరాలని నిర్ణయించుకున్నారు. కీలకమైన నేతల సమక్షంలో 67 ఏళ్ల మెహతాబ్ బిజెపి కండువా కప్పుకున్నారు. 2019 సాధారణ ఎన్నికల్లో మహతాబ్ కటక్ లోక్‌సభ స్థానాన్ని గెలిచారు. తన సమీపప్రత్యర్థి బిజెపి ప్రకాష్‌మిశ్రాపై భారీ మెజార్టీతో ఆయన గెలుపొందారు.మొదటిసారి లోక్‌సభకు కటక్‌నుంచే 1998లో ఎన్నికయ్యారు. తర్వాత 1999, 2004, 2009, 2014 ఎన్నికల్లో ఏకధాటిగా గెలుస్తూ వచ్చారు. బిజెడితరపున 2019లో కూడా ఆయన పోటీ చేసి గెలిచారు. ఆయనకు ఎంపిగా నిరాఘాటంగా గెలిచినందుకుగాను సంసద్‌రత్న పురస్కారం కూడా లభించింది. 2017నుంచి 2020 వరకూ వరుసగా ఆయన పనితీరుకు, పార్లమెంట్‌లో జరిగిన చర్చలపైనా ఆయనకు ఈ పురస్కారం లభించింది. అవినీతి, సంక్షేమ విధానాలపై పనిచేసిన పార్టీ ఇటీవల గాడి తప్పిందని ఆయన ఆరోపించారు. ఇటీవలి కాలంలో బిజెడినుంచి బిజెపిలోకి దూకుతున్న నాయకులు సంఖ్య ఎక్కువ ఉంది. వీరిలో బిజెడి నిర్వహణ కార్యదర్శి పిపిదాస్ సమీపబంధువు, ఒడియానటుడు అరిందమ్‌రాయ్‌కూడా బిజెపిలో చేరారు. సీనియర్ గిరిజన నాయకుడు మాజీ మంత్రి బలభద్ర మాఝీ మాట్లాడుతూ తనను గడచిన ఐదేళ్లుగా పూర్తిగా నిర్లక్ష్యంచేసారని ఆరోపించారు. ఒడిశాలో 21 పార్లమెంటు నియోజకవర్గాలున్నాయి.

2019 ఎన్నికల్లో బిజెడి 12 స్థానాలు గెలిచింది. బిజెపి ఎనిమిదిస్థానాలు గెలుచుకోగా కాంగ్రెస్ కేవలం ఒకే ఒక్కస్థానం గెలిచింది. ఇక అసెంబ్లీఎన్నికలపరంగా బిజెడి మొత్తం 147 స్థానాల్లో 113 గెలిచింది. బిజెపి రెండోస్థానంలో నిలిచి 23స్థానాలు గెలిచింది. మూడోస్థానంలో ఉన్న కాంగ్రెస్ తొమ్మిది స్థానాలుమాత్రమే గెలుచుకోగలిగితే సీపిఎం కేవలం ఒకే ఒక్కస్థానం, ఒకరు స్వతంత్ర అభ్యర్థి గెలిచారు. ఈసారి బిజెడి, బిజెపి చర్చలు జరిగాయి. దశాబ్దకాలం తర్వాత చర్చలు కొనసాగినా రెండు పార్టీలుకూడా సీట్ల పంపకాల్లో విఫలం అయ్యాయి.



## కాంగ్రెస్‌కు సావిత్రి జిందాల్ రాజీనామా

**చండీగఢ్,మార్చి 28:** దేశంలో అత్యంత ధనవంతమైన మహిళగా పేరు పొందిన సావిత్రి జిందాల్ కాంగ్రెస్‌కు గుడ్‌బై చెప్పారు.ఆమె కుమారుడు, పారిశ్రామిక వేత్త నవీన్ జిందాల్ ఈ మధ్యనే కాంగ్రెస్‌ను వీడి బిజెపిలో చేరారు. బిజెపి ఆయనకు కురక్షేత్రనుంచి లోక్‌సభ ఎన్నికలకు టికెట్ కేటాయించింది.అయితే కొన్నాళ్ల పాటు సావిత్రి కాంగ్రెస్‌లోనే కొనసాగారు. ఈ క్రమంలో కుటుంబసభ్యుల సలహా మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆమె తెలిపారు. సోషల్ మీడియాపోస్టులో కాంగ్రెస్‌ను వీడుతున్నట్లు ప్రకటించి గురువారం బిజెపిలో చేరారు. అనంతరం మాట్లాడుతూ 'నేను హిస్సార్ నియోజకవర్గంలో 10 సంవత్సరాలు ఎమ్మెల్యేగా చేశారు. హర్యానాకు కొన్నేళ్లుగా మంత్రిగా పనిచేశారు. హిసార్‌ప్రజలు నాకుటుంబం. నాకుటుంబ సభ్యుల సలహామేరకు కాంగ్రెస్ సభ్యత్వానిక రాజీనామా చేస్తున్నారన్నారు. కొద్ది రోజుల క్రితం సావిత్రి కుమారుడు మాజీ ఎంపి నవీన్ జిందాల్‌కూడా కాంగ్రెస్‌నువీడి బిజెపిలో చేరారు.

## 'ఎంపిగా లేకపోతేనేం'.. ఓటర్లకు వరుణ్ గాంధీ లేఖ



**లక్నో, మార్చి 28:** సొంత పార్టీపైనే విమర్శలు చేసి వార్తల్లో నిలిచిన బిజెపి ఎంపీ వరుణ్ గాంధీకి తాజా ఎన్నికల్లో టిక్కెట్ దక్కలేదు. ఉత్తరప్రదేశ్‌లో ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న ఫిలిభిత్ స్థానంలో ఈ సారి రాష్ట్ర మంత్రి జితిన్ ప్రసాదను నిలబెట్టింది కాషాయ పార్టీ. దీంతో వరుణ్ గాంధీ భవిష్యత్తు కార్యాచరణపై ఆసక్తి రేగింది. ఆయన స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తారా లేదా కాంగ్రెస్‌లో చేరతారా అనే ఉత్కంఠ నెలకొంది. ఈ పరిమాణాల వేళ తన నియోజకవర్గ ప్రజలకు ఆయన భావోద్వేగ పూరితమైన లేఖను రాశారు. ఈ ప్రాంతంలో తన బంధం విడదీయరానిదని చెప్పారు. '1983లో మూడేళ్ల వయసులో మా అమ్మ వేలు పట్టుకొని ఈ ప్రాంతంలో అడుగుపెట్టడం ఇప్పటికీ నాకు గుర్తే.

ఈ ప్రజలంతా నా కుటుం బమే. ఎంపీగా నా పదవీకాలం ముగిసినా, మీతో నా బంధం చివరిశ్వాస వరకు కొనసాగుతుంది. ఫిలిభిత్ ప్రజలకు సేవచేసే అవకావం రావడం అదృష్టంగా భావిస్తున్నాం. ఇక్కడి ప్రజల ఆశయాలను నెరవేర్చేందుకు నేను ఎల్లప్పుడూ పనిచేస్తా. ఎంపీగా లేకపోయినా ఒక కుమారుడిగా మీకు సేవ చేస్తా. మీ కోసం మా ఇంటి తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయి. సామాన్యుల తరపున గళమెత్తేందుకు రాజకీయాల్లోకి వచ్చా. ఎట్టి పరిస్థితుల్లోనూ అది కొనసాగించేందుకు మీ ఆశీర్వాదం కావాలి' అని వరుణ్ రాసుకొచ్చారు.

కొంతకాలంగా బిజెపి కేంద్ర, రాష్ట్ర నాయకత్వాల తీరుపై వరుణ్‌గాంధీ విమర్శలు గుప్పిస్తున్నారు. ఈ క్రమంలోనే గతేడాది కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని ఆయన కేదార్‌నాథ్‌లో కలుసుకోవడం ఆసక్తికర చర్చకు దారితీసింది. బిజెపికు దూరంగా ఉంటున్న ఆయన పార్టీ మారే అవకాశం ఉందంటూ అప్పట్లోనే వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలో తాజాగా ఆయనకు కమలదళంలో టిక్కెట్ దక్కకపోవడంతో ప్రాధాన్యం సంతరించుకుంది. మరోవైపు వరుణ్ తల్లి మేనకాగాంధీని యూపీలోని సుల్తాన్‌పుర్ నుంచి బిజెపి మరోసారి బరిలోకి దించింది.

## తండ్రి అయిన పంజాబ్ సిఎం



**ఛండీగఢ్, మార్చి 28:** పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ దంపతులకు పండంటి ఆడపిల్ల పుట్టింది. గురువారం ఉదయం ఆయన భార్య డాక్టర్ గురుప్రీత్ కౌర్ పాపకు జన్మనిచ్చింది. ఈ విషయాన్ని సిఎం భగవంత్ మాన్ ఎక్స్‌లో తెలియచేశారు. మొహాలీలోని ఫోర్టిస్ ఆసుపత్రిలో గురుప్రీత్ ప్రసవం జరిగినట్లు తెలిపారు. ప్రస్తుతం తల్లీబిడ్డ ఆరోగ్యంగా ఉన్నారని ఆసుపత్రి వైద్యులు వెల్లడించారు. ఇదిలా ఉండగా, పంజాబ్ పునర్వ్యవస్థీకరణ చరిత్రలో పదవిలో ఉండగానే తండ్రి అయిన తొలి ముఖ్యమంత్రి భగవంత్ మాన్. ఆయన వయసు 51యేళ్లు. రెండేళ్ల కిందట గురుప్రీత్‌ను మాన్ వివాహం చేసుకున్నారు. మొదటి భార్యతో ఆయనకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. ప్రస్తుతం వారు కెనడాలో స్థిరపడ్డారు. మొదటి భార్యతో మాన్ విడాకులు తీసుకున్నారు. భగవంత్ మాన్ సింగ్‌కు ఇంతకుముందు ఇందంప్రీత్ కౌర్‌తో పెళ్లయింది. 2014లో ఆయన ఎంపీగా పోటీ చేసినప్పుడు ఎన్నికల ప్రచారంలో ఆమె పాల్గొన్నారు. అయితే వీరి వైవాహిక బంధం ఆరేళ్ల పాటు సాగింది. విబేధాలు కారణంగా విడాకులు తీసుకున్నారు. తర్వాత 2022 జులైలో కురుక్షేత్రలోని పెహ్వాకు చెందిన గురుప్రీత్ కౌర్‌ను వివాహం చేసుకున్నారు. భగవంత్ మాన్ మొదటి హాస్యనటుడిగా కెరీర్‌ను మొదలుపెట్టారు. రాజకీయాల్లోకి చేరడానికి ముందు నటుడిగా మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. 2022 పంజాబ్ ఎన్నికల్లో ఆప్ విజయం సాధించడంతో ముఖ్యమంత్రిగా మార్చిలో బాధ్యతలు చేపట్టారు. అంతకుముందు పంజాబ్‌లోని సంగ్రూర్ నియోజకవర్గం నుంచి లోక్‌సభ నుంచి రెండు సార్లు పార్లమెంట్‌కు ఎన్నికయ్యారు.

## ఆత్మహత్యాయత్నం చేసిన ఎంపి కన్నుమూత



**కోయంబత్తూర్, మార్చి 28:** లోక్‌సభ ఎన్నికల ముందు తమిళనాడులో విషాదకర సంఘటన చోటు చేసుకుంది. ఈరోడ్ ఎంపీ, ఎండిఎంకే నేత గణేశమూర్తి (77) కన్నుమూశారు. ఎన్నికల్లో టిక్కెట్ దక్కకపోవడంతో ఇటీవల ఆయన ఆత్మహత్యకు యత్నించిన విషయం విదితమే. కోయంబత్తూర్‌లోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం ఉదయం తుదిశ్వాస విడిచారు. 2019 లోక్‌సభ ఎన్నికల సమయంలో డిఎంకె కూటమిలో ఎండిఎంకేకు ఈరోడ్ స్థానం దక్కింది. అక్కడి నుంచి గణేశమూర్తి ఉదయించే సూర్యుడి (డిఎంకె) గుర్తుపైనే పోటీ చేసి విజయం సాధించారు. అయితే ప్రస్తుతఎన్నికల్లో కూటమి సర్దుబాట్లలో భాగంగా ఎండిఎంకెకు తిరుచ్చి కేటాయించగా, అక్కడి నుంచి దురైవైగోను పార్టీ తమ అభ్యర్థిగా ప్రకటించింది. దీంతో గణేశమూర్తి తీవ్ర మనస్తాపానికి గురయ్యారు. ఈక్రమంలోనే మార్చి 24న ఉన్నట్టుండి ఆయన అస్వస్థతకు గురవడంతో ఆసుపత్రిలో చేర్చారు. విషపూరిత ట్యాబ్లెట్లు మింగి ఎంపీ ఆత్మహత్యకు పాల్పడినట్లు ఆ తర్వాత పార్టీ వర్గాలు వెల్లడించాయి. గత నాలుగు రోజులుగా చికిత్స పొందుతున్న ఆయన, గురువారం ఉదయం పరిస్థితి విషమించడంతో కన్నుమూసినట్లు పోలీసులు వెల్లడించారు.

ఆత్మహత్యగా కేసు నమోదు చేసిన దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. పోస్టు మార్టం నిర్వహించిన అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించనున్నారు. 1947 జూన్‌లో జన్మించిన గణేశమూర్తి, 1993లో ఎండిఎంకె ప్రారంభమైనప్పటి నుంచి ఇదే పార్టీలో ఉన్నారు. 1998లో తొలిసారిగా పళని లోక్‌సభ స్థానం నుంచి గెలుపొందారు. ఆ తర్వాత అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి శాసనసభ సభ్యుడిగా వ్యవహరించిన ఆయన, 2009లో ఈరోడ్‌నుంచి ఎంపీగా ఎన్నికయ్యారు.

## డేరా చీఫ్ దారుణ హత్య

**డెహ్రాడూన్, మార్చి 28:** ఉత్తరాఖండ్‌లోని నానక్ మట్టా సాహిబ్ గురుద్వారా డేరా చీఫ్ బాబా టార్సెమ్ సింగ్‌ను గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, గురువారం తెల్లవారుజామున టార్సెమ్ సింగ్ ఆశ్రమంలోని ఆవరణలో ఒంటరిగా కుర్చీపై కూర్చుని ఉన్నాడు. ఈ క్రమంలోనే బైకుపై వచ్చిన దుండగులు అతనిపై కాల్పులకు తెగపడ్డారు. అనంతరం తీవ్ర గాయాలపాలైన టార్సెమ్‌ను ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమించి మరణించినట్లు ఉదమ్ సింగ్ నగర్ ఎస్ఎస్పీ మంజునాథ్ తెలిపారు. దీనిపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు సిసి పుటేజీ ఆధారంగా దర్యాప్తు చేపట్టారు. మరింత లోతైన విచారణకు ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఏర్పాటు చేశారు. శాంతి భద్రతలకు ఆటంకం కలగకుండా ఉధమ్ సింగ్ జిల్లాలో భారీ భద్రత బలగాలను మోహరించారు. శాంతియుతంగా ఉండాలని సిక్కులకు సూచించారు. కాగా నానక్ మట్ట సాహిబ్ గురుద్వారా అనేది రాష్ట్రంలోని ప్రముఖ సిక్కుల పుణ్యక్షేత్రం. ఇది ఉధమ్ సింగ్ నగర్ జిల్లాలో ఉంది. పంజాబ్, హర్యానా, యూపీల నుంచి ఇక్కడికి అనేది మంది వస్తుంటారు. బాబా తార్సెమ్ సింగ్ సైతం రాష్ట్రమంతా గుర్తింపు కలిగిన వ్యక్తి కావడం విశేషం.



## 15 నిమిషాలు నింగిలో ఎగిరిన ఎల్‌సిఎ ఫైటర్ విమానం

**బెంగళూరు, మార్చి 28:** మేడిన్ ఇండియాలో భాగంలో నిర్మించిన లైట్ కంబాట్ ఎయిర్ క్రాఫ్ మార్క్ 1ఏ ఫైటర్ ఎయిర్ క్రాఫ్ట్ ఇవాళ తొలిసారి గగన వీధుల్లో ఎగిరింది. మార్క్ 1ఎ ఫైటర్ విమానం పరీక్ష బెంగుళూరులో విజయవంతంగా ముగిసినట్లు హిందుస్థాన్ ఏరోనాటిక్స్ ప్రకటించింది. తన తొలి గగన వీధుల్లో ఎగిరింది. మార్క్ 1ఏ ఫైటర్ విమానం పరీక్ష బెంగుళూరులో విజయవంతంగా ముగిసినట్లు హిందూస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ సంస్థ ప్రకటించింది. తన తొలి ఫ్లయిట్‌లో ఆ విమానం సుమారు 15 నిమిషాల పాటు గగన వీధిలో విహరించినట్లు హిందుస్తాన్ ఏరోనాటిక్స్ అధికారులు చెప్పారు.

## భారత్ ప్రమేయాన్ని కొట్టిపారేయలేం..



### నిజ్జర్ హత్యపై ట్రూడో మళ్లీ అదే పాట!

**ఒట్టావా, మార్చి 28:** ఖలిస్థానీ ఉగ్రవాది హర్‌దీప్ సింగ్ నిజ్జర్ హత్య కేసు నేపథ్యంలో భారత్, కెనడా మధ్య దౌత్య విభేదాలు కొనసాగుతూనే ఉన్నాయి. ఈ హత్యలో భారత ప్రభుత్వాన్ని ఉద్దేశిస్తూ కెనడా ప్రధాని జస్టిస్ ట్రూడో చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపిన విషయం విదితమే. ఈ కేసు దర్యాప్తుపై తాజాగా స్పందించిన ట్రూడో, మరోసారి భారత్‌పై నోరుపారేసుకున్నారు. ఈ దర్యాప్తులో భారత ప్రభుత్వంతో కలిసి పనిచేయాలని కోరుకుంటున్నామన్న ఆయన, కేసులో ఢిల్లీ ప్రమేయాన్ని తేలిగ్గా తీసుకోలేమంటూ వ్యాఖ్యలు చేశారు. కెనడాకు చెందిన కేబుల్ పబ్లిక్ అఫైర్స్ మీడియా ఛానల్ నిర్వహించిన ఓ కార్యక్రమంలో ట్రూడో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిజ్జర్ హత్య కేసు దర్యాప్తులో భారత సహకారంపై అడిగిన ప్రశ్నకు ఆయన బదులిస్తూ, 'కెనడా గడ్డపై మన పౌరుడి హత్య జరగడం అత్యంత తీవ్రమైన అంశం. ఇందులో భారత ప్రభుత్వ ఏజెంట్ల హస్తం ఉందని విశ్వసనీయఆరోపణలు వచ్చాయి. దీన్ని మేం తేలిగ్గా కొట్టిపారేయలేం. విదేశీ ప్రభుత్వాల చట్టవిరుద్ధమైన చర్యల నుంచి కెనడా పౌరులను కాపాడుకునే బాధ్యత మాపై ఉంది. అందుకే దీన్ని మేం తీవ్రంగా పరిగణిస్తున్నాం' అంటూ మళ్లీ పాత పాటే పాడారు. 'ఈ కేసులో కెనడా ప్రభుత్వం తగిన దర్యాప్తు చేస్తోంది. ఈ ఘటన ఎలా జరిగిందన్నది మరింత లోతుగా తెలుసుకునే విషయమై భారత ప్రభుత్వంతో కలిసి నిర్మాణాత్మకంగా పనిచేసేందుకు మేం ఎదురుచూస్తున్నాం. మా పౌరులు ఏ అంతర్జాతీయ శక్తుల జోక్యానికీ గురికాకుండా చూసుకోవడం మా కర్తవ్యం' అని వ్యాఖ్యానించారు.

గతేడాది జూన్‌లో ఖలిస్థానీ ఉగ్రవాది నిజ్జర్ కెనడాలో హత్యకు గురైన విషయం విదితమే. ఈ హత్యలో భారత ఏజెంట్ల పాత్ర ఉందంటూ ట్రూడో చేసిన ఆరోపణలతో ఇరు దేశాల మధ్య దౌత్య సంబంధాలు భగ్గుమన్నాయి. ఆయన ఆరోపణలను భారత్ తీవ్రంగా ఖండించింది. ఈ ఆరోపణలను సమర్థించే ఆధారాలు ఇవ్వాలని, వాటిని పరిశీలించిన తర్వాతే ఈ కేసుపై తదుపరి చర్యలు తీసుకుంటామని భారత్ ఇప్పటికే పలుమార్లు కెనడాకు స్పష్టం చేసింది.

## భారత సరిహద్దులు పూర్తి సురక్షితం: రాజ్‌నాథ్ సింగ్



**న్యూఢిల్లీ, మార్చి 28:** సాయుధ బలగాలపై దేశ ప్రజలకు పూర్తి విశ్వాసం ఉందని,దేశ సరిహద్దులు పూర్తి సురక్షితమని రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వెల్లడించారు.సాయుధ బలగాలపై ప్రజలకు పూర్తి విశ్వాసం ఉందన్నారు. ఓ జాతీయ వార్తా ఛానల్ ఏర్పాటు చేసిన సదస్సులో పాల్గొన్నారు ఆయన. అగ్నివీర్ పథకంపై వస్తోన్న విమర్శలతోపాటు పలు అంశాలపై మాట్లాడారు. ఈ సందర్భంగా తన 50 ఏళ్ల రాజకీయ ప్రయాణంలో పలు విశేషాలను పంచుకున్నారు. భారత్-చైనా సరిహద్దు అంశంలో విపక్షాలు ప్రశ్నలు లేవనెత్తిప్పటికీ.. తాను ఎన్నడూ ఇబ్బందికంగా భావించలేదన్నారు. 'దేశ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని నేను చేయగలిగినదంతా వారికి చెబుతాను. కానీ రక్షణరంగంలో మాత్రం వ్యూహాత్మక ప్రాముఖ్యత కలిగిన విషయాలు ఎన్నో ఉంటాయి. వాటిని బహిరంగంగా చెప్పలేం. మన సైన్యం, భద్రత దళాలపై విశ్వాసం ఉండాలి. రక్షణ మంత్రిగా ఐదేళ్లు, అంతకు ముందు హోంమంత్రిగా ఉన్నాను. నేను చూసిన, అర్థమైన అంచనా వేసిన ఆధారంగా .. మనదేశం, మన సరిహద్దులు పూర్తిగా సురక్షితమని హామీ ఇవ్వగలను' అని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు.'సాయుధ బలగాల్లో యువతరం ఉండాలన్న వాదన ప్రతి ఒక్కరూ అంగీకరిస్తారు. మన జవాన్ల సరాసరి వయసు 30-50 ఏళ్లు. 18-20 ఏళ్ల వయసులో అగ్నివీరులుగా చేరితే.. వారి పోరాట స్ఫూర్తి కొంచెం ఎక్కువగా ఉంటుంది' అని రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. ఇది సాంకేతిక యుగమని, దేశ యువత కూడా ఈ పరిజ్ఞానాన్ని కలిగి ఉండాలన్నారు. అగ్నివీర్ పథకం ద్వారా అటువంటి వారికి సాయుధ బలగాల్లో తీసుకుంటున్నారని అన్నారు. వారి భవిష్యత్తుపై ఈ పథకం ఎలాంటి ప్రభావం చూపదని, ఇందుకోసం ప్రభుత్వం పలు చర్యలు తీసుకుంటుందన్నారు.

## షిండే శివసేనలో చేరిన బాలివుడ్ నటుడు గోవిందా



**ముంబయి, మార్చి 28:** బాలివుడ్‌ప్రముఖ నటుడు గోవింద మహారాష్ట్ర సిఎం ఏక్‌నాథ్‌షిండే ఆధ్వర్యంలోని శివసేన పార్టీలో చేరారు. ముఖ్యమంత్రి షిండే సమక్షంలోనే ఆయన పార్టీలో చేరుతున్నట్లుప్రకటించారు. ఎన్నికల్లో గోవిందా ముంబయి వాయవ్యస్థానంనుంచి పోటీచేస్తారని వినిపిస్తోంది. దాదాపుగా 16 ఏళ్ల తర్వాత ఏక్‌నాథ్‌షిండే శివసేనతో మళ్లీ గోవిందా రాజకీయ ఇన్నింగ్స్ ప్రారంభిస్తున్నారు. అంతకు ముందు గోవిందా కాంగ్రెస్ టికెట్‌పై పోటీ చేసారు. బిజెపి సీనియర్ నాయకుడు రామ్ నాయక్‌ను ముంబయి నార్త్ లోక్‌సభ సీటులో ఓడించారు. 2004లో ఎంపిగా గెలిచిన గోవిందా తర్వాత 2008లో తన కెరీర్‌కోసం ఎంపి పదవికి రాజీనామాచేసారు. ఈసారి ముంబయి వాయవ్య నియోజకవర్గంనుంచి పోటీ చేస్తారని వినిపిస్తోంది. 2019లో శివసేన నాయకుడు గజానన్ కిర్తీకర్ కాంగ్రెస్ అభ్యర్థి సంజయ్ నిరుపమ్‌పై గెలిచారు. ఈనియోజక వర్గాన్ని రాజకీయపార్టీలు పవర్‌హౌస్‌కేంద్రంగా పిలుస్తుంటాయి. ఈస్థానం నుంచే గోవిందాను పోటీకి దించేందుకు షిండే శివసేన నిర్ణయించింది.

## నాటో దేశాలపై దాడి చేయం..

### ఎఫ్ 16లను మాత్రం కూల్చివేస్తాం: పుతిన్

**మాస్కో, మార్చి 28:** నాటో దేశాలపై రష్యాదాడి చేస్తుందనే పశ్చిమ దేశాల వాదనను పుతిన్ కొట్టిపారేశారు కానీ,ఉక్రెయిన్‌కు పశ్చిమ దేశాలు ఎఫ్16 యుద్ధ విమానాలు అందజేస్తే మాత్రం వాటిని కూల్చేస్తామని స్పష్టం చేశారు. టోర్జోక్ ప్రాంతంలో ఉన్న రష్యా వైమానిక స్థావరాన్ని ఆయన సందర్శించారు. అక్కడి పైలట్లతో ముచ్చటించిన ఆయన కొద్దిసేపు సైనిక హెలికాప్టర్‌లోని సిమ్యూలేటర్‌ల కూర్చుని దాన్ని పరిశీలించారు.'1991లో సోవియట్ యూనియన్ విచ్ఛిన్నమైన తర్వాత ఆమెరికా నాయకత్వంలోని సైనిక కూటమి రష్యావైపుగా విస్తరించింది. కానీ, నాటో దేశాలపై దూకుడుగా వ్యవహరించాలనే ఆలోచన మాకు లేదు. పోలెండ్ చెక్ రిపబ్లిక్‌లపై రష్యా దాడి చేస్తుందని పశ్చిమ దేశాలు పిచ్చి వాదనలు చేస్తున్నాయి. వాషింగ్టన్‌తో మాస్కో సంబంధాలు ఇంతవరకు దిగజారడం లేదు. ఒక వేళ ఉక్రెయిన్‌కు మద్దతుగా అమెరికా సైన్యాన్ని పంపినా, ఎఫ్-16లను ఇచ్చినా కూల్చివేయడం ఖాయం. పొరుగు దేశాల నుంచి రష్యా లక్ష్యంగా చేసుకున్నా అమెరికా కోసం ఆ దేశాలు మూల్యం చెల్లించుకోవాల్సిందే'నని పుతిన్ వెల్లడించారు.

## దేశంలో ఒక్కరోజులో కరోనా కేసులు 129

### ముగ్గురు మృతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి28:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశ వ్యాప్తంగా 129 కేసులు నమోదయ్యాయి. కరోనా కారణంగా ముగ్గురు మృతి చెందారు. దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,50,34,022కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,99,665 మంది కోలుకోగా 814మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,33,543కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారిన పడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18 శాతంగా ఉంది.

# ఏప్రిల్ 22లోగా పోస్టల్ బ్యాలెట్ సదుపాయానికి దరఖాస్తు చేసుకోవాలి



**ఒంగోలు, ప్రభాతవార్త** పోస్టల్ బ్యాలెట్ సదుపాయాన్ని వినియోగించుకోవాలనుకునే వారు ఏప్రిల్ 22వ తేదీ లోగా సంబంధిత నియోజకవర్గ రిటర్నింగ్ అధికారికి దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఏఎస్ దినేష్‌కుమార్ తెలిపారు. అత్యవసర సర్వీసులలో ఉండే 33 శాఖల ఉద్యోగులకు, సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసే అవకాశాన్ని ఎన్నికల సంఘం కల్పించిన నేపథ్యంలో సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో గురువారం కలెక్టరేట్‌లోని స్పందన హాల్‌లో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ రోజున అత్యవసర సేవలు నిర్వహించాల్సి ఉండటం వలన ప్రత్యక్షంగా ఓటు వేసే అవకాశం లేనివారు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేయవచ్చని చెప్పారు. దీని కోసం ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన ఐదు రోజులలోగా అంటే ఏప్రిల్ 22వ తేదీ లోగా సంబంధిత నియోజకవర్గ రిటర్నింగ్ అధికారికి ఫారం-12(డి) సమర్పించాల్సి ఉంటుందన్నారు. ఈ దిశగా శాఖల వారీగా వివరాలు సేకరించాలని ఉన్నతాధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ వివరాలు సేకరించాలని ఉన్నతాధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ వివరాలు వచ్చిన తరువాత పోస్టల్ ఓటింగ్ కేంద్రం, సమయం, తేదీ, ఇతర వివరాలను అనంతరం తెలియజేస్తామన్నారు. ప్రత్యక్షంగా ఓటు వేసే అవకాశం లేని వారు పోస్టల్ బ్యాలెట్ సదుపాయాన్ని వినియోగించుకునేలా ఫారం-12(డి) ద్వారా నమోదు చేసుకునేలా చూడాలని చెప్పారు. ఈ సమావేశంలో ఎస్పీ పి.పరమేశ్వర్‌రెడ్డి, ఏఎస్పీ కే.నాగేశ్వరరావు, డీఆర్‌ఓ ఆర్.శ్రీలత, పోస్టల్ బ్యాలెట్ జిల్లా నోడల్ అధికారి విశ్వేశ్వరరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీని గ్రూపులుగా విడదీసి రాజకీయం చేస్తారా !?

## - టిడిపి జగ్గయ్యపేట అసెంబ్లీ అభ్యర్థి శ్రీరాం తాతయ్య వ్యవహారశైలిపై ఆక్షేపణలు

**జగ్గయ్యపేట, మార్చి 28, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీలో గ్రూపు రాజకీయాలు ప్రోత్సహిస్తున్నారని, పార్టీ అసెంబ్లీ అభ్యర్థి నిరాధార ఆరోపణలు, నిందలువేస్తూ చులకన చేయటం ఏమాత్రం సమంజసం కాదని పలువురు టిడిపి నాయకులు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మండల కేంద్రమైన పెనుగంచిప్రోలులో రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి, బిఆర్‌కె న్యూస్ ఛానల్ అధినేత బొల్లా రామకృష్ణ గురువారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో పలువురు టిడిపి నాయకులు, రామకృష్ణ అనుయాయులు పాల్గొన్నారు. సభలో రామకృష్ణ మాట్లాడుతూ టిడిపి అసెంబ్లీ అభ్యర్థి శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) తనపై చేసిన వ్యాఖ్యానాలను ఖండించారు. తాను వేసే మూడు ప్రశ్నలకు తాతయ్య సమాధానం చెప్పాలన్నారు. తాను వైఎస్ఆర్ కాంగ్రెస్ నుండి తెలుగుదేశం పార్టీలోకి వచ్చానన్న ఆరోపణలపై తాతయ్య వివరణ ఇవ్వాలని, తాను పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడినట్లు నిరూపించాలని, బొల్లా రామకృష్ణ పార్టీ నుండి వెళ్ళిపోయినా మాకు ఇబ్బంది లేదంటూ తాతయ్య చేసిన వ్యాఖ్యలకు అర్థమేమిటో స్పష్టం చెయ్యాలని డిమాండ్‌చేశారు. తాను తెలుగుదేశం పార్టీ కోసం సంవత్సరాల తరబడి కృషిచేస్తున్నానని, నిరుద్యోగ యువతకు అసంఖ్యాకంగా ఉద్యోగాలు, ఉపాధి కల్పనలు చేస్తూ సామాజిక విషయాల్లో యువత పురోభివృద్ధికి, నిరుపేదలను ఆదుకునే విషయాల్లో, కరోనా సమయంలో కూడా ఇతోధికంగా తాను అందించిన సేవలను మర్చిపోయారా అంటూ గుర్తుచేశారు. పార్టీ కోసం శ్రమపడుతున్న వారిపట్ల తాతయ్య ఆయన సోదరులు ఎందుకు వ్యతిరేకభావాలతో వ్యవహరిస్తున్నారంటూ సభలో ప్రశ్నించారు. సామాజిక వర్గం పేరుతో విభజించటం ఎంత వరకు సమంజసమన్నారు. పార్టీకి జనానికి సేవచేయటమే తన లక్ష్యమని, పార్టీ కష్టకాలంలోవుంటే అండగా నిలిచానని, ప్రజల కోసం తన ప్రాణాన్ని కూడా అర్పించేంత నిబద్ధత తనకు ఉన్నదని,



రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి బొల్లా రామకృష్ణ ఆత్మీయ సమావేశంలో పాల్గొని తెలుగుదేశం పార్టీ అభ్యర్థి శ్రీరాం తాతయ్యపట్ల అసంతృప్తి వ్యక్తంచేస్తున్న పలువురు పార్టీ నాయకులు.

పార్టీలో ఉంటే ఉండు పోతే పో అంటూ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి మీడియా పరంగా చేసిన వ్యాఖ్యలు ఏమాత్రం సమర్థనీయం కాదన్నారు. సీనియర్ న్యాయవాది సామినేని వెంకటేశ్వరరావు, మాజీ యార్డు ఛైర్మన్ మల్లెల గాంధీతోపాటు పలువురు నాయకులు కూడా సభలో తాతయ్య ఆయన సోదరుల తీరు బాధకలిగిస్తుందన్నారు. మాజీమంత్రి, ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు నెట్టెం రఘురామ్ గ్రూపుగా తనతోపాటు పలువురిని వేరుచేస్తూ వ్యవహరిస్తున్నారని న్యాయవాది సామినేని వెంకటేశ్వరరావు అన్నారు. కులపరంగా కూడా వేర్పాటువాద ధోరణులతో మసలుకోవటం తాను ప్రత్యక్షంగా గమనించానన్నారు.
కాగా ఆత్మీయ సమావేశంలో టిడిపి నాయకులు నూతలపాటి చెన్నకేశవ, వైవిఎస్ రెడ్డి, టి లక్ష్మణరావు, లగడపాటి బాబి, పొన్నం రంగా, ఉమ్మినేని పుల్లారావు, శాంతిబాబు, చెరుకూరి జనార్ధనరావు, చేకూరి రమేష్, రావూరి విశ్వనాథం, షేక్ సొందు మియా, చెరుకుపల్లి శివరాంప్రసాద్, నరసరాజు తదితరులు పాల్గొన్నారు.

# దొంగలే..దొంగ..దొంగ అని అరుస్తున్నారు

## - వైఎస్సార్సీ పాలకులను రానున్న ఎన్నికల్లో ఓడించాలి:నారా భువనేశ్వరి




**అమరావతి, మార్చి 28, ప్రభాతవార్త ప్రతినిధి:** వైకాపా పాలనలో దొంగలే దొంగ..దొంగ అని అరుస్తున్నారని, అమాయకులను, ప్రతిపక్ష నేతలను కక్షపూరితంగా దొంగలుగా చిత్రీకరించేందుకు అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్నారి టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి వ్యాఖ్యానించారు. నూజివీడు నియోజకవర్గాల్లో 'నిజం గెలవాలి' పర్యటనలో కార్యకర్తల కుటుంబాలను పరామర్శించిన అనంతరం తనకు సంఘీభావం తెలిపేందుకు వచ్చిన కార్యకర్తలు, పార్టీ అభిమానులను ఉద్దేశించి భువనేశ్వరి మాట్లాడారు.. గంజాయి, డ్రగ్స్, ఇసుక మాఫియా, భూకబ్జాలతో రాష్ట్రాన్ని దోచుకుంటున్న వారు... తమను ప్రశ్నించే వారిని దొంగలుగా చిత్రీకరించే ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు.. వైసిపి అక్రమార్జనను నిలదీస్తున్నారనే కసితో ఆధారాలులేని తప్పుడు కేసుల్లో ఇరికించి రూ.3 వేల కోట్లు దోచుకున్నారని ఆరోపించారు.. నేడు రూ.27 కోట్లు అని చెబుతునాననరని, కానీ నేటికీ చంద్రబాబు ప్రజాధనాన్ని దోచుకున్నారని నిరూపించలేదని అన్నారు.. వైసిపి పాలనలో రాష్ట్రాన్ని గంజాయి మత్తులో ముంచుతున్నారని, మహిళలకు కూడా వైసిపి నేతలు గంజాయిని అలవాటు చేసి ఆ మత్తులో వారిపై అఘాయిత్యాలకు పాల్పడుతున్నారని అన్నారు. వైసిపి పాలనలో మహిళలకు రక్షణ కరువైందన్నారు.. చిత్తూరుజిల్లా పూతలపట్టు నియోజకవర్గంలోని హంసవేణి అనే మహిల నీళ్లు కావాలని అడిగినందుకు ఆమె రెండుకళ్లను వైసిపి కిరాతకులు పీకేశారని అన్నారు.. నేడు హంసవేణి కుటుంబాన్ని పోషించేవారు లేక వాల్లు అనాధలయ్యారని అన్నారు. రాష్ట్రయువతకు ఉద్యోగావకాశాలు లేక చెడు వ్యసనాలకు బానిసలవుతున్నారని అన్నారు. చంద్రబాబు పాలనలో యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించి పోత్సహించారని తెలిపారు. వైకాపా పాలనలో ఎపికి ఒక్క పెట్టుబడి లేదా కంపెనీ రాలేదని అన్నారు. టిడిపి పాలనలో వచ్చిన కంపెనీలన్నీ ఎపిని వదిలి పక్క రాష్ట్రాలకు పారిపోయాయని చెప్పారు.. దీని వల్ల యువత ఉద్యోగావకాశాలు పోయాయని అన్నారు.. చంద్రబాబు నిరినమంచిన అమరావతిని వైకాపా ప్రభుత్వం ధ్వంసం చేసిందని అన్నారు.. మూడు రాజధానులు పెడతామని చెప్పిన జగన్ ప్రభుత్వం కనీసం ఒక్కరాజధాని కూడా ఎపికి లేకుండా చేసి అవమానపరుస్తోందని అనాడ్ర.. అమరావతికి భూములిచ్చిన రైతులపై వైసిపి ప్రభుత్వం కర్కశంగా వ్యహరించిందని పేర్కొన్నారు.. మహిళలు అని కూడా చూడాకుండా అమరావతి రైతులను పోలీసులతో కొట్టించారని అనాననరు.. అయినా వాళ్లు ఎక్కడా వెనక్కి తగ్గకుండా 1600 రోజులుగా తమ పోరాటాన్ని కొనసాగిస్తూనే ఉన్నారని అన్నారు. రాష్ట్రం బాగుండాలంటే,, భావితరాల భవిష్యత్ నిలబడాలంటే.. మహిళలకు రక్షణ కావాలంటే చంద్రబాబు సిఎం కావాలన్నారు. మహిళా సంక్షేమాన్ని దృష్టిలోపెట్టుకుని చంద్రబాబు సూపర్6 పథకాలను ప్రకటించారని తెలిపారు.. అధికారంలోకి వచ్చాక వాటిని తూచాతప్పకుండా అమలు చేస్తారని అన్నారు. దొంగల పాలనను అంతం చేయాలంటే రాష్ట్రంలోని పౌరులందరూ తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించు కోవాలన్నారు. టిడిపి , జనసేన, బిజెపి కూటమి అభ్యర్థులను గెలిపించుకోవాలని భువనేశ్వరి అన్నారు.

# పరదాల సిఎంను సాగనంపండి

## - బాబాయ్‌ను హత్య చేసి గత ఎన్నికల్లో లబ్ది - సొంత చెల్లెలికే అన్యాయం చేసిన జగన్ - వైఎస్ సునీతమ్మకు అండగా ఉంటాం - ముస్లిం మైనార్టీలకు అండగా నిలబడేది టిడిపినే - జగన్‌పై నిప్పులు చెరిగిన టిడిపి అధినేత చంద్రబాబు

**కదిరి, మార్చి 28 ప్రభాతవార్త** ఐదేళ్లుగా తాడేపల్లి ప్యాలెస్‌లో సేద తీరిన పరదాల సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సాగనంపడానికి ప్రజలు సిద్దంగా ఉన్నారని, మరోసారి మోసం చేయడానికి ప్రజల్లోకి వస్తున్నారని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తీవ్రస్థాయిలో ఆరోపణలు గుప్పించారు. రాష్ట్ర వ్యాప్తంగా చంద్రబాబు చేపట్టిన ప్రజాగళం కార్యక్రమం గురువారం కదిరి పట్టణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వ్యాప్తంగా పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ శ్రేణులు హాజరయ్యారు. పట్టణం మొత్తం పసుపు మయంగా మారింది. సాయంత్రం 5 గంటలకు ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు హెలీ క్యాప్టర్ ద్వారా చేరుకున్న చంద్రబాబుకు తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్, హిందూపురం టిడిపి ఎంపి అభ్యర్థి బికె.పార్థసారధిలు పుష్పగుచ్చాలు అందించి ఘన స్వాగతం పలికారు. అక్కడి నుంచి చంద్రబాబు రోడ్‌షో నిర్వహించారు. అనంతరం పూలే విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సమావేశంలో మాట్లాడుతూ.. సైకో జగన్‌మోహన్‌రెడ్డి అంతులేని నిర్లక్ష్యం వహించడం వల్ల రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడిందని, ఒక చేత్తో సంక్షేమం ఇచ్చి మరో చేత్తో లాగేసుకుంటున్నాడని దుయ్యబట్టారు. రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు ఎన్డీఏలో చేరామని, టిడిపి, జనసేన, బిజెపి కూటమిగా ఏర్పడి ఎన్నికల్లో పోటీ చేస్తున్నామని పరదాల సీఎం జగన్‌ను సాగనంపడానికే మూడు పార్టీలు కలిశాయన్నారు. సొంత బాబాయ్ వైఎస్.వివేకానందరెడ్డిని హత్యచేసి గత ఎన్నికల్లో లబ్ది పొందారని ఆరోపించారు. సొంత చెల్లెళ్ళ వైఎస్.సునితమ్మకు న్యాయం చేయలేని వ్యక్తి ప్రజలకు ఏం చేస్తారో ఆలోచించుకోవాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఈ ఎన్నికల్లో జగన్‌కు ఓటు వేయవద్దని వైఎస్.సునితమ్మ ప్రజలకు చేతులు జోడించి వేడుకుంటోందని ఆమెపై కూడా పేటియం బ్యాచ్ అనవసరమైన రాద్ధాంతం చేస్తూ సోషల్ మీడియాలో వారి మనోభావాలను దెబ్బతీసే విధంగా ప్రచారం చేస్తున్నారని తెలిపారు. వైఎస్ సునితమ్మకు తెలుగుదేశం పార్టీ అండగాఉంటుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ముస్లిం మైనార్టీ సోదరులకు హామీ ఇస్తున్నా గుండెల్లో పెట్టుకుని కాపాడుకుంటానని వైకాపా ప్రభుత్వంలో మైనార్టీ వర్గాలపై దాడులు మితిమీరి పోయాయన్నారు. వీరి అరచకాలు భరించలేక నంద్యాలలో సలాం కుటుంబం రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముస్లిం మైనార్టీలను ఆదుకున్నది టిడిపినేనని, ఏ పార్టీ చేయని విధంగా వారికి అన్ని రంగాల్లో తోడ్పాటు అందించామని గుర్తు చేశారు. ఇమామ్, మౌజాంలకు జీతాలు ఇచ్చిన ఘనత తమకే దక్కుతుందని, వైకాపా అడ్డమైన నిబంధనలతో దుల్హాన్ పథకాన్ని నీరు గార్చారని ఆరోపించారు. కదిరి నియోజకవర్గంలో మైనార్టీల కోసం ఉర్దు స్కూళ్లను నిర్మిస్తామని గత ప్రభుత్వ హయాంలో అమలు అయిన సంక్షేమ పథకాలు రంజాన్‌తోఫా, దుల్హాన్, విదేశీ విద్యాదీవెన, మైనార్టీ కార్పోరేషన్ రుణాలు తదితర పథకాలను అమలు చేసే బాధ్యత తమదే నన్నారు. కరువు జిల్లా అయిన అనంతపురంలో కారులు పండించే కియాను తీసుకొచ్చిన ఘనత టిడిపికే దక్కుతుందని, కియా ద్వారా 50వేల ఉద్యోగాలను కల్పించామన్నారు. వైకాపా ప్రభుత్వం వచ్చిన తర్వాత రాప్తాడులో జాతీయ పరిశ్రమను తరిమేశారన్నారు. ఉద్యోగాలు కల్పించకపోగా అధికార పార్టీ నాయకుల వికృత చేష్టలకు ఉన్న పరిశ్రమలు ఇతర రాష్ట్రాలకు తరలి వెళ్లాయని ఆవేదన వ్యక్తం చేశారు. హంద్రీనీవా



బాబుకు స్వాగతం పలుకుతున్న టిడిపి ఇన్‌చార్జ్ కందికుంట

కాలువ ద్వారా కృష్ణ జలాలు పారించిన ఘనత టిడిపిదేనని, స్వర్గీయ నందమూరి తారక రామారావు మానస పుత్రిక హంద్రీనీవాను పూర్తి చేసి నియోజకవర్గంలోని చెర్లోపల్లి జలాశయానికి నీరు తెచ్చామని తద్వారా చెరువులకు నీరు నింపామన్నారు. వైకాపా మాత్రం మిగిలిన చెరువులకు చుక్క నీరు అందించిన దాఖలాలు లేవన్నారు. కదిరి నుంచి రాయచోటుకు వెళ్లే రోడ్డు అధ్వానంగా ఉందని,
తరచూ ప్రమాదాలు జరుగుతున్నా వైకాపాలో మాత్రం చలనం లేదన్నారు. టిడిపిపార్టీ అధికారం చేపట్టిన తర్వాత రోడ్డు పనులను ప్రారంభించి పూర్తి చేస్తామన్నారు. రాయలసీమ ప్రాంత బిడ్డగా చెప్పుకునే సైకో జగన్ 102 ప్రాజెక్టులను రద్దు చేశాడని, రాయలసీమ బిడ్డగా తాను ఈ ప్రాంతానికి ఎంతో మేలు చేశానన్నారు.
కదిరికి అభివృద్ధి చేయకపోగా కదిరిలో గొడ్డలిని కొనుగోలు చేశారని ఎద్దేవా చేశారు. బూటకపు మాటలు చెప్పే సైకో జగన్‌ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని, మరోసారి మోసం చేయడానికి మేమంతా సిద్దం కార్యక్రమంతో బస్సు యాత్ర చేపడుతున్నారన్నారు.

# ఉమ్మడి కూటమి ఘన విజయం ఖాయం

## 20లక్షల ఉద్యోగాలు యువతకు అందిస్తాం: ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్

**బల్లికురవ, మార్చి 28 ప్రభాతవార్త** త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో ఉమ్మడి కూటమి ఘన విజయం సాధిస్తుందని, త్వరలోనే రాష్ట్రానికి మంచి రోజులు రానున్నాయని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ అన్నారు. గురువారం పంగులూరు మండలం ముప్పవరం గ్రామంలోని టీడీపీ కార్యాలయంలో ధేనువుకొండ, పేరాయపాలెం, మోదేపల్లి, కుంకుపాడు, కొటికలపూడి, తిమ్మాయపాలెం, రామాయపాలెం, వేలమూరిపాడు, కొంగపాడు, మణికేశ్వరం, విప్పర్లవారిపాలెం, నాగులపాడు, జార్లపాలెం, చెర్వుకొమ్ముపాలెం, బొమ్మనంపాడు, ఉప్పలపాడు, గోవాడ గ్రామాల టీడీపీ శ్రేణులతో గ్రామాల వారీగా ఎమ్మెల్యే రవికుమార్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బూత్ ఇన్‌చార్జిలు, పేజీనేస్తం సభ్యులు, ఓటర్‌లిస్ట్ పట్ల అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ప్రజలు వ్యవస్థలో, విధానాల్లో మార్పు కోరుకుంటున్నారని, రాబోవు ఎన్నికలలో ఉమ్మడి కూటమి ఘన విజయం సాధించబోతున్నామని తెలిపారు. జగన్‌రెడ్డి పాలనలో ఏ.పీ ప్రజలు చాలా కష్టాలు పడ్డారని, వ్యవస్థలో మార్పు విధానాల్లో మార్పును ఏ.పీ ప్రజలు కోరుకుంటున్నారని, యువత భవిష్యత్‌కు కావాల్సిన నమ్మకం, భరోసాని ఈజగర్‌రెడ్డి ఈజన్మకు ఇవ్వలేదని అన్నారు. రాష్ట్రాన్ని జగన్ అప్పులు పాలు చేశాడని, ఒకటో తేది నాటికి ఎవరికి జీతాలు అందడంలేదని, తెదేపా అధికారంలోకి వస్తే ఉద్యోగులకు సకాలంలో వేతనాలు అందుతాయన్నారు. దివాళా తీసిన రాష్ట్రానికి జవసత్వాలు అందించాలనే లక్ష్యంతో మూడు పార్టీలు జత కట్టాయని తెలిపారు. పేదవాడి కడుపు నింపే అన్నా క్యాంటీన్లు అధికారంలోకి వచ్చిన తరువాత తెరుస్తామన్నారు. సాగు, తాగునీటి ప్రాజెక్టులను టీడీపీ ప్రారంభించిందని, ఆర్థిక అవరోధాలు ఉన్నప్పటికీ, విభజన తరువాత 2014 ఎన్నికలలో గెలిచిన తరువాత ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. ఐదేళ్లలో టీడీపీ సాగునీటి రంగానికి రూ.68వేలకోట్లు ఖర్చు చేసింది, నీటి లభ్యత ఉంటేనే ఏ ప్రాంతంలోనైనా పరిశ్రమలు వచ్చి అభివృద్ధి చెందుతాయన్నారు. అధికారంలోకి వచ్చిన తరువాత 20లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం... ఉద్యోగాలు వచ్చే వరకు ప్రతి నెల రూ.3వేల నిరుద్యోగ భృతి ఇస్తామని, తల్లికి వందనం ద్వారా ఎన్డీయే ప్రభుత్వం పాఠశాలలకు వెళ్లే ప్రతి విద్యార్థికి సంవత్సరానికి రూ.15వేలు అందచేస్తామన్నారు. అన్నదాత పథకం ద్వారా రైతులకు ఏటా రూ.20వేలు, దీపం పథకం కింద ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తామన్నారు. 18 నుండి 59 ఏళ్ల మధ్య ఉన్న మహిళలకు ఆడబిడ్డ నిధి ద్వారా నెలకు 1500లు, ఆర్టీసి బస్సులో మహిళలకు ఉచితంగా ప్రయాణం కూడా కల్పిస్తామని తెలిపారు. బి.సి వర్గాలకు 50ఏళ్ల నుండే పింఛన్ పథకం.. మహిళలకు కలలకు రెక్కలు పథకం కింద వడ్డీలేని రుణాలు అందించి వారిలో నైపుణ్యాన్ని పెంపొందించేందుకు కృషి చేస్తామని, వైకాపా వ్యతిరేకంగా చేస్తున్న ఈ పోరాటంలో మనతో కలిసి వచ్చే ప్రజల గొంతుకే ప్రజాగళంమని, ఈ ప్రజాగళానికి వైసీపీ బంగాళా ఖాతంలో కలిసిపోవడం ఖాయమని ఎమ్మెల్యే రవికుమార్ పేర్కొన్నారు.

# సూరారెడ్డిపాలెం వద్ద కారు అదుపు తప్పి ముగ్గురు మృతి

**టంగుటూరు, మార్చి 28, ప్రభాతవార్త** మండలంలోని సూరారెడ్డిపాలెం జాతీయ రహదారి వద్ద గురువారం వేకువజామున 6.30గంటల సమయంలో డ్రైవర్ నిద్రమత్తులో ఉండగా కారు అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొట్టగానే కారు బోల్తా పడి ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందిగా.. మరో ఇరువురిలో డ్రైవర్, చిన్న బాబు క్షతగాత్రులై ఒంగోలు సమీపంలోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలిసిన వెంటనే టంగుటూరు ఎస్సై తన సిబ్బందితో కారులో ఇరుక్కుపోయి మృతిచెందిన వారిని బయటకు తీసి మరో ఇరువురిని బయటకు తీశారు. వీరంతా విజయవాడ నుండి కందుకూరు వైపుకు బయలుదేరి వెళ్తుండగా మార్గమధ్యంలోని సూరారెడ్డిపాలెం డ్రైవర్ నిద్రావస్తలో ఉండగా కారు అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొట్టగానే బోల్తా ప్రమాదం చోటుచేసుకుంది.
ఈ ప్రమాదంలో రాయని అరుణ(50), తలపునేని దివ్య భర్త వినోద్(28), గుల్లపల్లి శ్రావణి(22)లు మృతి చెందారు



గురువారం రాత్రి కదిరిలో ఇఫ్తార్ విందులో పాల్గొన్న చంద్రబాబు

# ముస్లింల అభివృద్ధికి కృషి చేసేది టిడిపియే

## -కదిరి ఇఫ్తార్ విందులో చంద్రబాబు

**అమరావతి, మార్చి 28, ప్రభాతవార్త ప్రతినిధి:** కదిరి పట్టణంలో ఎస్ఆర్ఎస్‌టి కళాశాల మైదానంలో ముస్లిం సోదరులతో కలిసి టిడిపి అధినేత చంద్రబాబునాయుడు గురువారం రాత్రి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ముస్లింలతో కలిసి ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం చంద్రబాబుమాట్లాడుతూ, రంజాన్ మాసం ఎంతో పవిత్రమైందని, చిత్తశుద్ధితో ముస్లిం సోదరులు దీక్షలు చేస్తారని అన్నారు. ప్రజలు గెలిచి రాష్ట్రం నిలిచేందుకు మీ అందరి సహకారం కోరుతున్నానని అన్నారు. రాష్ట్ర భవిష్యత్‌ను దృష్టిలోపెట్టుకుని ఎన్డీయేలో టిడిపి, జనసేన, చేరాయని తెలిపారు.. ముస్లిం అభివృద్ధికి కృషి చేసేది టిడిపియే అని అన్నారు. 1995 -2004వరకు ముస్లింలకు అనేక పథకాలను ప్రవేశపెట్టామని తెలిపారు. హజ్ హౌస్‌ల నిర్మాణం, హజ్ యాత్రకు ప్రయాణ సౌకర్యం కల్పించటంతోపాటు ఉర్దూను రెండో భాషగా ప్రకటించామని అన్నారు.. 2014 లో అధికారంలోకి వచ్చాక కడప, విజయవాడలో హజ్ హౌస్‌ల నిర్మాణాన్ని చేపట్టామని తెలిపారు.. 90శాతం మనం పూర్తిచేస్తే 10 శాతం జగన్ ప్రభుత్వం పూర్తి చేయకుండా వదిలేసిందని అన్నారు. కర్నూలులో ఉర్దూ యూనివర్సిటీని నెలకొల్పామని, మౌజనన, ఇమామ్‌లకు గౌరవ వేతనప విధానాన్ని తీసుకొచ్చామన్నారు.. పేద ముస్లింలకు రంజాన్ తోఫా అందించామని తెలిపారు..భవిష్యత్‌లోనూ ముస్లిం సోదరులకు అనేక సంక్షేమ పథకాలు తీసుకొస్తామని చంద్రబాబు తెలిపారు.. రాష్ట్రాన్ని ఐదేళ్లలో జగన్ కోలుకోలేని దెబ్బతీశారని, రాష్ట్రాన్ని కాపాడేందుకే టిడిపి, జనసేన, బిజెపి కలిసి పోటీచేస్తున్నాయని తెలిపారు.. అందరి కోసం పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నా..ఆశీర్వదించండి.. అని చంద్రబాబు కోరారు.

# రాష్ట్రాన్నికాపాడుకునే లక్ష్యంతోనే టిడిపి, జనసేన, బిజెపిల పొత్తు

## -జగన్ అరాచక ప్రభుత్వాన్ని కూలదోయటానికి జనమంతా సిద్ధం : చంద్రబాబు

**అమరావతి, మార్చి 28, ప్రభాతవార్త ప్రతినిధి:** దివంగత నేత వివేకానందరెడ్డి కుమార్తె సునీత తెలంగాణ హైకోర్టు వద్ద పత్రికా విలేకరుల సాక్షిగా అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పే దమ్ము, ధైర్యం జగన్‌కు ఉందా? అని టిడిపి అధినేత చంద్రబాబు సూటిగా ప్రశ్నించారు. కదిరి ప్రజాగళం సభకు భారీగా తరలివచ్చిన ప్రజల నుద్దేశించి ఆయన మాట్లాడారు.. పులివెందులలో వైఎస్ వివేకాపై వేసిన గొడ్డలి వేటు శబ్దం సమీపంలో ఉనన్న కదిరికి విన్పించిందన్నారు.. వివేకాను ఎవరు, ఎందుకు, ఎలా చంపారో ఆనాటి ఆక్రందనలు విన్న కదిరి ప్రజలే సాక్ష్యం అన్నారు. చిన్నాన్న అంటే తండ్రితో సమానమని, బంధాలు,బంధుత్వాలకు మీకు అర్థం తెలుసా? అని ప్రశ్నించారు. చిన్నాన్న చనిపోతే ఆ చావువెనుక ఉన్న కుట్రలను ఇప్పటివరుకు నిర్ధారించలేదన్నారు. న్యాయం కోసం పోరాడుతున్న చిన్నాన్న కుమార్తె పైనే నిందలు వేయటం న్యాయమా? అని ప్రశ్నించారు.

# సినీ నటుడునవీన్ పోలిశెట్టికి అమెరికాలో యాక్సిడెంట్

**హైదరాబాద్, మార్చి 27:** 'జాతిరత్నాలు' ఫేమ్ నవీన్ పోలిశెట్టికి అమెరికాలో యాక్సిడెంట్ అయినట్లు సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతోంది.ప్రస్తుతం నవీన్ అమెరికాలో ఉన్నారు. అమెరికా వీధుల్లో బైక్‌పై వెళ్తున్న సమయంలో స్కిడ్ అయి ఆయన కింద పడిపోయినట్లు సమాచారం. ఈ ప్రమాదంలో నవీన్ చేతికి ఫ్రాక్చర్ అయిందని చెపుతున్నారు. గాయం తీవ్రత కొంచెం ఎక్కువగా ఉండడంతో రెండు నెలల పాటు విశ్రాంతి తీసకోవాలని డాక్టర్లు సూచించినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో కొంత కాలంపాటు షూటింగులకు నవీన్ దూరంగా ఉండబోతున్నారు. మరోవైపు ఈ వార్త నవీనా లేదా ఆయన టీమ్ అధికారికంగా స్పందించాల్సి ఉంది.

# గుడ్‌ఫ్రైడే,ఈస్టర్ శుభాకాంక్షలు తెలిపిన సీఎం జగన్

**విజయవాడ, మార్చి28 ,ప్రభాతవార్తప్రతినిధి** :కరుణామయుడైన ఏసు క్రీస్తు ప్రభువు జీవితమే త్యాగానికి చిహ్నమని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహరెడ్డి అన్నారు. గురువారం ఎక్స్ వేదికగా సీఎం జగన్ గ్రుడ్‌ఫ్రైడే, ఈస్టర్ శుభాకాంక్షలు చెబుతూ ట్వీట్ చేసారు. ప్రభువును శిలువవేసిన గుడ్‌ఫ్రైడే రోజు, ఆ తరువాత ఆయమరణాన్ని జయించిన పునరుజ్జీవించిన రోజు ఈస్టర్ అన్నారు. ఈ రెండు మానవాళి చరిత్రను మలుపులు తిప్పిన ఘట్టాలు అని సీఎం జగన్ అన్నారు. మానవళి పట్ల ప్రేమ, నిస్సహాయుల పట్ల కరుణ, శత్రువుల పట్ల క్షమ, ఆకాశమంతటి సహనం, అవధులేని త్యాగం ఇవన్ని తన జీవితం, బోధనలు ద్వారా జీసెస్ లోకానికి ఇచ్చిన సందేశాలు అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు .ప్రజల కోసం,ప్రపంచం కోసం క్రీస్తు గొప్ప మార్గదర్శనం చేసారు. సేవలో దైవాన్ని చూడాలని ఆయన ఆదేశించారన్నారు. పొరుగువారిని ప్రేమించమని చెప్పిన పవిత్రుడు అన్నారు.

# డిప్యూటి ఎడ్యుకేషన్ ఆఫీసర్ పోస్టుల భర్తీ స్క్రీనింగ్ పరీక్ష వాయిదా

**విజయవాడ,మార్చి28,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో 30 ఉప విద్యాశాఖాధికారుల ఉద్యోగాల భర్తీకి నిర్వహించే స్క్రీనింగ్ పరీక్షను ఏపీపీఎస్సీ వాయిదా వేసింది. ఇప్పటికే నిర్ణయించిన షెడ్యూల్‌ను అనుసరించి ఏప్రిల్13న ఈ పరీక్ష జరుగాల్సి ఉంది. సార్వత్రిక ఎన్నికలు,డీఎస్సీ పరీక్షలు ఉండటంతో పాటు అభ్యర్థుల విజ్ఞప్తి మేరకు రీషెడ్యూల్ చేస్తున్నట్లు తెలిపింది. ఈ స్క్రీనింగ్ పరీక్షను మే 25న నిర్వహిస్తామని ఏపీపీఎస్సీ అధికారులు వెల్లడిస్తామని తెలిపారు. ఈ పరీక్ష వాయిదాకు సంబంధంచిన పూర్తి సమాచారాన్ని ఏపీపీఎస్సీ వెబ్‌సైట్‌లో ఉంచినట్లు తెలిపింది. డిప్యూటీ ఎడ్యుకేషన్ ఆఫీసర్ పోస్టులను భర్తీ చేసేందుకు జనవరిలో ఆన్‌లైన్ ద్వారా ఎపీపీఎస్సీ దరఖాస్తులను స్వీకరించింది. మరో పక్క వచ్చే నెలలో డిఎస్సీ పరీక్షలు నిర్వహించేందుకు సంబంధిత శాఖ నిర్ణయించింది. అయితే ఈ పరీక్షల నిర్వహణకు ఎన్నికల కమీషన్ తమ అనుమతి తప్పని సరి అని ఇప్పటికే స్పష్టం చేసింది. ఆ దిశలోనే ఎలక్షన్ కమీషన్ అనుమతిని తీసుకుని డీఎస్సీని నిర్వహించే దిశలో ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. ఇందుకు సంబంధించి రెండు ,మూడు రోజుల్లో స్పష్టమైన ప్రకటన వచ్చే అవకాశం ఉంది. ఇప్పటికే ఏపీ హైకోర్టు డీఎస్సీ పరీక్షల నిర్వహణపై మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేమని స్పష్టం చేసింది. ఈ పరీక్షల నిర్వహణకు ఇసి అనుమతి రావాల్సి ఉంది.

# రాష్ట్రంలో ఎండిన 20 లక్షల ఎకరాల పొలాలు



ఎండిన పొలాల వద్ద రైతుతో మాట్లాడుతున్న కెటిఆర్

## ఢిల్లీకి జాతర చేస్తున్న సిఎం రేవంత్‌రెడ్డి

## ఎండిన పొలాలకు ఎకరానికి 15 వేలు ఇవ్వాలి

## బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

**సిరిసిల్ల బ్యూరో, మార్చి 28, ప్రభాతవార్త:** కెసిఆర్‌పై కోపంతో కాళేశ్వరం నుంచి నీళ్లను ఎత్తిపోయక రైతులను ఆగం చేస్తున్నారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామరావు ఆరోపించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళపల్లి మండలంలోని సారంపల్లి గ్రామంలో ఎండిన వరి పొలాలను కెటిఆర్ పరిశీలించి రైతులతో మాట్లాడారు. ఈ సదర్బంగా ఆయన మాట్లాడుతూ కెసిఆర్ పిలుపు మేరకు తెలంగాణలో ఎండిపోయిన వరి పంటలను పరిశీలించి రైతులకు భరోసా కల్పిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో నీళ్లు లేక సుమారు 20 లక్షల ఎకరాల వరి పంటలు ఎండిపోయాయని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నిర్లక్ష్యం మూలంగానే రైతులు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. రైతులు అడుగకున్న అధికారంలోకి వస్తున్నామని రుణాలు తీసుకోని వారు కూడ తీసుకోవాలని వెంటనే 2 లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పింది రేవంత్ రెడ్డని నాలుగు నెలలు గడుస్తున్న రుణమాఫీ ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. మరోవైపు రైతులకు బ్యాంకులు అప్పు చెల్లించాలని నోటీసులు పంపిస్తున్నారని తెలిపారు. యాసంగి పంట కోసం అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం 7 వేల కోట్లు పెట్టిపోతే ఆ సొమ్ము రైతులకు ఇవ్వకుండ కాంట్రాక్టర్‌లకు చెల్లించారని ఆరోపించారు. ప్రస్తుతం రైతుల పరిస్థితి చూస్తుంటే గోస అనిపిస్తుందన్నారు. పోయిన సారి ఈ సమయంలో కాళేశ్వరం నుంచి నీటిని ఎత్తిపోసి చెరువులు, కుంటలు కెసిఆర్ నింపారని మేడిగడ్డ మూడ పిల్లర్లు కుంగిపోతే వాటిని రిపేర్ చేయడం లేదని విమర్శించారు. కుంగిపోయిన పిల్లర్ల వద్ద కాపర్ డ్యాం కట్టి సముద్రంలో కలుస్తున్న నీటిని తెస్తే ఈ దుస్థితి ఉండేది కాదని కెటిఆర్ అన్నారు. కాళేశ్వరం, కెసిఆర్‌పై కడుపు మంటతో మేడిగడ్డను రిపేర్ చేయకుండ నిర్లక్ష్యంగా ఉండడంతో ఈ రోజు పొలాలు ఎండిపోయే పరిస్థితి వచ్చిందన్నారు. లక్షలాది ఎకరాలు ఎండిపోయి రైతులు బాదపడే పరిస్థితి నెలకొందన్నారు. కౌలు రైతులకు, రైతు కూలీలకు ఇస్తానన్న డబ్బులు ఇవ్వడం లేదని విమర్శించారు. సిఎం రేవంత్ రెడ్డికి పంట పొలాల వద్దకు వచ్చి రైతులను పరామర్శించే తీరిక లేకుండ పోయిందని ఆరోపించారు. రేవంత్ రెడ్డి ఢిల్లీకి నాలుగు నెలలుగా ఎక్కే విమానం దిగే విమానం అన్నట్లు జాతర మాత్రమే చేయడం తప్ప రైతుల పొలాలు చూసిన పాపాన పోవడం లేదన్నారు. వెంటనే ప్రభుత్వం రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయాలని, రైతు భరోసా కింద ఇస్తానన్న 15 వేలు ఇచ్చి మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు.

# ఏప్రిల్ 6న తుక్కుగూడ వేదికగా లోక్‌సభ ఎన్నికల సమరశంఖం

## కాంగ్రెస్ అగ్రనేత రాహుల్, ఎఐసిసి అధ్యక్షుడు ఖర్గే హాజరు

## తెలుగులో పాంచ్ న్యాయ్ గ్యారంటీల మేనిఫెస్టో విడుదల

## కొండగల్‌లో 25వేల మంది హాజరుకు సిఎం ఆహ్వానం

**హైదరాబాద్, మార్చి 28, ప్రభాతవార్త:** హైదరాబాద్ శివారు తుక్కుగూడ వేదికగా ఏప్రిల్ 6న కాంగ్రెస్ మరోమారు లోక్‌సభ ఎన్నికల శంఖారావం పూరించనుంది. ఈ సభకు ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే అగ్రనేత రాహుల్‌గాంధీతోపాటు పలువురుఏఐసిసి నేతలు పాల్గొంటున్నారు. తెలంగాణలో 17 లోక్‌సభ నియోజకవర్గాల ఉండగా ఇప్పటి వరకు 13 లోక్‌సభ నియోజకవర్గాలకు చెందిన అభ్యర్థులను ప్రకటించారు. ఇంకా నాలుగు నియోజకవర్గాల అభ్యర్థుల ఎంపిక కోసం ఆదివారం సమావేశం కానున్నారు. ఏప్రిల్ 6 వరకు అభ్యర్థుల ఎంపిక జరిగితే అక్కడే 17 మంది ఎంపిల పరిచయ కార్యక్రమం ఉంటుంది. కొండగల్ నియోజకవర్గం నుంచి 25వేల మంది ఈ సభకు హాజరుకావాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆహ్వానించారు.

భారత్‌జోడో న్యాయాత్ర ముగింపు సందర్బంగా ముంబాయిలో విడుదల చేసిన ఐదుగ్యారెంటీల మేనిఫేస్టోను తెలుగులో తుక్కుగూడలలో విడుదల చేసే అవకాశం ఉంది. ఎన్నికల షెడ్యూల్ వెలువడిన తరువాత రాష్ట్రంలో ఈ సభతో ఎన్నిక ప్రచార వేగం పెంచే అవకాశం ఉంది. ముఖ్యమంత్రి టిపిసిసిఅధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఇతర ముఖ్యనాయకులు కలిసి నిర్ణయం తీసుకున్నారు.

లోక్‌సభ ఎన్నికలలో 14 ఎంపి సీట్లు గెలుపొందేందుకు ఇప్పటికే మూడంచెల ఎన్నికల ప్రణాళికను తయారించి ఆచరణ దిశగా కసరత్తును టిపిసిసి అధ్యక్షుడు పకడ్బందిగా చేస్తున్నారు. తుక్కుగూడలో వంద ఎకరాల విస్తీర్ణం కలిగిన మైదానంలో గత సెప్టెంబర్ 17న విజయభేరి సభను నిర్వహించి అసెంబ్లీ ఎన్నికలలో విజయం సాధించి అధికారంలోకి కాంగ్రెస్ వచ్చింది. ఆనాటి విజయభేరి సభలో కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీ ఆరు గ్యారెంటీలను ప్రకటించారు. హైదరాబాద్‌లో సిడబ్ల్యుసి సమావేశానికి వచ్చిన అగ్రనేతలు బహిరంగసభలో పాల్గొన్నారు. సభ నుంచి నేరుగా ఒక్కొ అగ్రనేత తెలంగాణలోని మొత్తం అసెంబ్లీ నియోజకవర్గాలకు వెళ్ళి ఆనాటి రాత్రి బసచేసి తెల్లవారి సామాన్య కార్యకర్తలతో నియోజకవర్గంలో సమావేశాలు కూడా నిర్వహించారు.

పార్లమెంట్ ఎన్నికలలో తుక్కుగూడ సెంటిమెంట్ ఫలించి ఇండియా కూటమి అధికారంలోకి రావాలనే లక్ష్యంతో భారీ బహిరంగసభను ఏర్పాటు చేసేందుకు టిపిసిసి సిద్దమైంది. లోక్‌సభ ఎన్నికలలో జయకేతనం ఎగురవేసేలా ఐదు గ్యారెంటీ హామీలను తెలుగులో విడుదల చేస్తారు. మహిళలు ,బిసిలు ఎస్సీలుఎస్టీలు రైతులు నిరుద్యోగులు లక్ష్యంగా గ్యారెంటీలు ఉన్నాయి. టిపిసిసి గతంలో మాదిరిగానే మూడువందల మంది నాయకులు కూర్చొనే రీతిలో వేదికను ఏర్పాటు చేయనున్నారు.

# ఎంపి అవినాశ్ ముందస్తు బెయిల్ రద్దు పిటిషన్‌పై హైకోర్టులో విచారణ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 28:** మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో.... ఎంపీ అవినాష్‌రెడ్డికి ఇచ్చిన ముందస్తు బెయిల్ రద్దు చేయాలని దాఖలైన పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. కేసులో అప్రూవర్‌గా మారిన దస్తగిరికి బెయిల్ రద్దు చేయాలని కోరే అధికారం లేదని ఆవినాష్ తరపు న్యాయవాది వాదించారు. నెల రోజు క్రితమే ఎన్ఐఏ కేసులో అప్రూవర్ వేసిన పిటీషన్‌ను డివిజన్ బెంచ్ అనుమతించిందని హైకోర్టు పేర్కొంది. అప్రూవర్‌కు అడిగే హక్కు ఉందని డివిజన్ బెంచ్ తీర్పులో స్పష్టంగా ఉందని తెలిసింది. ఈ మేరకు దస్తగిరి పిటీషన్‌ను తిరస్కరించలేమని ధర్మాసనం స్పష్టం చేసింది. తదుపరి విచారణను ఏప్రిల్ 4కు వాయిదా వేసింది. మరోవైపు భాస్కర్‌రెడ్డి, ఉదయ్ కుమార్‌రెడ్డి బెయిల్ పిటీషన్లపై సిబిఐ కౌంటర్ దాఖలు చేయగా.... విచారణను హైకోర్టు ఏప్రిల్ 3కు వాయిదా వేసింది.

# డిఆర్‌టి బార్ అసోసియేషన్ అధ్యక్షుడుగా జి.కె.దేశ్‌పాండే

## ప్రధాన కార్యదర్శిగా డి.రాఘవులు



డిఆర్‌టి బార్ అసోసియేషన్ ఎన్నికల్లో విజయం సాధించిన వారిలో జి.కె.దేశ్ పాండే, డి.రాఘవులు, ఎన్.వి. సుబ్బారాజు తదితరులు

**హైదరాబాద్, మార్చి 28 ప్రభాత వార్త:** బార్ అసోసియేషన్ అధ్యక్షుడుగా సీనియర్ న్యాయవాది జి.కె.దేశ్‌పాండే ఎన్నికయ్యారు. గురువారం డిఆర్‌టి బార్ అసోసియేషన్ ఎన్నికలు నగరంలోని త్రివేణి కాంప్లెక్స్‌లో జరిగాయి. అధికారుల పర్య వేక్షణలో ఈ ఎన్నికలు ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరిగాయి. అనంతరం ఓట్ల లెక్కింపు నిర్వహించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా జి.కె.దేశ్‌పాండే మరో సీనియర్ న్యాయవాది బి.సంజయ్ కుమార్‌పై పోటీ చేసి విజయం సాధించారు. ఓట్ల లెక్కింపులో జి.కె.దేశ్‌పాండేకు 24 ఓట్లు రాగా, బి.సంజయ్‌కుమార్‌కు 23 ఓట్లు వచ్చాయి. హోరాహోరీగా సాగిన కౌంటింగ్‌లో 1 ఓటు మెజారిటీతో దేశ్‌పాండే విజయం సాధించారు. అలాగే ఉపాధ్యక్షుడుగా ఎన్.వి.సుబ్బరాజు, జి.పూర్ణిమ పోటీ పడ్డారు. వీరిలో ఎన్‌వి సుబ్బారాజు 25 ఓట్లు సాధించి ఉపాధ్యక్షుడిగా విజయం సాధించారు. జాయింట్ సెక్రటరీగా కె.కల్యాణ్ చక్రవర్తి, ట్రెజరర్‌గా అదిరన్ కిరణ్ రాజ్, లైబ్రేరియన్‌గా టి.రణ్‌దీర్‌సింగ్, ఎగ్జిక్యూటీవ్ మెంబర్లుగా ఎ.నరేష్, జె.నరేంద్రకుమార్, శ్రవణ్‌కుమార్ రాగి గెలుపొందారు. కాగా, ఈ ఎన్నికల్లో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా డి.రాఘవులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీగా సిహెచ్ కిషోర్, ఎగ్జిక్యూటీవ్ మెంబర్లుగా జి.పుష్కల, పి.రాజేశ్వరిలు ఏకగ్రీవంగా ఎన్నికకావడం విశేషం. డిఆర్‌టీ బార్ అసోసియేషన్‌లో మొత్తం 49 ఓట్లు ఉండగా, 47 మంది ఓటు వినియోగించుకున్నారు. సీనియర్ న్యాయవాది శ్రీనివాస్‌రెడ్డి, అభయ్‌సింగ్, పిఎస్ఎన్ రవీంద్రతో సహా పలువురు ఓటింగ్‌లో పాల్గొన్నారు. ఈ సందర్బంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దేశ్‌పాండే మాట్లాడుతూ అసోసియేషన్ అభివృద్ధికి అందరి సహకారంతో పాటు పడతానని పేర్కొన్నారు. న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. డిఆర్‌టి బార్ అసోసియేషన్ అధ్యక్షుడుగా ఎన్నిక కావడానికి సహకరించిన న్యాయవాదులకు కృతజ్ఞతలు తెలిపారు. కాగా, ఈ ఎన్నికలకు ఎన్నికల నిర్వహణ అధికారులుగా కె.బుచ్చిబాబు, పి.రాజేశ్వరి, ఎన్.శ్రీకాంత్‌లు వ్యవహరించారు

# మూడు నెలలుగా వేతనాలు లేక వైద్య విధానపరిషత్ ఉద్యోగుల ఇబ్బందులు

## ఏప్రిల్ 1 నుంచి నిరవధిక సమ్మెకు పిలుపు

**హైదరాబాద్, మార్చి 28, ప్రభాతవార్త :** తెలంగాణ వైద్య విధాన పరిషత్ పరిధిలోని ఏరియా ఆసుపత్రులు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో పని చేస్తున్న ఉద్యోగులు గత మూడు నెలలుగా వేతనాలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే ఇవ్వాలని గురువారం టీవీవీపి కమిషనర్ డా.అజయ్ కుమార్‌కు వినతిపత్రం సమర్పించినట్లు తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిం ఎం.నరసింహా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో చాలా ఆసుపత్రులలో నాలుగైదు నెలలుగా జీతాలు ఇవ్వడం లేదనీ, హైదరాబాద్‌లోని ఆసుపత్రుల్లో మూడు నెలలుగా జీతాలు ఇవ్వడం లేదని తెలిపారు. పెండింగ్ బకాయిల విడుదలకై ఈనెల 26 నుంచి గంట పాటు అన్ని ఆసుపత్రుల్లో నిరసన తెలుపుతున్నామనీ, ఈనెల 31 లోగా పూర్తి జీతాలు చెల్లించని పక్షంలో ఏప్రిల్ 1 నుంచి నిరవధిక సమ్మె నిర్వహించనున్నట్లు కమిషనర్‌కు వెల్లడించారు. అతి తక్కువ జీతాలతో పని చేస్తున్న పేషెంట్ కేర్, సెక్యూరిటీ సిబ్బంది జీతాలు లేక విద్యా సంవత్సరం ముగుస్తున్నందున పిల్లలకు ఫీజులు, నిత్యావసర వస్తువులు సైతం కొనుక్కునేందుకు జీతాలు లేక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. కాగా,_ టీవీవీపి కమిషనర్ డా.అజయ్ కుమార్ మాట్లాడుతూ టీవీవీపీ ఉద్యోగుల పెండింగ్ వేతనాల విషయంపై హెల్త్ సెక్రటరీతో మాట్లాడతాననీ, తక్షణమే బడ్జెట్ రిలీజ్ చేసి జీతాలు అందే విధంగా తమ వంతు ప్రయత్నం చేస్తానని తెలిపారు. ఈ

# సింగరేణి కార్మికులను దోచుకున్న కెసిఆర్ ప్రభుత్వం

## ఐఎన్‌టియుసి నాయకుడు జనక్‌ప్రసాద్

**హైదరాబాద్, మార్చి 28, ప్రభాతవార్త:** కెసిఆర్ ప్రభుత్వం సింగరేణి డబ్బులు 18వేల కోట్లు ఉపయోగించుకొని కార్మికుల శ్రమను దోచుకున్నారని ఐఎన్‌టియుసి జాతీయ నాయకుడు జనక్ ప్రసాద్ ఆరోపించారు. గాంధీభవ్‌లో విలేఖరులతో మాట్లాడుతూ కెసిఆర్ అధికారంలోకి వచ్చినాక 20వేల ఉద్యోగులను సింగరేణి సంస్థనుంచి తొలగించాడని విమర్శించారు. సింగరేణి కార్మికుల కోసం సూపర్ స్పెషాల్టీ ఆసుపత్రిని ఏర్పాటు చేస్తామని అన్నారు ఏర్పాటు చేయలేదని ఎద్దేవా చేశారు. రాహుల్‌గాంధీ ఎన్నిక ముందు సింగరేణి కార్మికుల సమస్యలను తెలుసుకున్నారని ప్రపంచంలో అత్యధిక పవర్ ఉత్పత్తికి ఉపయోగపడే బొగ్గు మన వద్ద ఉందని ఆయన తెలిపారు. కార్మికుల జీతాలు పెంచలేదు.కాళేశ్వరం వడ్డీ వెయ్యి ఏళ్ళు పంటల ఆదాయం తో కట్టలేమని ఆయన ఆవేదన చెందారు. బిజెపి కులం మతం రాజకీయాలు చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ హయాంలో 72వేల కోట్ల రుణాలు రైతులకు మాఫీ చేశారని మోడీ ఏం చేశారో చెప్పాలని అన్నారు.రైతు వ్యతిరేక చట్టాలపై కెసిఆర్ ఎందుకు మాట్లాడటంలేదని ఆయన ప్రశ్నించారు.

# పార్ట్‌టైమ్ ఉద్యోగాల స్కామ్.. రూ.32.34 కోట్లు జప్తు

## భాగ్యనగరంలో బయటపడిన భారీ స్కామ్.. రంగంలోకి ఇడి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 28:** భాగ్యనగరంలో భారీ స్కామ్ వెలుగు చూసింది. నిరుద్యోగుల అవసరాలనే ఆసరాగా చేసుకుని అందినకాడికి కేటుగాళ్లు దోచేసుకున్నారు. పార్ట్‌టైమ్ ఉద్యోగాల పేరుతో భారీ మోసానికి తెరలేపారు. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా రూ.524 కోట్లు దోచేశారు. ఒక్క హైదరాబాద్‌లోనే కాదు దేశ వ్యాప్తంగా నిరుద్యోగులకు నిందితులు కుచ్చుటోపీ పెట్టారు.హైదరాబాద్ సిసిఎస్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తుండగా... ఈ కేసు ఆధారంగా ఈడీ రంగంలోకి దిగింది. దుబాయ్‌లో నుంచి ఆపరేట్ చేస్తున్న పార్ట్‌టైమ్ ఉద్యోగాల ముఠాపై ఈడీ కొరడా ఝుళిపించింది. స్కామ్‌లో 580 ఖాతాల్లోని రూ.32.34 కోట్లు అటాచ్ చేసినట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) తెలిపింది. పార్ట్‌టైమ్ జాబ్‌ల పేరుతో జరిగిన మోసాలపై హైదరాబాద్ సైబర్ క్రైమ్ స్టేషన్‌లో 50కి పైగా ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. వీటి ఆధారంగా ఈడీ దర్యాప్తు చేస్తోంది. సైబర్ నేరగాళ్లు వాట్సాప్,టెలిగ్రామ్ ద్వారా నిరుద్యోగులకు వల వేశారు. హోటల్స్,టూరిస్ట్ వెబ్‌సైట్లు,రిసార్టులు వంటి వాటికి రేటింగ్ ఇస్తే ఆదాయం వస్తుందని నమ్మించారు. బోగస్ మొబైల్ అప్లికేషన్లు సృష్టించి పెట్టుబడులు పెట్టించారు. యుఏఈలో ఉన్న కీలక నేరగాళ్లు ఇదంతా చేయిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. భారత్‌లో బ్యాంకు ఖాతాలు సేకరించి వాటిలో సైబర్ నేరాల ద్వారా వచ్చిన సొమ్మును ఆ ఖాతాలకు మళ్లిస్తున్నారు. ఇప్పటి వరకు 175 ఖాతాల ద్వారా 15 రోజుల్లోనే రూ.524 కోట్లు కాజేసినట్లు ఈడీ గుర్తించింది. వీటిని మరో 480 ఖాతాలకు మళ్లించి క్రిప్టో కరెన్సీ, హవాలా రూపంలో దేశం దాటిస్తున్నట్లు తేలింది. దుబాయ్‌కి బదిలీ చేసుకున్నట్లు ఈడీ గుర్తించింది. వాట్సాప్,టెలిగ్రామ్ యాప్‌ల ద్వారా పార్ట్‌టైం ఉద్యోగాల పేరుతో ప్రకటనలు ఇస్తారు.వీటికి ఆకర్షితులైన వారిని ఆయా గ్రూపేలలో యాడ్ చేస్తారు. ఫేక్ వెబ్‌సైట్, యాప్ ఇచ్చి బాధిత వ్యక్తుల మొబైల్ ఫోన్లలో డౌన్‌లోడ్ చేయిస్తారు. వాటిలో లాగిన్ అవ్వాలంటే బ్యాంక్ వివరాలు,సహా కీలక సమాచారం అందించాల్సి ఉంటుంది. ఆ తర్వాత వర్క్ పేరుతో కొన్ని టాస్కలు ఇస్తారు. తొలుత అందరినీ నమ్మిస్తూ డబ్బులు చెల్లిస్తారు. ఆ తర్వాత అసలు కథ మొదలు పెడతారు. అందిన కాడికి దోచేసుకుంటారు. ఇలా దేశ వ్యాప్తంగా 50కి పైగా కేసులు నమోదయ్యాయి.

# నిర్లక్ష్యానికి గురైన నీటిపారుదల ప్రాజెక్టులపై ప్రత్యేక శ్రద్ధ

## కడెంసహా 44 పెండింగ్ ప్రాజెక్టులకు త్వరలో మోక్షం

## ఇఎన్‌సి క్షేత్రస్థాయిలో పర్యటనలో అంచనా వ్యయాల మదింపు కసరత్తు

**హైదరాబాద్, మార్చి 28,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు ముందు ప్రతిపాధించిన 44 భారీ, మధ్యతరహా నీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణంకు తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్దను తీసుకుంటున్నది. తెలంగాణ ఆవిర్భావం తరువాత గత పది సంవత్సరాలుగా గత పాలకులకు ఆయకట్టు విస్తీర్ణం పెంచే ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేసి అక్రమ ఆదాయం సంపాదించిపెట్టే ప్రాజెక్టులను నిర్మించి ప్రజలపై అప్పుల భారం మోపారు. తెలంగాణ పునర్జీవనం కోసం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కంకణం కట్టుకోవడంతో నీటిపారుదలశాఖ ఇఎన్‌సి ఇటీవలే పదవి బాధ్యతలు స్వీకరించిన అనీల్ కుమార్ ఏసి గదులను వదలి నదిపరివాహక తీరంలో పరుగులు పెడుతున్నారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టుల పునరుద్దరణ సాధ్యాసాధ్యాలను ఆయన పరిశీలిస్తున్నారు. కడెం ప్రాజక్టుతో ఈ మహత్తర యజ్ఞం ప్రారంభమైంది. కడెం ప్రాజెక్టు గేట్లు మొరాయించి తరుచుగా లోతట్టు ప్రాంతాల ప్రజలను దినదినగండం నూరెళ్ళఆయుష్షుగా అనిశ్చితి గురి చేస్తున్నది. కడెం నీటి ప్రవాహం క్రమబద్దీకరణకోసం కడెంకు ఎగువన 51 కి.మి దూరంలో కుప్టి వద్ద 5.36 టిఎంసి నీటి సామర్థ్యంతో ప్రాజెక్టును నిర్మించాలని యోచిస్తున్నది. ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండ ప్రాంతంలో రిజార్వాయర్ నిర్మాణం కోసం పరిపాలన అనుమతులు పొందేందుకు డిటేల్డ్ ప్రాజెక్టు రిపోర్టు తయారు చేస్తున్నారు.భూసేకరణ వంటి అంశాలను కూడా లెక్కిస్తున్నారు. సుమారు 30నుంచి 40వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని సాగునీటి నిపుణులు భావిస్తున్నారు. కడెం ప్రాజెక్టు ఆధునీకరణకూడా యుద్ద ప్రాతిపదికన చేయడానికి అనీల్‌కుమార్ క్షేత్రస్థాయి పర్యటన ఉద్దేశ్యంలా ఉంది. కడెం ప్రాజెక్టు ఆధునీకరణఖు రూ.1323కోట్లు అంచనా వ్యయంతో ప్రతిపాదనలు చేసినా కొత్త గేట్లు కూడా బిగించలేదు. గత బిఆర్ఎస్ పాలకుల సొంత ఇంజనీరింగ్ తో తయారుచేసిన ఆప్రతిపాదనలు సిడబ్ల్యుసి పరిశీలినకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పంపారు. మేడిగడ్డ వంటి అనుభవంఎదురుకాకుండా ఇంజనీరునిపుణులు మాత్రమే డిజైన్ ఖరారు చేయాలని తెలుపగా వాటిని సవరణలు చేసి కడెం ప్రాజెక్టు పునరుద్దరణ ప్రణాళికను సిడబ్ల్యుసి సమ్మతి తెలిపింది. 1944లో నిజాం రాజు మీర్‌ఉస్మాన్ అలీఖాన్ కొండల మధ్య గోదావరి ఉపదని కడెం వద్ద ప్రాజెక్టును 18గేట్లతో నిర్మించారు .1958లో 1995లో2022లో భారీ వరదల కారణంగా దెబ్బతిన్నది.2023లో గేట్లు తెరుచుకోకపోవడంతో నీరు ప్రాజెక్టుపై నుంచి వాయిదా పడ్డాయి. గత ప్రభుత్వం లక్షల కోట్లు అప్పులు తెచ్చి ఖర్చు చేసినా పెండింగ్‌లో ఉన్న అత్యంత బహుళార్ధసాధప్రాజెక్టులను నిర్లక్ష్యం చేయడంతో తెలంగాణలో కరువు పరిస్థితులు వీడకుండా చేసింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలంగాణ పునిర్మాణం చేయడంలో భాగంగా కడెం పునరుద్దరణ దానితో సమకాలికమైన శ్రీశైలం ఎడమగట్టు ప్రాజెక్టు తొల ప్రధాన్యత ఇవ్వాలని చూస్తున్నారు. ఇఎన్‌సి అనీల్ కుమార్ కూడా అదే పనిలో ఉన్నట్లు తెలిసింది.

# నగరంలో కల్తీ మందులు స్వాధీనం

**హైదరాబాద్, మార్చి 28, ప్రభాతవార్త:** దేశంలో ఇప్పుడు కల్తీ రాజ్యం ఏలుతుంది. ఉప్పు దగ్గరి నుంచి చివరకు ఆరోగ్యాన్ని కాపాడుకొనే మందుల వరకు నకిలీవి మార్కెట్లో చలామని అవుతున్నాయి. ఇప్పుడు నగరంలోని గండిపేటలోని ఓ ఫార్మసీ దుకాణంలో ఫేక్ ఆయుర్వేద టాబ్లెట్స్‌ను డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ (డీసీఏ) అధికారులు స్వాధీనం చేసకున్నారు. పుప్పాలగూడలో ఆయుర్వేదానికి చెందిన పానియర్ టాబ్లెట్స్ రుమాటిజం వ్యాధికి మందు. ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ అధికారులు గుర్తించారు. ఇది డ్రగ్స్ అండ్ మ్యాజిక్ రెమెడీస్ చట్టం, 1954కి విరుద్దమని డీసీఏ డైరెక్టర్ జనరల్ వీజీ కమలాసన్‌రెడ్డి తెలిపారు. ముందస్తు సమాచారం మేరకు దాడిచేసి ఆరోగ్యానికి హాని కలిగించే పానియర్ టాబ్లెట్స్‌ను డీసీఏ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. దుకాణ యజమానిపై కేసు నమోదు చేసి చట్ట పరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. శేరిలింగంపల్లి డీసీఏ అధికారులు జరిపిన ప్రత్యేక దాడుల్లో ఈ ఔషధాన్ని గుర్తించారు. ఈ మందు పంజాబ్‌లోని లూథియానాలో విన్ ట్రస్ట్ ఫార్మాసూటికల్స్ లిమిటెడ్ దీనిని తయారు చేసిందని డీసీఏ తెలిపింది. శేరిలింగంపల్లి అసిస్టెంట్ డైరెక్టర్ అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో గండిపేట డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్ డి.శ్వేతబిందు ఈ దాడులు నిర్వహించారు.

# రేపటితో ముగియనున్న ఎస్ఎస్‌సి ప్రధాన పరీక్షలు

## రెండు రోజులపాటు ఒఎస్ఎస్‌సి, ఒకేషనల్ పరీక్షలు

ఆరో రోజు 99.72 శాతం హాజరు

## ప్రభుత్వ పరీక్షల డైరెక్టర్ కృష్ణారావు

**హైదరాబాద్, మార్చి 28, ప్రభాతవార్త:** రాష్ట్రంలో జరుగుతున్న 10వ తరగతి పద్రాన పరీక్షలు రేపటి(శనివారం)తో ముగియనున్నాయి. అనంతరం ఏప్రిల్ 1, 2 తేదిల్లో ఓఎస్ఎస్‌సీ, ఒకేషనల్ పరీక్షలు జరగనున్నాయి. ఏప్రిల్ 3 నుంచి మూల్యాంకనం ప్రారంభం కానుంది. 10వ తరగతి వార్షిక పరీక్షల్లో భాగంగా ఆరవ రోజు సైన్స్ విభాగంలో సైన్స్ పార్ట్-2 బయలాజికల్ సైన్స్ పరీక్ష జరిగింది. పరీక్షను ఉదయం 9.30 గంటల నుంచి 11 గంటల వరకు నిర్వహించారు. గురువారం జరిగిన పరీక్షలో ఒక్క మాల్ ప్రాక్టీస్ కేసు కూడా నమోదైంది. ఒక సీఎస్‌ని, ఒక డీవోని, ఇద్దరు ఇన్విజిలేటర్లను పరీక్షల విధుల నుంచి తొలగించినట్టు ప్రభుత్వ పరీక్షల డైరెక్టర్ ఏ కృష్ణారావు ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఎస్‌సీ పరీక్షలు 2676 కేంద్రాల్లో కొనసాగుతున్నాయి. ఆరవ రోజైన గురువారం జరిగిన పరీక్షలకు 99.72 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారు. పరీక్షలకు 4,95,146 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 4,93,741 మంది హాజరయ్యారు. మరో 1405 మంది పరీక్షలకు హాజరు కాలేదు. ప్రైవేటు విద్యార్థులు 7524 నమోదు చేసుకోగా వారిలో 6587 మంది పరీక్షలకు హాజరు కాగా.. మరో 937 మంది గైర్హాజరయ్యారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఒక చీఫ్ సూపరింటెండెంట్, ఒక డిపార్ట్‌మెంటలన అధికారిని, కరీంనగర్ జిల్లాలో ఒక ఇన్విజిలేటర్‌ని, సంగారెడ్డి జిల్లాలో ఒక ఇన్విజిలేటర్‌ను విధుల నుంచి తొలగించారు.

# ‘సిఎంఆర్‌ఎఫ్’ చెక్కుల కేసులో నిందితులకు రిమాండ్

## వివిధ కోణాల్లో విచారిస్తున్న జూబ్లీహిల్స్ పోలీసులు

## కోట్ల రూపాయలు చెక్కులు, కమీషన్ల రూపంలో కాజేసినట్లు అనుమానం

**హైదరాబాద్, మార్చి 28, ప్రభాతవార్త:** సిఎంఆర్‌ఎఫ్ లబ్ధిదారులకు అందాల్సిన చెక్కులను కొల్లగొట్టిన అంశంలో అరెస్టైన 5గురు నిందితులకు కోర్టు రిమాండ్ విధించింది. దీంతో ప్రధాన నిందితుడు జోగుల నరేష్‌కుమార్‌తోపాటు బాలగోని వెంకటేష్, ఖమ్మజిల్లా కొణిజర్ల మండలానికి చెందిన కొర్లపాటి వంశీ, గోదావరిఖనికి చెందిన పులిపాక ఓంకార్‌లను జూబ్లీహిల్స్ పోలీసులు విచారిస్తున్నారు. వీరిని శుక్రవారం మరోసారి కోర్టులో హాజరు పరచనున్నట్లు జూబ్లీహిల్స్ సిఐ వెంకటేశ్వర్‌రెడ్డి తెలిపారు. ఈవ్యవహారంలో ప్రధాన సూత్రదారిగా వ్యవహరించిన నరేష్‌కుమార్ గతంలో మాజీ మంత్రి హరీష్‌రావు కార్యాలయంలో పనిచేయడంతో హరీష్‌రావు పిఏ అక్రమాలకు పాల్పడ్డారంటూ ప్రచారం జరిగింది. దీన్ని హరీష్‌రావు కార్యాలయం కూడా ఖండిస్తున్నట్లు ప్రకటించింది. చెక్కుల మిస్సింగ్‌పై డిసెంబర్ 17న నార్సింగ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపింది.



జె.నరేశ్,



కె.వంశీ

### లబ్ధిదారుడి ఫిర్యాదుతో వెలుగులోకి ..

సిఎం రిలీఫ్‌ఫండ్‌చెక్కు మంజూరైనా రాకపోవడంతో మెదక్‌జిల్లా పీర్ల తండాకు చెందిన రైతు రవినాయక్ ఆరా తీశారు. అయితే ఆయన పేరుపై సిఎంఆర్‌ఎఫ్ చెక్కు వచ్చిందని,సొమ్ముకూడా డ్రా అయ్యిందని తేలింది. దీంతో జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు లోతుగా దర్యాప్తు చేయగా నరేష్, వంశీ, వెంకటేష్, ఓంకార్‌లు కలిసి ఈనిర్వాకం చేసినట్లు వెలుగులోకి వచ్చింది.

### అసలేం జరిగింది..?

గత ప్రభుత్వంలో హరీష్‌రావు మంత్రికావడంతో ఆయన నియోజకవర్గంతోపాటు రాష్ట్రవ్యాప్తంగా ఇతర ప్రాంతాల వారు సిఎం రిలీఫ్‌ఫండ్ కోసం దరఖాస్తు చేసుకునేవారు. వారికి మంజూరైన చెక్కులు హరీష్‌రావు క్యాంప్ ఆఫీస్ ద్వారా పంపిణీ చేసేవారు. హైదరాబాద్‌లోకి కోకాపేట్‌లో ఉన్న ఈక్యాంప్ ఆఫీసులో మొట్టుగూడకు చెందిన జోగుల నరేశ్‌కుమార్ కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేశాడు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచి అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో డిసెంబర్ 6వ తేదీన హరీష్‌రావు తన క్యాంపు కార్యాలయాన్ని మూసేశారు. వివిధ ప్రాంతాల నుంచి లబ్దిదారులకు చెందిన 240 చెక్కులు ఆఫీసులోని మిగిలిపోవడంతో వాటిని తిరిగి సచివాలయంలోని సిఎంఆర్‌ఎఫ్ కార్యాలయంలో అప్పగించాల్సిందిగా నరేష్‌కుమార్ సూచించారు. ఇక్కడే నరేష్ తన తెలివితేటలను ప్రదర్శించారు. అసెంబ్లీలో అటెండర్‌గా పనిచేస్తున్న బాలగోని వెంకటేశ్, ఖమ్మంజిల్లా కొనిజర్ల మండలం బిఆర్ఎస్ నేత కొర్లపాటి వంశీ, గోదావరిఖనికి చెందిన పులిపాక ఓంకార్‌లతో కలిసి పథకం వేశాడు. ఓంకార్ ఈచెక్కులపై ఉన్న పేర్లను పోలిన పేర్లున్న ఇతర వ్యక్తులను గుర్తించి ..వారి ఖాతాల్లో చెక్కులు డిపాజిట్ చేయించారు. వారినుంచి నుంచి డబ్బులు ట్రాన్స్‌ఫర్ చేయించుకుని నలుగురూ పంచుకుంటూ వచ్చారు.

ఈ మధ్యకాలంలో తెలుగు ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్న సీక్వెల్ అంటే టిల్లు స్క్వేర్ అని చెప్పవచ్చు.. స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ హీరోగా నటించిన డీజే టిల్లు ఎంతటి ఘన విజయం సాధించిందో తెలిసిందే. ఈచిత్రం యువత, సినీప్రియుల్లో కల్ట్ ఫాలోయింగ్‌ను సంపాదించుకుంది.. దీంతో ఈచిత్రానికి సీక్వెల్‌గా వస్తున్న టిల్లు స్క్వేర్.. పై భారీ అంచనాలు ఏర్పడ్డాయి.. ఈచిత్రానికి సిద్ధ జొన్నలగడడ కథనం, సంభాషణలు అందించారు.. మల్లిక్‌రామ్ దర్శకత్వం వహించారు.. అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్‌గా నటించింది.. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య నిర్మించారు. ఈనెల 29న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా భారీ స్థాయిలో విడుదల కానుంది.. ఈ నేపథ్యంలో హీరో సిద్ధు జొన్నలగడ్డ గురువారం మీడియాతో మాట్లాడారు.



# థియేటర్లలో నవ్వులు పూయిస్తుంది..

**డీజే టిల్లు లాంటి భారీ విజయానికి సీక్వెల్‌గా వస్తున్న సినిమా కదా... ఏమైనా ఒత్తిడి ఉందా?**

డీజే టిల్లు సమయంలో ప్రేక్షకుల్లో అంచనాల్లేవు.. హీరో పాత్ర ఎలా ఉంటుంది అనేది ముందు తెలీదు.. అందుకే ఆ పాత్రను చూసి ప్రేక్షకులు సర్‌ప్రైజ్ అయ్యారు. ఇపుడు అదే పాత్రతో మరోసారి మ్యాజిక్ చేయాల్సి రావటంతో కాస్త ఒత్తిడి సహజం.. అయితే ఒత్తిడిని జయించి మెరుగైన అవుట్‌పుట్‌ను అందించటానికి కృషిచేశాం.

**ఈ సీక్వెల్ పాత్రకి కొనసాగింపుగా ఉంటుందా? లేక కథకు కొనసాగింపుగా ఉంటుందా?**

రెండింటికీ కొనసాగింపుగా ఉంటుంది.. పాత్ర కొనసాగింపు పూర్తిస్థాయిలో ఉంటుంది. కథ కొనసాగింపు కూడ కొంత ఉంటుంది కానీ.. అది పాత కథను గుర్తుచేస్తూ కొత్త అనుభూతిని ఇస్తుంది.. టిల్లు పాత్ర కూడ సీక్వెల్‌లో ఇంకా ఎక్కువ ఎనర్జిటిక్‌గా ఉంటుంది.. ఎందుకంటే ఈసారి ఇంకా పెత్త సమస్యలో ఇరుక్కుంటాడు.. ఆ సమస్య ఏంటి అనేది ఇపుడు చెప్పను.. థియేటర్‌లో చూసి ఎంజాయ్ చేస్తారు.. చాలా సర్‌ప్రైజ్‌లు, షాక్‌లు ఉంటాయి.. సినిమా అంతా నవ్వుకుంటూనే ఉంటారు. టిల్లు ఎక్కడా నవ్వడు.. కానీ అందరినీ ఫుల్‌గా నవ్విస్తాడు.

**మీకు అనుపమ లాంటి స్టార్ హీరోయిన్ తోడయ్యారు?**

కథలో ఏ పాత్రకు ఉండాల్సిన ప్రాధాన్యత ఆ పాత్రకు ఉంటుంది.. డీజే టిల్లులో కూడా హీరో, హీరోయిన్ రెండు పాత్రలకు ప్రాధాన్యత ఉంటుంది. ఇపుడు టిల్లు స్క్వేర్ కూడ అలాగే ఉంటుంది. హీరో పాత్ర లేకపోతే హీరోయిన్ పాత్ర పండదు..హీరోయిన్ పాత్ర లేకపోతే హీరో పాత్ర ఉండదు.

**త్రివిక్రమ్ ఏమైనా సూచనలు చేశారా?**

ఆయనకు సినిమాల్లో ఎంతో అనుభవం ఉంది.. అలాగే ఎన్నో పుస్తకాలూ చదివిన నాలెడ్జ్,. ఆయన లా నాలెడ్జ్ సంపాదించటం అంత తేలికైన విషయం కాదు. త్రివిక్రమ్‌గారి సలహాలు, సూచనలు కచ్చితంగా సినిమాకు హెల్ప్ అవుతాయి. అయితే ఆయన ఎపుడూ కథలో మార్పులు చెప్పలేదు. ఈ భాగం ఇంకా మెరుగ్గా రాస్తే బాగుంటుంది వంటి సలహాలు ఇచ్చేవారు.

**పార్ట్ 3 కూడా ఉంటుందా?**

సీక్వెల్ అనుకున్నపుడు లక్కీగా ఒక మంచి కథ తట్టింది.. అలాగే పార్ట్3కి కూడా జరుగుతుందేమో చూడాలి.. రెండు మూడు ఐడియాస్ ఉన్నాయి. చూడాలి ఏమవుతుందో. అయితే టిల్లు-3 కంటే ముందుగా మరో విభిన్న కథ రాసే ఆలోచనలో ఉన్నాను. ప్రస్తుతం నా దృష్టి అంతా టిల్లు స్క్వేర్ పైనే ఉంది.

**అసలు డీజే టిల్లు పాత్ర ఎలా పుట్టింది?**

టిల్లు పాత్ర నా ఆలోచనలు, నేను చూసిన అనుభవాల నుంచి పుట్టింది. టిల్లుకి, నాకు ఒక్కటే తేడా.. టిల్లు తన మనసులో ఉన్నవన్నీ బయటకు అంటాడు. నేను మనసులో అనుకుంటాను అంతే తేడా.

## 'సముద్రుడు' ట్రైలర్



శ్రీకీర్తన ప్రొడక్షన్స్ పతాకంపై రమాకాంత్,అవంతిక, భానుశ్రీ హీరో హీరోయిన్లుగా నగేష్‌న నారదాసి దర్శకత్వంలో బదావత్ కిషన్ నిర్మిస్తున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ సముద్రుడు.. అన్ని కార్యక్రమా లు పూర్తిచేసుకుని విడుదలకు సిద్ధమైంది.. ఈ నేపథ్యంలో గురు వారం ఫిల్మ్‌ఛాంబర్‌లో చిత్ర యూనిట్ ట్రైలర్‌ను విడుదల చేశారు.. తలకోన ప్రొడ్యూసర్ శ్రీధర్‌రెడ్డి, దర్శకుల సంఘం అధ్యక్షుడు వీరశంకర్, దర్శకులు సముద్ర, ప్రముఖ నిర్మాతలు రామ సత్య నారాయణ, ముత్యాల రాందాస్, పీపుల్ మీడియా ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ కాసుల శ్రీధర్, చిత్రకో ప్రొడ్యూసర్స్ జ్ఞానేశ్వర్, పసోములు, చిత్ర నిర్మాత కీర్తన తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా చిత్ర దర్శకుడు నగేష్ మాట్లాడుతూ, మత్స్యకారుల జీవితాలన ప్రతిభింబిస్తూ రూపొందించిన చిత్రమన్నారు. సముద్రమే వారి జీవనాధారం అని..వారి మనోవేదన ఈచిత్రం అన్నారు. హీరో రమాకాంత్ మాట్లాడుతూ, ట్రైలర్‌ను విడుదల చేయటం ఆనందంగా ఉందన్నారు.



న్యూ ఫోటో లుక్: ఖుషికపూర్

## సమ్మర్ మొత్తం ఎంజాయ్ చేస్తారు..

స్టార్ హీరో విజయ్ దేవరకొండ నటిస్తున్న ఫ్యామిలీ స్టార్ సినిమా ట్రైలర్ విడుదల కార్యక్రమాన్ని హైదరాబాద్ మూసాపేటలోని శ్రీరాములు థియేటర్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిత్ర నిర్మాత దిల్‌రాజు, దర్శకుడు పరశురామ్ పెట్ల పాల్గొన్నారు.. ప్రేక్షకుల సందడి మధ్య ఫ్యామిలీ స్టార్ సినిమా ట్రైలర్ విడుదల చేశారు.. దర్శకుడు పరశురామ్ పెట్ల మాట్లాడుతూ, ఈసినిమా గురించి నేను ఒక్కటే చెప్పాలనుకుంటున్నానని, ఈసినిమాను హీరో విజయ్ దేవర కొండ, హీరోయిన్ మృణాల్ ఠాకూర్‌న ప్రతి తెలుగుప్రేక్షకుడు , ప్రతి తెలుగు కుటుంబం కొన్నేళ్లపాటు గుర్తుంచుకుంటారని అన్నారు. ఈసినిమాను ఏప్రిల్ 5న థియేటర్స్‌లో హాయిగా చూడండి అని అన్నారు. నిర్మాత దిల్‌రాజు మాట్లాడుతూ, ఫ్యామిలీ స్టార్ సినిమా గురంచి ఈ మధ్య చిన్న హింట్ ఇచ్చానని, తన కుటుంబాన్ని పైకి తీసుకొచ్చేందుకు ప్రయత్నించే ప్రతి వ్యక్తి ఫ్యామిలీ స్టార్ అని చెప్పటమే ఈ సినిమా కథాంశం అని అన్నారు. మీలోనూ ఫ్యామిలీ స్టార్స్ ఉంటారని చెప్పారు. ఈ సమ్మర్‌లో ఈ సినిమా ఆకట్టుకుంటుందన్నారు.. 21 ఏళ్ల కిందట ఏప్రిల్ 5న దిల్ సినిమాతో నేను నిర్మాతగా దిల్‌రాజుగా మారానని, ఇపుడు 21 ఏళ్ల తర్వాత అదే రోజున ఫ్యామిలీ స్టార్ సినిమా రిలీజ్ అవుతుం దన్నారు.. అందరినీ ఫుల్‌గా ఎంటర్‌టైన్ చేస్తుందని తెలిపారు..



ఈచిత్రాన్ని ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌లో స్టార్ ప్రొడ్యూసర్స్ దిల్‌రాజు, శిరీష్ నిర్మించారు.. వాసు వర్మ క్రియేటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. ఏప్రిల్ 5న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.




## శర్వానంద్ 'మనమే'.. పాట



ప్రామిసింగ్ హీరో శర్వానంద్ ల్యాండ్ మార్క్ 35వ చిత్రం 'మనమే'. ఇటీవల విడుదల చేసిన ఫస్ట్‌లుక్ పోస్టర్‌తో క్యూరియాసిటీని పెంచేసింది.. శ్రీరామ్ ఆదిత్య దర్శకత్వం లో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ నిర్మించిన ఈచిత్రంలో కృతిశెట్టి హీరోయిన్‌గా నటిస్తోంది. వివేక్ కూచిభొట్ల సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. కృతి ప్రసాద్, ఫణి వర్మ, ఎగ్జిక్యూటివ్ నిర్మా తలు. ఏడిద రాజా అసోసియేట్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. మేకర్స్ ఫస్ట్ సింగిల్, ఇక నా మాట.ను విడుదల చేయటం ద్వారా మ్యూజిక్ ప్రమోషన్స్‌ను ప్రారంభించారు. కంపోజర్ హేషమ్ అబ్దుల్ వహాబ్ రీసెంట్ అల్బమ్స్ ఖుషి, హాయ్ నాన్న బ్లాక్‌బస్టర్లుగా కావటంతో టాప్ ఫామ్‌లో ఉన్నారు. లండన్‌లోని అందమైన లొకేషన్స్‌లో విష్ణు శర్మ, జ్ఞాన శేఖర్ విఎస్ లావిష్‌గా చిత్రీకరించారు.. శర్వానంద్ గ్రేస్‌ఫుల్,స్టైలిష్ మూవ్‌లు చూడటానికి ట్రీట్‌గా ఉన్నాయి. యూనిక్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రూపొందిన ఈచిత్రంలో చైల్డ్ ఆర్టిస్టు విక్రమ్ ఆదిత్య కూడ కీలకపాత్రలోనటిస్తున్నాడు. త్వరలోనే ఈసినిమా విడుదల తేదీని అనౌన్స్ చేయనున్నారు.

## 'శశివదనే' నుంచి సాంగ్



గోదారి అటు వైపో... నాదారి ఇటు వైపో.. అంటూ అమ్మాయిని చూసి మన హీరో పాట పాడేస్తున్నాడు.. మనసు పడ్డ అమ్మాయి కన్పించకపోతే అబ్బాయి మనసు ఎలా ప్రశ్నలతో నిండిపోతుందో.. ఈ పాట వింటే అర్థమవుతుంది.. అమ్మాయి కోసం వెతికే అబ్బాయి అన్వేషణ తెలుసుకోవాలంటే శశివదనే సినిమా చూడాల్సిందే అంటున్నారు మేకర్స్... రక్షిత్ అట్లూరి, కోమలీ ప్రసాద్ జంటగా నటిస్తున్న ఈచిత్రం గౌరీనాయుడు సమర్పణలో ఏజీ ఫిల్మ్ కంపెనీ, ఎస్‌విఎస్ స్టూడియోస్ బ్యానర్లపై అహితేజ బెల్లంకొండ , అభిలాష్ రెడ్డి గోడల నిర్మిస్తున్నా రు.. గోదావరి నేపథ్యలో లవ్ అండ్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతోంది.. ఈసినిమాకు సాయిమోహన్ ఉబ్బర దర్శకత్వం వహిస్తున్నారు. ఏప్రిల్ 19న ఈచిత్రాన్ని భారీఎత్తున విడుదల చేస్తున్నారు.. తాజాగా ఈచిత్రం నుంచి గోదారి అటు వైపో.. పాటను మేకర్స్ విడుదల చేశారు. అనుదీప్ దేవ్ సంగీతం అందిస్తూ పాడిన ఈ పాటను కిట్టు విస్సా ప్రగడ రాశారు.. శరవణన్ వాసుదేవన్ సంగీతం అందిస్తున్న ఈచిత్రానికి అనుదీప్ దేవ్ బ్యాగ్రౌండ్ స్కోర్ అందిస్తున్నారు.

## ప్రేక్షకుల అంచనాలకు ఏమాత్రం తగ్గదు

యువ హీరో సిద్ధు జొన్నలగడ్డ నటించిన తాజా చిత్రం టిల్లు స్క్వేర్.. గతంలో వచ్చిన డీజే టిల్లుకు ఇది సీక్వెన్స్ అనే విషయం తెలిసిందే. ఈచిత్రం మార్చి 29 ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులముందుకు రాబోతోంది. ఈసందర్భంగా ప్రీరిలీజ్ ఈవెంట్‌ను తాజాగా యూనిట్ నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ప్రముఖ దర్శకుడు అనిల్ రావిపూడి, బాబీ కొల్లి, బొమ్మరిల్లు భాస్కర్,. వెంకీ అట్లూరి, నీరజ కోన తదితరులు హాజరయ్యారు.. హీరో సిద్ధు జొన్నలగడ్డ మాట్లాడుతూ, ఈచిత్రానికి మంచి టీం దొరికిందని అన్నారు., ఈజర్నీలో అందరం మంచి స్నేహితుల మయ్యామని తెలిపారు. ఈసినిమా అన్ని పాత్రాలు చాలా బాగుంటాయని ప్రేక్షకులందరూ ఎంజాయ్ చేసేలా ఉంటాయన్నారు. డీజే టిల్లు అనేది యువతను దృష్టిలో పెట్టుకుని తీసిన సినిమా అని, కానీ సినిమా విడుదలైన తర్వాత కుటుంబ ప్రేక్షకులు అందునా ముఖ్యంగా మహిళలకు , చిన్నపిల్లలు టిల్లు పాత్ర బాగా నచ్చటం మమ్మల్ని ఆశ్చర్యపరిచిందని అన్నారు. ఈసినిమా



లో చాలా సర్‌ప్రైజ్‌లు ఉంటాయని అన్నారు. మా నిర్మాత నాగవంశీగారికి ప్రత్యేక కృతజ్ఞతలు అని తెలిపారు. మాకు పూర్తి స్వేచ్ఛనిచ్చి, ఖర్చు విషయంలో ఏమాత్రం వెనుకాడకుండా ఈచిత్రాన్ని నిర్మించారని అన్నారు. మాకుఅండగా నిలిచిన చినబాబు, త్రివిక్రమ్ గార్లకు చాలా చాలా థాంక్స్ అని అన్నారు. చిత్ర దర్శకుడు మల్లిక్ రామ్ మాట్లాడుతూ, ఈచిత్రాన్ని ఆదరిస్తారని కోరుకుంటున్నానని, కచ్చితంగా ఈచిత్రం మీకు నచ్చుతుందని తెలిపారు. అవకాశం ఇచ్చిన మేకర్స్‌కు, పెద్దలకు ధన్యవాదాలు అని, సిద్ధుతో ఈ రెండేళ్ల జర్నీని ఎప్పటికీ మర్చిపోలేనని తెలిపారు. కార్యక్రమలో ప్రముఖ దర్శకుడు అనిల్ రావిపూడి,బాబీ కొల్లి, బొమ్మరిల్లు భాస్కర్, వెంకీ అట్లూరి, నీరజ కోన తదితరులు యూనిట్‌ను అభినందిస్తూ ఈ చిత్రం పెద్ద సక్సెస్ అందుకోవాలని ఆశీర్వదించారు.

## నూతన నిర్మాణ సంస్థ శివమ్ మీడియా ప్రారంభం



టాలీవుడ్‌లో నూతన నిర్మాణ సంస్థ శివమ్ మీడియా పేరుతో ప్రారంభ మైంది.. సీనియర్ జర్నలిస్టు శివ మల్లాల ఈ బ్యానర్ నిర్మాత.. గురువారం శివమ్ మీడియా లోగో, బ్యానర్‌ను ప్రముఖ నటుడు ఆలీ, నిర్మాత, దర్శకులు ప్రవీణా కడియాల, అనిల్ కడియాల చేతులమీదుగా బ్యానర్‌ను ప్రారంభించారు.. ఆలీ మాట్లా డుతూ, శివ నా తమ్ముడు లాంటి వాడని, గత 20ఏళ్లుగా వ్యక్తిగతంగా నాకు ఎంతో సన్నిహితుడు అని అన్నారు చిన్నస్థాయి నుంచి కెరీర్‌ను ప్రారంభించి, ఈ రోజున నిర్మాతగా తన బ్యానర్‌ను స్థాపించి ముందుకు వెళ్లటం ఆనందంగా ఉందన్నారు. అనిల్ కడియాల మాట్లాడుతూ, శివ మాల్లాల తొలి రోజుల్నుంచి మంచి ఫ్రెండ్ అని అన్నారు. ఈ బ్యానర్‌లో మంచి సినిమాలు తీసి విజయాలు అందుకోవాలని కోరుకుంటున్నానని అన్నారు. కార్యక్రమంలో జ్ఞాపిక ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మాత ప్రవీణా కడియాల, శివమ్ మీడియా నిర్మాత శివ మల్లాల తదితరులు మాట్లాడారు.

## కన్నడ బ్లాక్‌బస్టర్ 'లవ్ మోక్టైల్ 2' తెలుగులో



కన్నడ బ్లాక్‌బస్టర్ నిర్మాత రచయిత దర్శకుడు హీరరో డార్లింగ్ కృష్ణ నటంచిన లవ్ మోక్టైల్ 2 మూవీ నుంచి 'ఎవరితో పయనం' సాంగ్‌ను రిలీజ్ చేశారు. ఈసినిమాకు నకుల్ అభయాస్కర్ సంగీతం అందించారు. గురుచరణ్ లిరిక్స్ రాశారు. యోగి సురేష్ అద్భుతంగా ఆలపించారు.. ఈ చిత్రంలో మిలిన నాగరాజ్, అమృత అయ్యంగర్, రచల్ డేవిడ్, నకుల్ అభయాస్కర్ ముఖ్యపాత్రలు పోషించారు. తను నిర్మాతగా, దర్శకుడిగా వ్యవహరిస్తూహీరోగా నటించిన లవ్ మోక్టైల్, లవ్ మోక్టైల్ 2 చిత్రాలతో కన్నడలో బ్లాక్‌బస్టర్ హిట్ సినిమాలుగా నిలిచాయి.. ఇపుడు ఈసినిమాను తెలుగులో కంచి కామాక్షి, కోల్కతా కాళీ క్రియేషన్స్ పతాకంపై ఎంవిఆర్ కృష్ణ నిర్మాతగా వ్యవహరిస్తూ ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. ఈసందర్భంగా నిర్మాత ఎంవిఆర్ కృష్ణ మాట్లాడుతూ, కన్నడలో బ్లాక్‌బస్టర్ అయిన ఈచిత్రాన్ని వేసవి శెలవుల్లో తెలుగు ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నామని తెలిపారు. డార్లింగ్ కృష్ణ కన్నడలో బ్లాక్‌బస్టర్ హీరోగా మంచి సినిమాల్లో నటించారని అన్నారు. ఆయన దర్శకత్వం వహిస్తూ నటించిన ఈసినిమాకు సంబంధించిన పాటను విడుదల చేశామని, టీజర్, ట్రైలర్, రిలీజ్ డేట్ ప్రమోషన్ యాక్టివిటీస్‌తో గ్రాండ్‌గా ప్రేక్షకుల ముందుకు రాబోతున్నట్టు తెలిపారు. మంచి సినిమాలను ఆదరించటంలో తెలుగు ప్రేక్షకులుఎపుడూ ముందుంటారని అన్నారు. ఈసినిమాను ఆదరించి సక్సెస్ చేయాలని మనస్ఫూర్తిగా

నాని మూవీ వర్క్స్, రామా క్రియేషన్స్ ఆధ్వర్యంలో విశ్వకార్తికేయ, ఆయుషి పటేల్ జంటగా నటించిన చిత్రం కలియుగం పట్టణంలో... కొత్త కాన్సెప్ట్‌తో రాబోతున్న ఈ మూవీకి కథ, డైలాగులు, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం రమాకాంత్‌రెడ్డి వహించారు. డాక్టర్ కందుల చంద్ర ఓబుల్‌రెడ్డి, జి.మహేశ్వర్‌రెడ్డి, కాటం రమేష్‌లు నిర్మించిన ఈచిత్రం మార్చి 29న విడుదల కానుంది.. ఈ క్రమంలో హీరోయిన్ ఆయుషి పటేల్ మీడియాతో మాట్లాడారు..

## లిప్‌లాక్‌లు వంటివి నచ్చవు..



**కలియుగం పట్టణంలో...సినిమాలో మీ పాత్ర ఎలా ఉండబోతుంది?**

నా పాత్ర చాలా కొత్తగా ఉంటుంది.. మల్టిపుల్ షేడ్స్ ఉంటాయి.. రెగ్యులర్ హీరోయిన్ పాత్ర లా ఉండదు. ఒక్కోసీన్‌లో ఒక్కోలా ప్రేక్షకులకు అన్పిస్తుంది.. నా పాత్రకు ఇంటర్వెల్‌లో ఒకలా, క్లైమాక్స్‌లో మరో ఒపీనియన్ వస్తుంది.

**ఈ చిత్రంలో అవకాశం ఎలా వచ్చింది?**

చిన్నతనం నుంచి నాకు సినిమాలంటే ఇష్టం... నేను పవన్‌కళ్యాణ్ గారి అభిమానిని.. ఆయనలానే ఎదగాలని అనుకునేదాన్ని.. ఈమూవీ నాకు ఓ మేనేజర్ వలన వచ్చింది. ఈమూవీ కోసం వర్క్‌షాప్‌లు చేశాం.. ఆ టైంలోనే హీరో విశ్వతో కలిసి ఎన్నో సీన్స్ గురించి చర్చించుకున్నాం..

**కడపలో షూటింగ్ చేయటం ఎలా అన్పించింది?**

కడపలో అందమైన లొకేషన్స్ చాలా ఉన్నాయి.. అక్కడి ప్రజలు ఎంతో సపోర్ట్ చేశారు..ఎంతో సరదాగా షూట్ చేశాం.. చాలా పార్ట్ అక్కడే షూట్ చేశాం.. కొంత మాత్రం హైదరబాద్‌లో షూట్ చేశాం.

**దర్శకుడు రమాకాంత్‌రెడ్డితో పనిచేయటం?**

రెండు గంటలకు పైగా నాకు కథనఉ నెరేట్ చేశారు.. ఆయనకు ఎంతో క్లారిటీ ఉంది.. మా దర్శకుడు ఎపుడూ కూడా కట్ చెప్పరు. కట్ చెబితే ఎండ్‌లో వచ్చే ఎక్స్‌ప్రెషన్స్ మిస్ అవుతారు అని కట్ చెప్పరు. మా దర్శకుడు ఎంతో సరదాగా షూటింగ్ చేశారు.. కత ఏం చెప్పారో.. అదే తీశారు. ఆర్‌ఆర్ వల్ల సినిమా మరోస్థాయికి వెళ్లింది.

**మీ తదుపరి చిత్రాల గురించి చెప్పండి?**

కలియుగం పట్టణంలో.. రిలీజ్ కాకముందే నాకు మూడు ప్రాజెక్టుల్లో అవకాశాలు వచ్చాయి.. లిప్‌లాక్, ఎక్స్‌పోజింగ్ వంటివి నాకు నచ్చదు. అందుకే చాఅల సినిమాలు ఒప్పుకోలేదు.. నటనకు ప్రాధాన్యంఉన్న సినిమాలనే ఎంచుకుంటున్నాను.. డబ్బు సంపాదించాలనే ఉద్దేశ్యంతో ఇండస్ట్రీలోకి రాలేదు. కొన్ని సినిమాలు చేసినా పర్లేదు.. మంచి చిత్రాలు చేయాలని అనుకుంటున్నాను.

# పుచ్చకాయ తింటే వడదెబ్బ తగలదు !



మార్చి నెల మొదలైందో లేదో ఎండలు మండిపోతున్నాయి. దీంతో అతిదాహం, డీహైడ్రేషన్ ప్రభావానికి గురై మరెన్నో అనారోగ్య చిక్కులనూ ఎదుర్కోవలసి వస్తుంది. ఈ ఇబ్బదిని అధిగమించాలంటే పుచ్చకాయను మించిన పోషకాహారం లేదంటారు వైద్యులు.

**నీటి శాతం ఎక్కువ :** వేసవిలో అతిపెద్ద సమస్య డీహైడ్రేషన్. శరీరంలో నీటి కొరత వల్ల ఈ ఇబ్బంది ఏర్పడటమే కాదు. వడదెబ్బకు గురయ్యేలానూ చేస్తుంది. అలాకాకూడదంటే రోజూ కనీసం ఓ కప్పు పుచ్చకాయ ముక్కల్ని తింటే సరి. ఎందుకంటే 92 శాతం నీళ్లు, 8 శాతం చక్కెరలతో పాటు ఎలక్ట్రోలైట్స్ కూడా ఉంటాయి. ఇవి వేడిని తట్టుకునే శక్తినిస్తాయి. అలానే తీపి అతిగా తినే అలవాటునీ నియంత్రిస్తాయి.

**.బరువూ తగ్గొచ్చు...** పుచ్చకాయలో విటమిన్ సి, ఎ,లతో పాటు బి1, బి5, బి6.. పొటాషియం, మెగ్నీషియం వంటి పోషకాలు తగినంతగా లభిస్తాయి. ఇవి వ్యాధినిరోధకశక్తిని మెరుగుపరుస్తాయి. నీరూ, పీచూ ఎక్కువ ఉండటం వల్ల పొట్ట నిండుగా ఉండి.. ఆకలి అదుపులో ఉంటుంది. అందోళన తగ్గుతుంది.

**.. నరాల పనితీరు మెరుగ్గా:** పుచ్చకాయలో విటమిన్ సి తగినంత ఉండి.. శరీరం ఇనుముని గ్రహించడంలో సాయపడుతుంది. ఫలితంగా మహిళల్లో రక్తహీనత అదుపులో ఉంటుంది. పొటాషియం రక్తపోటుని తగ్గించి నరాల పనితీరు మెరుగయేనయలా చేస్తుంది. ఇక, పుచ్చ కాయ లోపల ఎర్రటి రంగుకి కారణమైన లైకోపీన్ గుండె జబ్బులు, క్యాన్సర్ వ్యాధికారకాలను శక్తిమంతంగా అడ్డుకోగలదు. □

# లోక రక్షణకై బలైన యేసు



నేడు 'గుడ్‌ఫ్రైడే'. అంటే యేసుప్రభువును సిలువ వేసిన దినం. ప్రపంచవ్యాప్తంగా ప్రభువును సిలువ వేసిన దినాన్ని పురస్కరించుకుని, ఆయనను ఆరాధిస్తారు. సర్వమానవాళి పాపం కోసం ప్రభువు తన పరిశుద్ధరక్తాన్ని సిలువలో కార్చాడు. ఈ సందర్భంగా ప్రభువు సిలువలో పలికిన యేడు మాటలను క్రైస్తవభక్తులు ధ్యానిస్తారు. ఆయన మరణత్యాగాన్ని తల పోసుకుంటూ, ప్రభువును శక్తిశ్రద్ధలతో పూజిస్తారు.

**1. 'తండ్రీ, వీరేమి చేయుచున్నారో వీరెరుగరు గనుక వీరిని క్షమించుమని చెప్పెను' (లూకా 23:34).** దేవాదిదేవుడి(యేసుప్రభువు)ని మానవులు సిలువ వేయడం ఎంత ఘోరమైన నేరమో గ్రహించలేని స్థితిలో ఉన్నారు. దానివల్ల వచ్చే ప్రతిఫలం కూడా తెలియదు. ఇంత అవివేకం గల మానవుడి కోసం ప్రభువు తన ప్రాణాన్ని తాగ్యం చేశాడు. అందుకే మనల్ని క్షమించమని తన తండ్రిని వేడుకున్నాడు.

**2. అందుకాయన వానితో 'నేడు నీవు నాతోకూడా పరదైసులో ఉందువని నిశ్చయముగా నీతో చెప్పుచున్నాననెను' (లూకా 23:43).** యేసుప్రభువుతో పాటు సిలువలో కుడివైపున ఒకరిని ఎడమవైపున ఒకరిని వేలాడదీశారు. వీరిద్దరు దొంగలు. నేరం చేసిన వారు కాబట్టి, సిలువ వేశారు. మొదట ఇద్దరు నేరస్తులు ప్రభువును దూషించారు. 'నీవు దేవుడివైతే నిన్ను నీవు రక్షించుకుని, మమ్మల్ని కూడా రక్షించు'మని డిమాండ్ చేశారు. అయితే అకస్మాత్తుగా ఒక దొంగలో మారుమనసు కలిగింది. తద్వారా తన తప్పులను గ్రహించి, పశ్చాత్తాపం చెందుతూనే, యేసుప్రభువును దేవుడని విశ్వసించాడు. ఆయన తన రాజ్యంతో తిరిగి రానైయున్నాడని గ్రహించాడు. అందుకే తన తోటి దొంగను గద్దిస్తూనే, ప్రభువు తన రాజ్యంతో వచ్చినప్పుడు తనను జ్ఞాపకం చేసుకోమని వేడుకున్నాడు. వెంటనే ప్రభువును ఆ దొంగను క్షమించడం మాత్రమే కాదు, ఆయనను తన రాజ్యంలో చేర్చుకున్నాడు.



**3. 'అమ్మా, యిదిగో నీ కుమారుడు తన తన తల్లితో చెప్పెను, తరువాత శిష్యుని చూచి యిదిగో నీ తల్లి అని చెప్పెను' (యోహాను 19:26).** ప్రభువు సిలువలో మరణిస్తున్న సమయంలో కూడా తన కర్తవ్యాన్ని, బాధ్యతను విస్మరించలేదు. యేసుప్రభువు మరయకు పెద్ద కుమారుడు. అందుకే తన మరణం తర్వాత తల్లి పోషణ బాధ్యతలను తన ప్రియశిష్యుడైన యోహానుకు అప్పగించాడు.

**4. 'నా దేవా, నా దేవా, నన్నెందుకు చెయ్యి విడిచితివి' (మత్తయి 27:46).** ప్రభువు ఎప్పుడు కూడా తన తండ్రిని 'దేవా' అని సంభోదించలేదు. ఈ ఒక్క సందర్భంలోనే ప్రభువు తన తండ్రిని 'నా దేవా' అని పిలిచాడు. కారణం మనందరి పాపం నిమిత్తం ప్రభువు ఆయన 'పాపి'గా మార్చబడ్డాడు. మన దోషం ఆయనపై వేయడం వల్ల, అక్కడ తండ్రి, కుమారుల సంబంధం తెగి పోయింది. అందుకే ప్రభువు 'నాదేవా' అని పిలిచాడు. మన కోసం ప్రభువు తన తండ్రితో ఉన్న అనుబంధాన్ని ఆ సిలువలో వదుకోవాల్సి వచ్చింది.

**5. 'నేను దప్పిగొనుచున్నాననెను' (యోహాను 19:28).** మన కోసం దేవుడు సిలువలో దాహంతో అలమటించాడు. నిస్సహాయస్థితిలో తన దాహాన్ని తీర్చుకోలేకపోయాడు. సైనికులు ఆయనకు స్పంజీ చిరకతో నింపి, ఆయన నోటికి అందించారు. మనకు జీవజలాన్ని ఇచ్చేందుకు ప్రభువు చేదును స్వీకరించాడు.

**6. 'సమాప్తమైనదని' చెప్పి తల వంచి ఆత్మను అప్పగించెను. (యోహాను 19:30).** యేసుప్రభువు ఈ లోకాన్ని వచ్చిన ఉద్దేశాన్ని సిలువలో సంపూర్ణంగా నెరవేర్చి, మరణం పొందాడు.

**7. 'తండ్రీ, నీ చేతికి నా ఆత్మను అప్పగించుకొనుచున్నాననెను' ఆయన యీలాగు చెప్పి ప్రాణము విడిచెను' (లూకా 23:46).** తండ్రి చేతికి ప్రభువు తన ఆత్మను అప్పగించుకున్నాడు. ఈ విధంగా యేసుప్రభువు సిలువలో 7మాటల్ని పలికి, ప్రాణాన్ని మనకోసం త్యాగం చేశాడు.

పాపపు లోకం నుంచి పరిశుద్ధ ప్రభువుకు విముక్తి, ఆయన మరణం ద్వారా ప్రజలకు రక్షణభాగ్యం లభించింది కాబట్టే ప్రభువు మరణదినం 'గుడ్‌ఫ్రైడే'గా అయ్యింది. ఆయన మరణించకపోయి వుంటే, మనకు రక్షణ అనేది లేదు. చనిపోయి, సమాధిలో పాతిపెట్టబడి, తిరిగి మూడవరోజున పునరుత్థానం అయ్యాడు. ఈ సత్యాన్ని ఎంతమంది అయితే విశ్వసిస్తారో, వారే రక్షణను పొందగలరు. కాబట్టి పరిశుద్ధ దేవుడు పాపులమైన మనకోసం మరణించాడు. 'దేవా నా తప్పులను క్షమించు' అని ఒక్క మాట చెబితే చాలు, రక్షణభాగ్యం పొందగలం. లేకపోతే నిత్యనరకం తప్పదు.

-పి.వాణిపుష్ప

# ఆర్థికంగా అడుగేయండి..

ఎన్నో ఆశలతో కొత్త జీవితంలోకి అడుగుపెడుతుంది జంట. అన్యోన్య దాంపత్యానికీ..కలిసి ఆనందంగా సాగడానికీ బోలెడు ప్రణాళికలు వేసుకుంటారు. వాటిలో డబ్బుకీ చోటివ్వండి అంటున్నారు నిపుణులు. అప్పుడే మనస్పర్థలకు తావుండదట.

✦ ఇల్లు నిర్వహణ నువ్వు.. సంపాదన సంగతి నేను.. ఇలా



విభజించుకున్నప్పుడే సమస్యలు. ఇద్దరూ ఉద్యోగాలు చేసినా, చేయపోయినా, పొదుపు, మదుపు, కొనుగోళ్ల వంటి నిర్ణయాలేవైనా ఇద్దరూ కలిసి తీసుకోవాలి. అప్పుడు ప్రతి రూపాయి లెక్క తెలియడమే కాదు. మెరుగైన ప్రణాళికకీ ఆస్కారం ఉంటుంది.

✦ కొత్తలో కలిసి పర్యటనలు, షాపింగ్ వంటివి సహజమే. అలాగని మరీ ఖర్చు చేసుకుంటూ వెళ్లొద్దు. కొనేది ఏదైనా నిజంగా అవసరమేనా అని ప్రశ్నించుంటే దూబారాకి చోటుండదు. అలాగే ఒక పుస్తకాన్ని పెట్టుకోండి. ఎవరు ఎంత ఖర్చు పెడుతున్నారన్నది దానిలో రాయాలనే నియమం పట్టుకోండి. దీని ద్వారా నెలకు ఎంత అవసరం అన్న సంగతే కాదు. అనవసర ఖర్చుల వివరాలూ తెలుస్తాయి. వీలైతే వాటిని తగ్గించుకొని పొదుపుగా మలుచుకోవచ్చు.

✦ ఇద్దరూ సంపాదిస్తోంటే.. ఏ బాధ్యతలూ లేకపోతే ఒకరి జీతాన్ని పూర్తిగా పక్కన పెట్టేయొచ్చు. భవిస్యత్తులో సొంతింట్లు, స్థలం వంటివి ప్లాన్ చేసుకున్నా డబ్బుపరగా ఇబ్బంది ఉండదు.

✦ నగరాల్లో ఉండేవారికి కరెంటు కోతలు పెద్దగా పరిచయం ఉండదు. ఇష్టమొచ్చినట్లుగా లైట్లు, ఫ్యాన్లు వేసి వదిలేస్తుంటారు. మీకూ ఆ అలవాటు ఉంటే తగ్గించుకోండి. ఇంట్లోకి వస్తువులు కొనేప్పుడూ కరెంటు ఆదా చేసేరకాలను ఎంచుకోండి. కరెంటు బిల్లు తగ్గుతుంది. ఇంకా ఇలాంటి వృథాలేం చేస్తున్నారో తెలుసు కున్నా చాలావరకూ ఆదా చేయొచ్చు. □

# ప్రశ్నల్లో దాగున్న నైపుణ్యాలు..

పిల్లలు పుట్టినప్పటి నుంచీ పదాలు పలకడం దగ్గర్నుంచి ఎన్నెన్నో నేర్పిస్తుంటాం కదా! ఆ జాబితాలో వీటికీ చోటుందేమో చెక్ చేసుకోమంటున్నారు నిపుణులు. ఎందుకంటే..

**పరిచయం..** హాయ్ చెప్పు నాన్న.. నీ పేరడుగుతున్నారు చెప్పు ఇలా ఎన్నిసార్లో కదిలిస్తేనో కానీ.. ఫోన్‌లోంచి తలెత్తడం లేదు ఈ తరం గడుగ్గాయులు. మరి ఒకప్పుడు? చక్కగా నమస్తే అని వాళ్లే పలకరించేలా చేసేవారు పెద్దవాళ్లు. ఈ తరహాలో పరిచయం చేసుకునేలా తర్ఫీదు ఇవ్వండి. చిరునవ్వుతో, ముఖంలోకి చూస్తూ మాట్లాడతారు కదా.. ఎదుటివారి హావభావాలను అంచనా వేయడం, కలిసిపోవడం వంటి లక్షణాలు అలవడతాయి.

**ప్రశ్నించనీయండి...** అబ్బబ్బా కాసేపు నోరు మూస్తా' ప్రశ్నల వర్షం కురిపించడం ప్రారంభించగానే మన నోట్లోంచి ఈ మాట వచ్చేస్తుంది. ఔనిజానాకి ఇవి ప్రశ్నలు కాదు. నేర్చుకోవడంలో భాగం. వాళ్లు ఏమీ అడగకుండా ఉంటేనే కంగారుపడాలి. ప్రశ్నిస్తేనే.. వినడమూ తెలుస్తుంది. కాబట్టి కసురుకోవద్దు ప్రోత్సహించండి.

ముగింపు కాదు.. పిల్లలతో ఏదైనా నచ్చనిది చేయించండి. మొక్కుబడిగా చేసేస్తారు. మనమై ఏదో ఒకటిలే. .చేశారుగా అని ఊరుకుంటాం కానీ అది మంచిది కాదు. సరిగ్గా,




పొందికగా పూర్తిచేయడం అలవాటు చేయండి. మంచి వ్యక్తిత్వం అలవడేది ఇక్కడే. లేదంటే తప్పించుకునే మార్గాల వైపే ముగ్గు చూపుతారు.

**పడేయొద్దు..** పిల్లలు ఏదైనా పాడు చేస్తే ముందు మనకే విసుగొస్తుంది. వెంటనే దానినన పక్కన పడేస్తాం.మరి మన చిన్నప్పుడు దాన్ని బాగు చేసుకొనేలా వాడుకున్నాం. అదే నేర్పించండి. అడిగారనో, స్థోమత ఉందనో కొత్తవి తెచ్చిపెడుతూ వెళ్లొద్దు. ఉనననవాటినే బాగు చేసుకొని వాడటం నేర్పండి వస్తువుల విలువ అర్థమవుతుంది. □

# చెమట దుస్తులతో అనారోగ్యం

జిమ్ కెళ్లాక.. ఇంటిపనులు చేశాక చెమ్మట పట్టడం సహజం. అయితే ఆ దుస్తులతోనే రోజంతా గడిపేస్తుంటారు కొందరు. మీరూ అదే బాపతా? ఇలా చేయటం వల్ల ఎన్నో అనారోగ్య సమస్యలు తలెత్తుతాయి.

* చెమట పట్టిన దుస్తులతో ఉండటం అంటే ఫంగల్, బ్యాక్టీరియా ఇన్‌ఫెక్షన్లను ఆహ్వానించుకోవడమే. చర్మ సమస్యలు, శరీరం దుర్వాసన రావడానికి ఇదే ప్రధాన కారణం. జిమ్ నుంచి రాగానే బద్ధకంగా గడిపేయకుండా స్నానపానాదులు కానిచ్చేయండి.



* . భారీగా వర్కౌట్లు చేసినప్పుడు శరీరం అంతా చెమటతో నిండి ఉంటుంది. దీనివల్ల జననాంగాలకూ ఇబ్బందే. ఆ ప్రాంతాల్లో దురద, మూత్ర విసర్జనలో మంట, అసౌకర్యం వంటి సమస్యలు వేధిస్తాయి. అందుకే చెమటని తుడుచుకోవడం, దుస్తులు మార్చుకోవడం తప్పనిసరి.
* . మీది జిడ్డు చర్మం అయితే చెమటతో అలా ఉండిపోవద్దు. ముఖం కడుక్కోండి. లేకపోతే ముఖంపై మొటిమలు, దద్దుర్లు, అలర్జీ వచ్చే అవకాశం ఎక్కువ. పనంతా అయిపోయాక అలసిపోయి పడుకోకుండా స్నానం చేసేయండి.
* . సాధారణంగా చెమట పట్టినప్పుడు మన శరీర ఉష్ణోగ్రత కాస్త ఎక్కువగా ఉంటుంది. చెమటతో ఉన్న దుస్తులు చల్లగా ఉంటాయి. ఉష్ణోగ్రతలోని ఈ హెచ్చుతగ్గులు రోగనిరోధక వ్యవస్థపై ప్రభావం చూపుతాయి. ఫలితంగా జలుబు, దగ్గు, ఒళ్లు నొప్పులు ఎక్కువగా కనిపిస్తాయి. □

# ఉపయోగపడే బహుమతులు

ఆత్మీయులకీ, అయినవారికీ బహుమతులు ఇస్తుంటాం కదా! ఏదో ఒకటి ఇవ్వడం కాకుండా.. అవతలివారికి ఉపయోపడేవి ఇస్తే బాగుంటుంది. అందుకే.. వీటిని ఓసారి చూసేయండి.



**మసాజ్ గన్ :** ఇల్లు, ఆఫీస్ పని. పిల్లలతో తరచూ అలసిపోతుంటాం. ఆపై ఒళ్లు నొప్పులు, ఈ సమస్య నుంచి ఉపశమనం కలిగించే పరికరమే మసాజ్‌గన్. ఇది వైబ్రేషన్స్ సాయంతో శరీరంలో రక్తప్రసరణను పెంచుతుంది. నొప్పి నుంచి ఉపశమనం కలిగిస్తుంది. అయితే దీనిని సూచించిన మేరకు మాత్రమే ఉపయోగించాలి. అమ్మ, అమ్మమ్మల్లాంటి వారికి మంచి బహుమతి.



**ఎయిర్ ప్యూరిఫయర్ :** వైరస్‌లు, కాలుష్యం దాడిచేస్తుంటే ఎప్పుడు ఏ అనారోగ్యం వస్తుందో తెఇయదు. మీరు బహుమతి ఇవ్వాలనుకుంటున్న వ్యక్తికి ఆరోగ్యం ఎక్కువగా ఉంటే ఎయిర్ ప్యూరిఫయర్‌ని ఎంచుకోండి. ఇవి అలర్జీలకు కారణమయ్యే సూక్ష్మక్రిములని, గాల్లోని ఇతర కాలుష్య కారకాలనీ వడకట్టేస్తాయి. ఈ ఏడాది ఎక్కువమంది ఆసక్తి చూపించిన వాటిల్లో ఇవే ఎక్కువ అట.



**మినీ ఎలక్ట్రిక్ కుక్కర్ :** మీ స్నేహితురాలు ఉద్యోగిని. సమయం సరిపోక ఇబ్బంది పడుతోంది. అలాంటి అమ్మాయికి సరిగ్గా సరిపడే కానుక ఈ బుజ్జి కుక్కర్. దీన్లో అన్నంతోపాటు నూడుల్స్, పాస్తా ఉడికించుకోవచ్చు. బిర్యానీ కూడా వండేసుకోవచ్చు. ఇందుకు వీలుగా స్టీల్‌గ్రిల్, బౌల్, స్టీమ్‌పాట్ వంటివి ఉంటాయి. వండుకొనే సమయాన్నే కాదు, శ్రమనూ తగ్గిస్తుంది.



**ఫిట్‌నెస్ ట్రాకర్ :** కొత్త నిర్ణయాలు మనం చేసుకొనే తీర్మానాల్లో ముందుండేది బరువు తగ్గడమేగా. మీ స్నేహితురాళ్లలో ఎవరైనా ఫిట్‌నెస్ అభిమానులుంటే వాళ్లకోసం ఈ మెటల్ చెయిన్ ఫిట్‌నెస్ ట్రాకర్‌ని బహుమతిగా ఇవ్వండి ఇది వ్యాయామ వివరాలు అందివ్వడంతోపాటు స్టైలిష్ లుక్‌నీ ఇస్తుంది.



**మగ్ :** వేడివేడిగా తాగితేనే కాఫీ రుచి తెలుస్తుంది అనుకొనే కాఫీ ప్రియుల సంఖ్య తక్కువేం కాదు. అలాంటి కాఫీ లవర్స్ మీ ఆత్మీయుల జాబితాలో ఉన్నారా? అయితే వారికి ఉపయోగపడే పరికరమే ఈ టెంపరేచర్ మగ్.యాప్ సాయంతో పనిచేసే ఈ పరికరం ఛార్జింగ్‌తో పనిచేస్తుంది కాఫీ వేడెక్కాక దానంతట అదే ఆఫ్ అవుతుంది. దీని శుభ్రతా సులభమే. □

# మెంతితో మేలెంతో..

మన కూరల్లో వాడే మెంతులు ఎంత మేలు చేస్తాయో, మెంతి ఆకులను తీసుకోవడం వల్ల కూడా మన ఆరోగ్యం అంతే మెరుగుపడుతుంది.

★ మెంతి ఆకుల్లో కెలొరీలు తక్కువగా ఉంటాయి. కానీ శరీర ద్రవాల్లో కరిగే పీచు పదార్థం ఎక్కువగా ఉంటుంది. అందువల్ల బరువు తగ్గాలనుకునే వారికి ఇది చక్కని ఎంపిక. వీటిని రోజూ ఆహారంలో తీసుకోవడం వల్ల కడుపు నిండుగా ఉండటమే కాకుండా, గుండెల్లో మంట వంటి లక్షణాలను తగ్గిస్తుండి. ఇందులో ఉండే యాంటాసిడ్‌లు జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతాయి. వీటితో కూరలే కాకుండా స్మూతీలు వంటివీ చేసుకుని తీసుకోవచ్చు.



★ ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ ఎ, సి, బీటా కెరొటిన్‌లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి చెడుకొవ్వులతో పోరాడి మధుమేహాన్ని అదుపులో ఉంచుతాయి. ముఖ్యంగా శరీరంలోని టాలరెన్స్‌ని పెంచడం ద్వారా ఇన్సులిన్ పనితీరు మెరుగుపరుస్తుంది. అంతేకాదు, ఈ ఆకు కూర కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలోనూ కీలకంగా పనిచేస్తుందంటున్నాయి పలు అధ్యయనాలు.

★ పగుళ్లు, గాయాల నుంచి ఎముకలు కోలుకోవాల్సి వచ్చినప్పుడు కీలకంగా పనిచేసే విటమిన్ కె, కాల్షియంలు.. మెంతి ఆకుల్లో పుష్కలంగా ఉంటాయి. దీన్ని రోజువారీ డైట్‌లో తీసుకోవడం వల్ల ఎముకలు దృఢంగా ఉండటంతో పాటు భవిష్యత్తులో ఆస్టియో పోరోసిస్ ముప్పు దరిచేరకుండా సమర్థంగా ఎదుర్కోవచ్చు.

★ బాలింతల్లో పాల ఉత్పత్తిని ప్రేరేపించే గుణాలు మెంతి కూరలో ఎక్కువగా ఉంటాయని చెబుతోంది ఆయుర్వేద శాస్త్రం. అందుకే ప్రసవానంతరం బిడ్డకు సరిపడ పాలు పడనప్పుడు రోజూ కప్పు మెంతికూరను అన్నంతో నైనా, చపాతీలో కలిపి తిన్నా, పొడిలా వాడినా మేలు చేస్తుందట. □

# చలువ చేసే సగ్గుబియ్యం హల్వా

ఇది చలవ చేస్తుంది. ఎండ తాపానినన తగ్గిస్తుంది. దహీ.. కేసర్..కోవాతోపాటు పొటాటో తోనూ కలసిపోతుంది. ఈవెనింగ్ స్నాక్ అవుతుంది. లంచ్‌లో మెయిన్ కోర్స్ అవుతుది. భోజనం తర్వాత డెజర్ట్‌గానూ సర్దుకుపోతుంది. అలాంటి సగ్గుబియ్యంతో సాబుదానా హల్వా చేద్దామిలా !

**తయారీకి కావాల్సిన పదార్థాలు :** సగ్గుబియ్యం-కప్పు, చక్కెర-కప్పు, నెయ్యి-3 టేబుల్ స్పూన్‌లుఫుడ్ కలర్-చిటికెడు, ఏలకుల పొడి-అర టీస్పూన్, జీడిపప్పు-2 టేబుల్ స్పూన్, పాలకొవా- టే బుల్ స్పూన్‌లు లేదా చిక్కటిపాలు కప్పు, నీరు-2 కప్పులు.

**తయారీ విధానం :** సగ్గు బియ్యాన్ని కడిగి నీరు పోసి ప్రెషర్ కుక్కర్‌లో రెండు విజిల్స్ వచ్చే వరకు ఉడికించాలి. బాణలిలో నెయ్యి వేడి చేసి జీడిపప్పు, కిస్‌మిస్‌లను వేయించాలి. వేగిన జీడిపప్పు, కిస్‌మిస్‌ను తీసి పక్కన పెట్టి అదే బాణలిలో ఉడికిన సగ్గుబియనయం, చక్కెర, ఫుడ్ కలర్ వేసి, కలుపుతూ ఉడికించాలి. మిశ్రమం దగనగరయ్యేటప్పుడు పాల కోవా వేసి కలపాలి. కోవా లేకపోతే పాలు పోసి, ఏలకుల పొడి వేసి దగ్గరయ్యే వరకు కలుపుతూ ఉడికించాలి. చివరగా వేయించిన జీడిపప్పు, కిస్‌మిస్‌లను వేసి కలిపితే సాబుదానా హల్వారెడీ.



# దోశకి పదో ర్యాంక్

మినప్పిండి బియ్యపిండిలతో కరకరలాడే దోశలు ఇష్టపడిని వాళ్లుంటారా?! అందులోని పల్లీ లేదాకొబ్బరి పచనచడి కాంబినేషన్ ఉంటే ఇక చెప్పాల్సిందేముంది. ఇష్టంగా లాంగిచేస్తాం! ఇంత రుచిగా ఉంటాయి కనుకనే.. దోశలకు వేరే దేశాల్లోనూ ఫ్యాన్స్ ఉన్నారు. ఇంతకీ ఇప్పుడు దోశల ఊసులెందుకంటే..ట్రావెల్ అండ్ ఫుడ్ గైడ్ టేస్ట్ అట్లాస్ ప్రపంచంలో బెస్ట్ అంటూ 50 దేశాల పాన్‌కేక్స్‌ను పేర్కొంది. వాటిల్లో దోశ పదో ర్యాంక్ సాధించింది. అంతే కాదండోయ్.. స్పైసీ బంగాళదుంప కర్రీతో నోరూరించే మసాలా దోశ పన్నెండో స్థానంలో నిలిచింది. వారెవా.. దోశ దేశాన్ని దాటి ప్రపంచంలో తన సత్తా చాటడం ముచ్చటేస్తోంది కదూ! ఇన్‌స్టాలో పోస్టయిన ఈ వీడియో దోశల ఘుమాయింపును లోకమంతా చాటుతుంది. □

# 'ఐపిఎల్'లో ఎస్ఆర్‌హెచ్ రికార్డు



## ఇదే సెంటిమెంట్ వర్కౌట్ అయితే హైదరాబాద్‌కు కప్పు పక్కా!

**హైదరాబాద్, మార్చి 28, ప్రభాతవార్త:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)లో సన్‌రైజర్స్ అంటే బౌలింగ్‌తో నెట్టుకొచ్చే జట్టు అని ఒకప్పుడు పేరుంటేది. కానీ ఆస్ట్రేలియా డాషింగ్ ఓపెనర్ డేవిడ్ వార్నర్ జట్టుతో చేరిన తర్వాత కథ మారింది. బ్యాటింగ్‌లోనూ హైదరాబాద్ మార్క్ కనిపించింది. అయితే వార్నరన ఢిల్లీ ప్రాంచైజీకి మారిన తర్వాత మళ్లీ పాత కథే అయింది. గత రెండు సీజన్లలో సన్‌రైజర్స్ ప్రదర్శన చెప్పుకోదగ్గ స్థాయిలో లేదు. ఇక తాజాగా ముంబయి మ్యాచ్‌తో హైదరాబాద్ సన్‌రైజర్స్ ఆడిన తీరుతో ఒక్కసారి జోష్ వచ్చింది. బంతి బౌలర్ చేతిలో కంటే బౌండరీలలోనే ఎక్కువగా కన్పిస్తుంటే ఇది సన్‌రైజర్స్ జట్టేనా అనే అనుమానాలు కూడా కలిగాయి. ఎప్పుడూ బౌలింగ్ మీదే ఆధారపడి విజయాలు నమోదు చేసే సన్‌రైజర్స్ ఐపీఎల్ చరిత్రలో అత్యధిక స్కోర్ చేసిన జట్టుగా నిలుస్తుందని ఎవరూ ఊహించి ఉండరు. ఇన్నాళ్లూ తమ పదునైన బౌలింగ్‌తో ప్రత్యర్థులను గడగడలాడించిన సన్‌రైజర్స్ హైదరాబాద్ బ్యాటింగ్‌లో దుమ్ము రేపి రికార్డు సృష్టించింది. మాజీచాంపియన్ ముంబై ఇండియన్స్‌ను ఊచకోత కోస్తూ ఐపీఎల్ చరిత్రలో అత్యధిక పరుగుల రికార్డును కైవసం చేసుకుంది. 11 ఏండ్లుగా చెక్కు చెదరకుండా ఉన్న రాయల్ చాలెంజర్స్ బెంగుళూరు రికార్డును బద్దలు కొడుతూ అరుదైన ఘనతను సొంతం చేసుకుంది. క్లాసెన్, అభిషేక్‌శర్మ, టిరావిస్ హెడ్ అర్ధ సెంచరీల వీరవిహారంతో ముంబై బౌలర్లను చెడుగుడు ఆడుకుంటూ ఫోర్లు, సిక్సర్లతో పరుగుల సునామీ సృష్టించారు.

ఈ నేపథ్యంలో ఇండియన్ ప్రీమియర్ లీగ్ చరిత్రలో అత్యధిక (277-3) పరుగుల రికార్డును సన్‌రైజర్స్ హైదరాబాద్ సొంతం చేసుకుంది. 11 ఏళ్ల రాయల్ చాలెంజర్స్ బెంగుళూరు సాధించిన 263-5 రికార్డును బద్దలు కొడుతూ నయా రికార్డును నెలకొల్పింది. అంతేకాకుండా అటువైపు ఉంది 5 సార్లు ట్రోఫీని ముద్దాడిని ముంబయి జట్టు. ఇటేమో బౌలింగ్‌లో పర్ఫెక్ట్‌గా ఉన్నా, బ్యాటింగ్‌లో కాస్త అటు ఇటుగా కనిపించే జట్టు. అదే అంచనాలతో టాస్ గెలవగానే బౌలింగ్ తీసుకున్నాడు ముంబయి ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్య. దీంతో మ్యాచ్ హైదరాబాద్ బౌర్లు వర్సెస్ ముంబాయి బ్యాటర్లకు మధ్యే ఉంటుందని అనుకున్నారు. కానీ అందరి అంచనాలను తలకిందులు చేస్తూ హైదరాబాద్ సన్‌రైజర్స్ ముంబయి జట్టును వణికించింది. హైదరాబాద్ హీరోలు ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మ, ఎయిడెన్ మర్‌క్రమ్, హెన్రీచ్ క్లాసెస్ ముంబయి బౌలర్లపై దాడి చేశారు. దీంతో సన్‌రైజర్స్ భారీ స్కోరు సాధించగలిగింది. ఈ క్రమంలో డేవిడ్ వర్నర్ లేని సన్‌రైజర్స్ బ్యాటింగ్‌లో రాణించ లేదు అన్నవారికి తాజా ఇన్నింగ్స్‌తో ఈ స్టార్లు ధీటైన సమాధానం చెప్పారు ముక్యంగా సౌతాఫ్రికా స్టార్ హెన్రీచ్ క్లాసెన్ ఈ సీజన్‌లో రెచ్చిపోతున్నాడు. మరో స్టార్ ట్రావిస్ హెడ్ ఈ సీజన్‌లో ఆడిన తొలి మ్యాచ్‌లోనే తనలోని విధ్వంసక వీరుడిని పరిచయం చేశాడు. మ్యాచ్ ప్రారంభం నుండే బౌండరీలు లక్ష్యంగా చేసుకుని స్కోర్ బోర్డును జెట్ స్పీడ్‌తో పరుగెత్తించాడు. వన్‌డౌన్‌లో వచ్చిన అభిషేక్ సైతం గ్రౌండ్‌ను షేక్ చేశాడు. కేవలం బౌండరీల తన లక్ష్యం అన్నట్లు మెరుపు వేగంతో ఆడాడు. మిడిలార్డర్‌లో మాజీ కెప్టెన్ మర్‌క్రమ్, క్లాసెన్ అదరగొడుతున్నారు. వీళ్లకు తోడు బౌలర్లు కూడా రాణించి, ఇదే జోరు ముందు ముందు మ్యాచ్‌ల్లో కొనసాగిస్తే సన్‌రైజర్స్ చాంపియన్‌గా నిలవడం పక్కా అని ఫ్యాన్ సంబరపడిపోతున్నారు.





## స్పెయిన్ మాస్టర్స్‌లో సింధు శుభారంభం

**హైదరాబాద్, మార్చి 28, ప్రభాతవార్త:** మాడ్రిడ్ స్పెయిన్ మాస్టర్స్ బ్యాడ్మింటన్ టోర్నీలో భారత స్టార్ షట్లర్ పివి సింధు శుభారంభం చేసింది. మహిళల సింగిల్స్ తొలి రౌండ్లో రెండో సీడ్ సింధు 21-16, 21-12 తేడాతో కెనడాకు చెందిన వెన్ యు జంగ్ పై విజయం సాధించింది. 30 నిమిసాల్లో ముగిసిన ఈ మ్యాచ్‌లో వెన్ నుండి పోటీ ఎదురైనా ఆమె తట్టుకుని నిలబడింది. తొలి గేమ్‌లో 5-7తో వెనుకబడ్డ సింధు, ఆ తర్వాత అద్భుతంగా పుంజుకుంది. 14-14తో పోరు రసవత్తరంగా మారిన దశలో వరుసగా నాలుగు పాయింట్లు గెలిచి ఆధిపత్యం ప్రదర్శించింది.

అదే ఊపులో గేమ్ సొంతం చేసుకుంది. రెండో గేమ్‌లోనూ మొదట ఇద్దరు క్రీడాకారిణులు పోటాపోటీగా తలపడ్డారు. కానీ 4-4తో స్కోరు సమమైన తర్వాత ఇక సింధు ఆగ లేదు. షటిల్‌పై పూర్తి నియంత్రణతో ఆధిప్యం ప్రధర్శించింది. ప్రత్యర్థిని ఒత్తిడితోకి నెట్టి, చూస్తుండగానే గేమ్‌తో పాటు, మ్యాచ్‌నూ ముగించింది. రెండో రౌండ్లో చైనీస్ తైపీ హువాంగ్ తో సింధు తలపడుతుంది. మరోవైపు అశ్మిత 13-21, 11-21తో థాయ్‌లాండ్‌కు చెందిన రచనోక్ చేతిలో, సతీష్ 15-21, 19-21తో సింగ్‌పూర్‌కు చెందిన హెంగ్ చేతిలో ఓడిపోయారు. మిక్స్‌డ్ డబుల్స్‌లో సతీష్-ఆద్య జోడీ 18-21, 14-21తో రినోవ్-మనింగ్‌త్యాస్ చేతిలో ఓడింది.

## భారత్-పాక్ మధ్య ద్వైపాక్షిక సిరీస్

### ఆతిధ్యం ఇచ్చేందుకు రెడీ అంటున్న ఆస్ట్రేలియా

**హైదరాబాద్, మార్చి 28, ప్రభాతవార్త:** భారత్, పాకిస్థాన్ మధ్య క్రికెట్ మ్యాచ్ అంటే ఈ 2దాయాది దేశాలే కాదు, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న క్రికెట్ అభిమానులు సైతం ఆసక్తి చూపుతారు. ఈ రెండు దేశాల మధ్య క్రికెట్ మ్యాచ్‌కు ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర లేదు. యావత్ ప్రపంచం మొత్తం ఈ హైవోల్టేజ్ మ్యాచ్‌ల కోసం ఎదురు చూస్తుంటారు. ప్రస్తుతం ప్రపంచ కప్‌లు, ఛాంపియన్స్ ట్రోఫీ వంటి గ్లోబల్ ఐసీసీ ఈవెంట్లలో మాత్రమే రెండు జట్లు తలపడుతున్నాయి. క్రికెట్ అభిమానులు భారత్, పాక్ మధ్య ద్వైపాక్షిక సిరీస్ కోసం చాలా కాలంగా ఎదురు చూస్తున్నారు. రెండు దేశాల మధ్య 2012-13 నుండి ద్వైపాక్షిక సిరీస్ జరగ లేదు. అయితే ఈ మజానికి ఫ్యాన్స్‌కు అందించాలని ఆస్ట్రేలియా కోరుకుంటోంది. దీంతో త్వరలో భారత్, పాకిస్థాన్ మధ్య సిరీస్ చూడొచ్చంటూ అభిమానులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. అటువంటి సిరీస్‌కు ఆతిధ్యం ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నట్లు క్రికెట్ ఆస్ట్రేలియా (సిఎ) ఆసక్తిని వ్యక్తం చేసింది. సిఎ క్రికెట్ ఆపరేషన్స్ మేనేజర్ పీటర్ రోచ్ దీనిపై స్పందిస్తూ ఎక్సైటింగ్ మ్యాచ్‌లు అభిమానులకు అందించాలనే ఆసక్తిని హైలైట్ చేశారు. క్రికెట్‌ను ఇష్టపడే ప్రతీ దేశం భారత్, పాకిస్థాన్‌లు తమ మైదానాల్లో పోటీ పడడాన్ని చూడడానికి ఇష్టపడతాయని పేర్కొన్నారు. భారత్ వర్సెస్ పాకిస్థాన్ మ్యాచ్‌ను నిర్వహించడానికి ఆసక్తిగా ఉన్నట్లు స్పష్టం చేశారు. దీంతో ఈ నవంబరులో భారత్, పాకిస్థాన్ క్రికెట్ జట్లు ఒకేసారి ఆస్ట్రేలియాలో ఉండే అవకాశం ఉంది. నవంబర్



22న బోర్డర్ గవాస్కర్ ట్రోఫి ప్రారంభమవుతోంది. అంతకు ముందు పాకిస్థాన్‌తో మూడు వన్డే ఇంటర్నేషనల్స్, మూడు టీ 20 ఇంటర్నేషనల్స్ ఆడుతున్నట్లు క్రికెటర్ ఆస్ట్రేలియా తన ఇంటర్నేషనల్ షెడ్యూల్ ఆవిష్కరించింది. సిరీస్ నిర్వహించడానికి ఉన్న అవకాశాలను పరిశీలించడానికి భారత్ క్రికెట్ నియంత్రణ మండలి (బిసిఐఐ), పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పిసిబి) మధ్య చర్చలు సులభతరం చేయడానికి క్రికెట్ ఆస్ట్రేలియా సుముఖతను వ్యక్తం చేసింది. భారత్, పాక్ మ్యాచ్‌కు ఆతిధ్యం ఇవ్వడానికి ఆసక్తిగా ఉన్నప్పటికీ, ఇది ద్వైపాక్షిక సిరీస్ అని, అది జరిగేలా చేయడం సంబంధిత క్రికెట్ సంస్థలపై ఆధారపడి ఉందని తెలిపింది. దీర్ఘకాలంగా ఎదురు చూస్తున్న సిరీస్‌ను నిజం చేయడానికి, చర్చలకు మద్దతు ఇవ్వడానికి, సులభతరం చేయడానికి క్రికెట్ ఆస్ట్రేలియా సిద్ధంగా ఉందని సిఎ చీఫ్ ఎగ్జిక్యూటివ్ నిక్‌హాక్లీ స్పష్టం చేశారు.



## కెప్టెన్సీ అంటే కాఫీ తాగినంత ఈజీ కాదు


### హార్ధిక్ చెత్త షాట్లపై వ్యాఖ్యల దుమారం

**హైదరాబాద్, మార్చి 28, ప్రభాతవార్త:** ఇండియన్ ప్రీమియర్ లీగ్-2024 తొలి మ్యాచ్‌లో పరాజయంతో హార్దిక్‌పైన మొదలైన విమర్శలు, రెండో మ్యాచ్ తర్వాత కూడా కొనసాగుతున్నాయి. అటు కెప్టెన్‌గా, ఇటు బ్యాటర్‌గా విఫలమవుతున్నాడండూ విమర్శలు దుమారం రేగుతోంది. హైదరాబాద్ ఉప్పల్ వేదికగా సన్‌రైజర్స్‌తో జరిగిన హై స్కోరింగ్ మ్యాచ్‌లో ముంబాయి ఓడిపోవడం వల్ల కెప్టెన్ హార్దిక్ పాండ్యపై మళ్లీ విమర్శల వర్షం కురుస్తోంది. హార్దిక్ సారథ్యంపై విపరీతమైన వ్యాఖ్యలు ఎక్కువ అవుతున్నాయి. హార్దిక్ పాండ్య కెప్టెన్సీ అంటేనే క్రికెట్ అభిమానులు మండిపడుతున్నారు. ముంబాయి బౌలర్లలో జస్ప్రిత్ బుమ్రా 4 ఓవర్లలో 36 పరుగులు ఇవ్వగా, స క్వీనా మఫాకా 4 ఓవర్లలో 66 పరుగులు సమర్పించుకున్నాడు. 4 ఓవర్లు వేసిన హార్దిక్ పాండ్య 46 పరుగులు ఇచ్చాడు. అయితే కెప్టెన్‌గా ఈ మ్యాచ్‌లో జస్ప్రిత్ బుమ్రాను హార్దిక్ పాండ్య ఉపయోగించిన తీరుపై ఫ్యాన్స్, నెటిజన్లు మండిపడుతున్నారు. పవర్ స్టార్ బ్యాటర్ ట్రావిస్ హెడ్ భీకరంగా ఆడుతున్నా బుమ్రాకు బంతి ఇవ్వలేదని పాండ్య వ్యవహరించిన తీరును తప్పుపడుతున్నారు. హార్దిక్ పాండ్య పేలవమైన కెప్టెన్సీ కారణంగానే సన్‌రైజర్స్ హైదరాబాద్ భారీ స్కోరు చేయగలిగిందని అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. ఈ మ్యాచ్ తొలి 11 ఓవర్లలో సన్‌రైజర్స్ హైదరాబాద్ 160+ పరుగులు చేసింది. అదే సమయంలో బుమ్రాను కెప్టెన్ సరిగ్గా వినియోగించు కోలేదని ఫైర్ అవుతున్నారు తొలి 11 ఓవర్లలో బుమ్రాకు కేవలం ఒక ఓవర బౌలింగ్ ఇవ్వం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ఈ క్రమంలో ఉప్పల్ లో పరుగుల వర్షం కురిపించిన బ్యాటర్లున బుమ్రా బౌలింగ్‌లో భారీ షాట్‌లు ఆడ లేక ఇబ్బందులు పడ్డారని గుర్తు చేస్తున్నారు. కొండత లక్ష్యం కళ్ల ముందుండగా ఓపెనర్లు రోహిత్, ఇషాన్ కిషన్ ముంబాయికి మెరుపు ఆరంభాన్ని ఇచ్చారు. ఈ ఆరంభాన్ని మిడిలార్డర్‌లో తిలక్ వర్మ, నమన్ దీర్ చక్కగా ఉపయోగించుకుని విజయంపై ఆశలు రేపారు. హార్దిక్ పాండ్య బ్యాటింగ్‌కు వచ్చే సమయంలో ముంబాయి 10 ఓవర్లలో 150 పరుగులు చేసి పటిష్ట స్థితిలో ఉంది. ఆ సమయంలో హార్దిక్ ఇన్నింగ్స్‌ను ధాటిగానే ఆరంభించినా దాన్ని కొనసాగించడంలో విఫలమయ్యాడు. పాండ్య-తిలక్ వర్మ జోడీ 34 బంతులోలన 64 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పినా అందులో పాండ్యవి కేవలం 19 పరుగులే కావడం కెప్టెన్సీపై అగ్నికి ఆజ్యం పోసినట్లయింది. ఇక చివరి 5 ఓవర్లలో 93 పరుగులు కావాల్సిన దశలో హార్దిక్ 15 బంతులోలన 20 పరుగులతో క్రీజులో ఉన్నాడు. ఆ తర్వాత ఏ మాత్రం భారీ షాట్‌లను మార్దిక్ ఆడ లేక పోవడాన్ని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తర్వాత 5 బంతుల్లో పాండ్య చేసిన కేవలం 4 పరుగులే. మొత్తంగా ఈ మ్యాచ్‌లో పాండ్య 20 బంతుల్లో 24 పరుగులు మాత్రమే చేశాడు. దీంతో అతడిపై ట్రోల్స్ మరింత ఎక్కువయ్యాయి. గత మ్యాచ్‌లోనూ 4 బంతుల్లో 9 పరుగులు కావాల్సిన దశలోనూ హార్దిక్ పాండ్య చెత్త షాట్‌తో పెవిలియన్ చేరాడు. దీంతో పాండ్యపై ఫ్యాన్స్ ఫైర్ అవుతున్నారు. కెప్టెన్సీ అంటే కాఫీ తాగినంత సులువు కాదని ఎద్దేవా చేస్తున్నారు.

# వాణిజ్యం

## భారీ లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మార్చి 28:** దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం భారీ లాభాల్లో ముగిసాయి. వరుసగా రెండో రోజూ సూచీలు రాణించాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు, ఐటి, బ్యాంకింగ్ రంగ షేర్లలో కొనుగోళ్ల మద్దతుతో సూచీలు దూసుకెళ్లాయి. ఓ దశలో సెన్సెక్స్ 1100 పాయింట్ల లాభాల్లోకి వెళ్లినప్పటికీ, చివరికి సెన్సెక్స్ 655 పాయింట్లు పెరిగి 73,651.35 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 203.25 పాయింట్లు పెరిగి 22,326.90 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.40గా ఉంది. బజాజ్ ఫిన్‌సర్వ్, బజాజ్ ఫైనాన్స్, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, మహీంద్రా అండ్ మహీంద్రా, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. టెక్ మహీంద్రా, రిలయన్స్ ఇండస్ట్రీస్, టెక్ మహీంద్రా,




హెచ్‌సిఎల్ టెక్నాలజీ, ఐటిసి వంటి షేర్లు స్వల్ప నష్టాల్లో ముగిసాయి. డౌజోన్స్ 1.22శాతం, ఎస్అండ్‌పి500 0.86శాతం, నాస్‌డాక్ 0.51శాతం చొప్పున లాభపడ్డాయి. గురువారం ఆసియా-పసిఫిక్ మార్కెట్లలో సానుకూలత కనిపించింది. హాంకాంగ్, ఆస్ట్రేలియా మార్కెట్లు భారీ లాభాల్లో ముగిసాయి. దీంతో దేశీయ మార్కెట్లు కూడా జోరందుకున్నాయి. బ్యాంకింగ్, ఫైనాన్షియల్ స్టాక్స్‌లో కొనుగోళ్లు సూచీల పరుగుకు కారణమయ్యాయి. ఆల్టర్‌నేటివ్ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్స్‌లో పెట్టుబడి పెట్టిన బ్యాంకులు, ఆర్థిక సంస్థలు అధిక మొత్తంలో ప్రొవిజన్లు పక్కన పెట్టాలని డిసెంబర్‌లో ఆర్‌బిఐనిబంధనలు తీసుకొచ్చింది. తాజాగా ఆ నిబంధనలను సడలించ డంతో పాజిటివ్ సెంటిమెంట్‌కు కారణమైంది. బజాజ్ ఫిన్‌సర్వ్, బజాజ్ ఫైనాన్స్ వంటిషేర్లు రాణించాయి. స్టేట్‌బ్యాంక్‌ఆఫ్ ఇండియా 2శాతం మేరలాభపడింది.


## హెచ్‌యుఎల్ ప్యూరిఫైయర్ వ్యాపారం విక్రయం

**ముంబై, మార్చి 28:** ఎఫ్ఎంజిసి వ్యాపారంలో ఇండియాలో అతిపెద్ద సంస్థగా హిందుస్థాన్ యూనిలీవర్ కంపెనీకి మంచి మార్కెట్ ఉంది. కంపెనీ గడచిన కొన్నాళ్లుగా తమ వ్యాపారాలను రీస్ట్రక్చరింగ్ చేస్తున్న విషయం విదితమే. ఈ క్రమంలోనే హిందుస్థాన్ యూనిలీవర్ లిమిటెడ్ కంపెనీ తాజాగా తన ప్యూరిట్ వాటర్ ప్యూరిఫైయర్ వ్యాపారాన్ని విక్రయించాలని చూస్తోంది. మీడియా నివేదికల ప్రకారం దీని కోసం కంపెనీ కొంతమంది కొనుగోలుదారులతో చర్చలు కూడా జరుపుతున్నట్లు తెలుస్తోంది. అయితే ఈ విషయాన్ని కంపెనీ ఇప్పటి వరకు అధికారికంగా ధృవీకరించలేదు. నివేదికల ప్రకారం హిందుస్థాన్ యూనిలీవర్ ప్యూరిట్ విక్రయంపై ఇప్పటి వరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని, అయితే దానికి ఉన్న అవకాశాలను అన్వేషిస్తున్నట్లు వెల్లడించబడింది. గడచిన కొన్ని నెలలుగా దీనికి సంబంధించిన విక్రయ చర్చలు జరిగినట్లు వెల్లడైంది. ఇందులో ప్రైవేట్ ఈక్విటీ ఫండ్స్ కూడా పెద్ద ఎత్తున పాల్గొన్నట్లు తెలుస్తోంది. వాస్తవానికి ప్యూరిట్ వ్యాపార విక్రయానికి




సంబంధించిన చర్చలు దాని మాతృ సంస్థ యూనిలీవర్ నీటి శుద్ధి పరికరాలను తయారు చేసే చైనాకు చెందిన క్యూనియన్ గ్రూప్‌లో తన మెజారిటీ వాటాను విక్రయిస్తున్న సందర్భంలో వచ్చాయి. యూనిలీవర్ చైనా కంపెనీలో 2014లో వాటాలను కొనుగోలు చేసిన విషయం విదితమే. ఈ వాటా విక్రయ డీల్ విలువ సుమారు 300 మిలియన్ డాలర్లుగా ఉన్నట్లు తెలిసింది. వాస్తవానికి హిందుస్థాన్ యూనిలీవర్ ఈ వ్యాపారంలోకి 2004లో ప్రవేశించింది.


## అంబుజా సిమెంట్‌లో అదానీ రూ.6,661 కోట్ల పెట్టుబడులు




**ముంబై, మార్చి 28:** బిలియనీర్ గౌతమ్ అదానీ కుటుంబం కొత్తగా రూ.6,661 కోట్ల పెట్టుడి ద్వారా అంబుజా సిమెంట్‌లో తమ వాటాను 66.7 శాతానికి పెంచుకుంది. ఇది వరకు 2022, అక్టోబర్‌లో బోర్డు ఆమోదించిన వారెంట్ల జారీ ద్వారా ప్రమోటర్ గ్రూప్ రూ.5వేల కోట్ల నిధులు అంబుజా సిమెంట్‌లో ఉంచిన విషయం విదితమే. తాజాగా కంపెనీలో అదానీ కుటుంబం మరో 3.6 శాతం పెంచుకున్నట్లు ఎక్చేంజ్ ఫైలింగ్‌లో పేర్కొంది. దీంతో ఇప్పటి వరకు అదానీ కుటుంబం అంబుజా సిమెంట్‌ను కొనుగోలు చేసినప్పటి నుంచి మొత్తంగా రూ.11,661 కోట్ల పెట్టుబడులు పెట్టింది. తాజా పెట్టుబడుల ద్వారా వేగవంతమైన వృద్ధి, మూలధన నిర్వహణ, మెరుగైన బ్యాలెన్స్ షీట్ కోసం ఉపయోగపడతాయని కంపెనీ భావిస్తోంది. అంతేకాకుండా దీర్ఘకాలం తమ వాటాదారులకు స్థిరమైన విలువను అందించడం కోసం ఈ నిధులు దోహదపడతాయని అంబుజా సిమెంట్ హోల్‌టైమ్ డైరెక్టర్, సిఇఒ అజయ్ కపూర్ అన్నారు. గురువారం మధ్యాహ్నం అంబుజా సిమెంట్స్ షేర్ ధర 2.24 శాతం పెరిగి రూ.614.95 వద్ద ఉంది. కంపెనీ మార్కెట్ విలువ 1.21 లక్షల కోట్ల రూపాయలకు పెరిగింది.

## సొనాటా ఫైనాన్స్ కోటాక్ మహీంద్రా పరం

**ముంబై, మార్చి 28:** సొనాటా ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌ను ప్రముఖ ప్రైవేట్ రంగ బ్యాంకు కోటాక్ మహీంద్రా బ్యాంకు కొనుగోలు చేసింది. మొత్తం డీల్ విలువ రూ.537 కోట్లు. కొనుగోలు ప్రక్రియ విజయవంతంగా పూర్తయిందని సొనాటాపై యాజమాన్య హక్కులు కోటాక్ మహీంద్రా బ్యాంకు పొందినట్లు మార్చి 28న ఎక్చేంజ్ ఫైలింగ్‌లో పేర్కొన్నారు. దీంతో సొనాటా కార్యకలాపాలు అన్నీ కూడా కోటాక్ బ్యాంకు కింద నిర్వహించబడతాయి. సొనాటా ఫైనాన్స్ అనేది నాన్-బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీ. ఇది రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియాలో రిజిస్టర్ అయి ఉంది. కంపెనీ 10 రాష్ట్రాల్లో 549 బ్రాంచ్‌ల ద్వారా కార్యకలాపాలు నిర్వహిస్తోంది. డిసెంబర్ 31, 2023 నాటికి సుమారు రూ.2,620 కోట్ల అసెట్ అండర్ మేనేజ్‌మెంట్‌ని కలిగి ఉంది. ఇంతకు




ముందు అక్టోబర్ 2023లో కమ్యూనికేట్ చేసినట్లుగా, బ్యాంకు సొనాటాను కొనుగోలు చేయాలనే ఉద్దేశాన్ని వ్యక్తం చేసింది. ఆ తర్వాత ఈ కొనుగోలు ప్రక్రియకు ఆర్‌బిఐఆమోదించింది. తాజాగా ఇప్పుడు పూర్తయిందని కోటాక్ మహీంద్రా బ్యాంకు ప్రకటించింది.

## జెట్‌వర్క్‌కు ఐఒసిఎల్ ఈవీ ఛార్జర్ల ఆర్డర్

**న్యూఢిల్లీ, మార్చి 28:** దేశవ్యాప్తంగా ఎలక్ట్రిక్ వాహనాల కోసం 1,400కుపైగా ఫాస్ట్ ఛార్జర్‌లను ఏర్పాటు చేయడానికి ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఒసిఎల్) నుంచి ఆర్డర్‌ను పొందినట్లు యూనికార్న్ కంపెనీ జెట్‌వర్క్ గురువారం ఒక ప్రకటనలో తెలిపింది. ఒప్పందంలో భాగంగా జెట్‌వర్క్ 50-60కెడబ్ల్యూ, 100-120కెడబ్ల్యూ సామర్థ్యంతో ఈవీ ఛార్జర్‌లను ఏర్పాటు చేస్తుంది. ఇవి డిసి డ్యూయల్ గన్ సిసిఎస్2 డిసి ఛార్జర్‌గా ఉంటాయి. వీటితో ఒకేసారి రెండు వాహనాలను ఛార్జ్ చేయవచ్చు.

ఐఒసి ఈవీ ఛార్జర్‌ల ఏర్పాటు టెండర్‌ను విడుదల చేయగా, దీనిలో 40 ఈవీ కంపెనీలు పాల్గొన్నాయి. బిడ్డింగ్ ద్వారా భారతదేశం అంతటా ఈవీ ఫాస్ట్ ఛార్జర్‌లను ఏర్పాటు చేయడానికి జెట్‌వర్క్ ఆర్డర్ పొందింది. ఈ ఛార్జింగ్ స్టేషన్‌లు ఐఒసి అవుట్‌లెట్‌లలో అవసరాన్ని బట్టి ఉంటాయి. ఇవి దేశంలోని ప్రధాన నగరాల్లో ఈజీగా గుర్తించేలా ఏర్పాటవుతాయి. ఈవీ మొబిలిటీని స్వీకరించడాన్ని విస్తృతం చేయడానికి కృషి చేస్తామని జెట్‌వర్క్ రెన్యూవబుల్స్ బిజినెస్ హెడ్ అభయ్ ఆద్య అన్నారు. ఈ కంపెనీ ఇటీవల బంగ్లాదేశ్‌లో అతిపెద్ద సోలార్ పవర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసింది.

## భారత్ ఆర్థిక వ్యవస్థ 8% వృద్ధి: ఐఎంఎఫ్ అధికారి

**న్యూఢిల్లీ, మార్చి 28:** గత 10 యేళ్లలో భారత్ అమలుచేసిన విధానాలను రెట్టింపు చేసి, సంస్కరణలను వేగవంతం చేసినట్లయితే 2047 నాటికి భారత్ ఆర్థిక వ్యవస్థ 8శాతం లేదా అంతకంటే ఎక్కువ వృద్ధి చెందుతుందని అంతర్జాతీయ ద్రవ్యనిధిలో భారత ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కృష్ణమూర్తి వెంకట సుబ్రమణియన్ అన్నారు. ఇంతకుముందు భారత్ 8శాతం వద్ద స్థిరంగా వృద్ధి చెందలేదు. కానీ దీనిని సాధించవచ్చు. 2023 చివరి మూడు నెలల్లో భారత దేశ ఆర్థిక వ్యవస్థ ఊహించిన దాని కంటే మెరుగైన 8.4శాతం వృద్ధిని సాధించింది. ఇది గత ఒకటిన్నర సంవత్సరాల్లో అత్యంత వేగంగా నమోదు అయింది. అక్టోబరు-డిసెంబర్‌లో వృద్ధిరేటు ప్రస్తుత ఆర్థిక సంవత్సరం అంచనాలను 7.6శాతానికి తీసుకువెళ్లింది. భారత్ 8శాతం వృద్ధిని సాధిస్తే 2047 నాటికి 55 లక్షల కోట్ల డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మారుతుందని సుబ్రమణియన్ అన్నారు. 1991 నుంచి భారతదేశ సగటు వృద్ధి ఏడు శాతం కంటే కొంచెం ఎక్కువగా ఉందని ఆయన పేర్కొన్నారు. ఉద్యోగాల కల్పన కోసం తయారీ



రంగాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు. భూమి, కార్మిక, మూలధనం, లాజిస్టిక్స్, తయారీ రంగంలో సంస్కరణలు అవసరమని, దేశ జిడిపిలో 58శాతం దేశీయ వినియోగం నుంచి వస్తున్నందున దేశీయ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని సుబ్రమణియన్ పేర్కొన్నారు.

## 4% కంపెనీలకే సైబర్ దాడుల ఛాలెంజింగ్ కెపాసిటీ

**న్యూఢిల్లీ, మార్చి 28:** భారత్‌లో కేవలం 4శాతం కంపెనీలు మాత్రమే సైబర్ సెక్యూరిటీ రిస్క్‌లను ఎదుర్కొనే సామర్థ్యం కలిగి ఉన్నాయని, ప్రపంచవ్యాప్తంగా ఇది 3శాతం ఉందని గురువారం ఓ నివేదిక తెలిపింది. సిస్కో సైబర్ సెక్యూరిటీ రెడీనెస్ ఇండెక్స్-2024 ప్రకారం దేశంలో 37శాతం కంపెనీలు ఈ విషయంలో ఎదిగే దశలో ఉన్నాయని, 52శాతం నిర్మాణ దశలో, 7శాతం కంపెనీలు ప్రారంభ దశలో ఉన్నాయి. ఫిషింగ్, ర్యాన్సమ్‌వేర్ నుంచి సరఫరా, సోషల్ ఇంజినీరింగ్ దాడుల వరకు వివిధ రకాల టెక్నాలజీలతో కంపెనీలు ఎక్కువ సైబర్ దాడులకు గురవుతున్నాయని నివేదిక తెలిపింది. సేవలు, పరికరాలు, యాప్‌లు, యూజర్లకు డేటా విస్తరించిన నేపథ్యంలో సైబర్ దాడుల సమస్యను ఛేదించడం జటిలంగా మారింది. రాబోయే 12-24 నెలల్లో తమ వ్యాపారాలపై సైబర్ దాడుల వల్ల అంతరాయం ఏర్పడుతుందని దాదాపు మూడొంతుల కంపెనీలు భావిస్తున్నాయి. ఇప్పటికిప్పుడు ఆయా దాడులను ఎదుర్కొనే సామర్థ్యం



లేక పోయినా 31 శాతం కంపెనీలు దానికోసం టెక్నాలజీని అభివృద్ధి చేస్తున్నట్లు విశ్వాసం వ్యక్తం చేశాయి. వచ్చే యేడాది రెండేళ్లలోగా తమ ఐటి మౌలిక సదుపాయాలను పెద్ద ఎత్తు అప్‌గ్రేట్ చేసేందుకు 71శాతం కంపెనీలు సిద్ధమవుతున్నాయి. ఇది గతేడాదితో పోలిస్తే 51శాతం పెరిగింది. ముఖ్యంగా సైబర్ దాడుల పరిష్కారాల కోసం 70శాతం, కొత్త పరిష్కారాల కోసం 58శాతం, ఏఐ ఆధారిత టెక్నాలజీ కోసం 60శాతం పెట్టుబడులు పెట్టేందుకు కంపెనీ ప్రణాళికలు కలిగి ఉన్నాయి. ఇంకా 99 శాతం కంపెనీలు తమ సైబర్ సెక్యూరిటీ బడ్జెట్‌ను రాబోయే 12 నెలల్లో పెంచాలని భావిస్తున్నాయి. 95శాతం కంపెనీ తమ బడ్జెట్‌లో 10శాతం లేదా అంతకంటే ఎక్కువ కేటాయింపు ఉంటుందని పేర్కొన్నాయి. 'అత్యంత వేగంగా పెరుగుతున్న టెక్నాలజీ నేపథ్యంలో ఇంటిగ్రేటెడ్ ప్లాట్‌ఫామ్‌లలో పెట్టుబడులకు ప్రాధాన్యత, ఏఐకి మారడంపై దృష్టిసారిస్తున్నామని' సిస్కో ఎగ్జిక్యూటివ్ వైస్-ప్రెసిడెంట్, జనరల్ మేనేజర్ ఆఫ్ సెక్యూరిటీ అండ్ కొలాబరేషన్ జీతు పటేల్ వెల్లడించారు.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.